
తెలుగు


# సరళ భారతి

9వ తరగతి




ఆధారాలను పరిశీలించండి - తగిన పాఠాల పేర్లను రాయండి.
ఉదా॥ విస్తారమైన మనదేశం.. విశాల భారత దేశం.
పూల పండగ
ओढा झोपला
కలిసి ఉంటే కలదు సుఖం.
Concentration
సీతమ్మ సుతులు
మాతృ భాష

ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య: అభ్యాస్-2116/(ప్ర/క్ర. 43/16) ఎస్‌డి-4 తేదీ 25.4.2016 అనుసారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేదీ 3.3.2017 రోజున జరిగిన సభలో ఈ పాఠ్య పుస్తకమును నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.



తెలుగు

# సరళ భారతి

## 9వ తరగతి

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ,
పుణె - 411 004.

ప్రక్కనున్న అలాగే ఈ పుస్తకంలో ఇతర చోట్ల ఇచ్చిన 'క్యూ ఆర్ కోడ్' స్మార్ట్ ఫోన్‌తో స్కాన్ చేయవచ్చు. తద్వారా ఈ (క్విక్ రెస్పాన్స్ కోడ్) ను పాఠ్యపుస్తక అధ్యయన – అధ్యాపనకై అవసరమైన లింక్/లింక్స్ (URL) మనకు లభిస్తాయి.

*First Edition : 2017 / ప్రథమ ప్రచురణ : 2017*

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణే-411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏభాగమును ఉటంకించుటగాని లేదా పునర్ముద్రించుటగాని చేయరాదు.

*Telugu Language Committee*

Smt. B. Sarada, Chair person
Smt. T. Suseela, Member
Smt. M. Vidya Benerji, Member
Smt. K. Anuradha, Member
Sri. B. Vijayabhaskar Reddy, Member
Dr.smt. Thulasi Bharat Bhushan, Member -Secretary

తెలుగు భాషా సమితి

శ్రీమతి భమిడిపాటి శారద-అధ్యక్షులు
శ్రీమతి టి. సుశీల - సభ్యులు
శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ - సభ్యులు
శ్రీమతి కె. అనురాధ - సభ్యులు
శ్రీ. భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి - సభ్యులు
డా॥శ్రీమతి. తులసీ భారత్ భూషణ్ - సభ్యకార్యదర్శి



*Telugu Language Study Group*

Smt. V. Rajeswari
Sri. K. Y. Kondanna

తెలుగు భాషా అధ్యయన మండలి

శ్రీమతి వి. రాజేశ్వరి
శ్రీ. కె. వై. కొండన్న

*Cover & Illustrations*

**Sri. Ganduri Srinivas**

ముఖచిత్రం, చిత్రములు

శ్రీ. గండూరి శ్రీనివాస్



*Publisher*

**Sri. Vivek Uttam Gosavi**
Controller

ప్రకాశకులు

శ్రీ. వివేక్ ఉత్తం గోసావి
నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక
పరిశోధన సంస్థ, ప్రభాదేవి,
ముంబయి-25.




*Co-ordination*

Dr. Smt. Thulasi Bharat Bhushan
Special Officer, Telugu

ప్రధాన సంయోజకులు

డా॥ శ్రీమతి తులసీ భారత్ భూషణ్,
విశేషాధికారిణి - తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక
పరిశోధన సంస్థ, పుణే.

*Typesetting*

Quintex, Mumbai

అక్షరకూర్పు

క్వింటెక్స్, ముంబయి

*Production*

**Sri. Sachchidanand Aphale**
Chief Production Officer
**Sri. Rajendra Chindarkar**
Production Officer

నిర్మితి

శ్రీ. సచ్చిదానంద అఫ్లే
ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ. రాజేంద్ర చిందర్‌కర్
నిర్మితి అధికారి

Paper: 70 GSM Creamwove
కాగితము :

Print Order No : N/PB/2017-18/1000
ముద్రణాదేశము :

Printer: M/s. Atharva Print Creation, Pune
ముద్రణ :

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ** నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు

సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,

భావము, భావప్రకటన, విశ్వాసము,

ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,

అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**

చేకూర్చుటకు; మరియు వారందరిలో

వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,

అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,

పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,

ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ

దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**

**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**

**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

ప్రియమైన విద్యార్థి మిత్రులారా!

ఛాయాచిత్రాలు మరియు చిత్రాలతో వినూత్నంగా రూపొందింపబడిన ఈ 9వ తరగతి సరళభారతి పాఠ్యపుస్తకం చదవటానికి రా రమ్మని మిమ్మల్ని ఆహ్వానిస్తున్నది. ఆసక్తికరమైన అంశాలతో మీ మాతృభాషను చక్కగా వినియోగించుకోవడానికి తోడ్పడుతానంటున్నది.

ఈ పాఠ్యపుస్తకంలో ఉత్సాహపూరితంగా, పాఠ్యాంశాలతో అనుసంధానం కలిగిన అంశాలను తెలుసుకొని ఆ పిదప పాఠంలోకి ప్రవేశించే విధంగా నేపథ్యాలు కూర్చబడ్డాయి. కళలు, ఇతిహాసం, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత మొదలగు వాటితో సహసంబంధాన్ని కూర్చేవిధంగా పాఠ్యాంశాలు ఎన్నుకోబడ్డాయి. తద్వారా మీరు భాషలోని వివిధ మాధుర్యాలను తెలుసుకొని ఆస్వాదించగలరు.

పాఠ్యాంశాలే కాక వాటికి ఆవల గ్రంథాలయాలు, అంతర్జాలంలోని సముచిత సాహిత్యాన్ని, సంప్రదింపు (రిఫరెన్స్) సాహిత్యంగా ఉపయోగించుకొనే రిఫరెన్స్ స్కిల్స్ మీలో పెంపొందించే ప్రయత్నం కూడా చేయబడింది. జ్ఞాపకశక్తిని పరీక్షించుటకు కాక అవగాహన, ఆలోచన, పరిశోధించి తెలుసుకొనుట, తెలుసుకొన్న వాటిని అన్వయించుట మీరు నేర్చుకోవాలి, పాఠశాల విద్య, జీవితానికి ఉపయోగపడాలనుటకు ప్రాధాన్యత ఇవ్వబడింది.

విని నేర్చుకోవడంకన్నా చేసి నేర్చుకున్నది స్థిరంగా నిలిచిపోతుంది. కాబట్టి భాషాధ్యయన అవకాశాలు వైవిధ్యమైన కృత్యాల ద్వారా కల్పించబడ్డాయి. అలాగే సృజనాత్మకత, స్వీయవ్యక్తీకరణ పెంపొందించడానికి దాదాపు ప్రతి పాఠంలో ప్రాధాన్యత ఇవ్వబడింది. మౌఖిక, లేఖన నైపుణ్యాలను పద్ధతి ప్రకారం అభ్యసించుటకు అవి నమూనాలతో సహా సందర్భానుసారంగా పొందుపరచబడ్డాయి. వాటిని శ్రద్ధగా నేర్చుకొనగలరు. పై విషయాలన్నింటి ద్వారా మీరు మహారాష్ట్రలో ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నప్పటికి తెలుగులో కూడా ప్రావీణ్యాన్ని పొందే విధంగా ఈ పుస్తకం రూపొందించబడింది. నేర్చుకోవడమేగాక 'నేర్చుకోవడం ఎలా' అనేది నేర్పే సాధనం ఈ పుస్తకం.

దీనిని ఆనందంగా అభ్యసించండి. మీ అందరికీ శుభాభినందనలు.

(డా॥ సునిల్ మగర్)
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-4

స్థలం : పుణె
తేది : 28 ఏప్రిల్ 2017,

# భాషాధ్యయన సామర్థ్యాలు

## తొమ్మిదవ తరగతి – తెలుగు (సంయుక్త భాష)

| క్షేత్రం | సామర్థ్యాలు |
|---|---|
| శ్రవణం | • ఇల్లు, పరిసరాలలో జరిగే చర్చలు, సంభాషణలను అవగాహనతో వింటారు, ఆలోచిస్తారు.<br>• పాఠశాల మరియు ఇతర స్థలాలలోని ప్రసంగాలను ఏకాగ్రతతో వింటారు.<br>• ప్రసార మాధ్యమాలలోని వార్తలు మొదలగు ముఖ్య కార్యక్రమాలను అవగాహనతో వింటారు. |
| భాషణ/ సంభాషణం | • స్వీయ అనుభవాలను, ఊహలను, ఆలోచనలను గురించి కటుంబసభ్యులు, స్నేహితులతో సంభాషిస్తారు.<br>• పాఠ్య పాఠ్యేతర సాహిత్యాన్ని గురించి ధారళంగా సొంతమాటలలో వ్యక్తపరుస్తారు.<br>• ముఖ్యమైన వార్తలను వార్తాపత్రికలు, ప్రసారమాధ్యమాలు ఏమని వెల్లడిస్తున్నాయో తులనాత్మకంగా పరిశీలిస్తారు – చర్చిస్తారు.<br>• అన్యభాషా సాహిత్యాలను గురించి సంభాషిస్తారు. |
| పఠనం | • వివిధ ప్రకటనలను, గోడపత్రికలను అవగాహనతో, స్పష్టమైన ఉచ్చారణతో తగిన విరామంతో ప్రకాశ పఠనం చేస్తారు.<br>• తగిన వేగం, స్పష్టమైన ఉచ్చారణతో నిర్దిష్ట సమయంలో మౌన పఠనం/ప్రకాశ పఠనం చేస్తారు.<br>• జానపద కళారీతులు, సంభాషణలు మొదలగు వాటిని తగిన లయతో, ఉచ్చారణలోని హెచ్చుతగ్గులను పాటిస్తూ, రసాస్వాదన గావిస్తూ ప్రకాశ పఠనం చేస్తారు. వాటి గురించి అధిక సమాచారాన్ని పుస్తకాలు అంతర్జాలం మొదలగు వాటి ద్వారా తెలుసుకుంటారు.<br>• గ్రంథాలయ సమయంలో వివిధ సంకేత స్థలాల్లో లభ్యమగు ఈ పుస్తకాలలోని హాస్య, నీతి కథలను చదువుతారు. |
| లేఖనం | • ఇచ్చిన అంశాల ఆధారంగా కథలు, లేఖలు ప్రకటనలు మొదలగు వాటిని రాస్తారు.<br>• అనువాద లేఖనం చేస్తారు.<br>• విన్న/చదివిన విషయాలలోని ముఖ్యాంశాలను/నచ్చిన వాటిని నమోదు చేసుకొని రాసుకొంటారు.<br>• దినచర్య రాసుకొంటారు.<br>• పరిచిత, అపరిచిత పద్య–గద్యభాగాలకు సంబంధించిన అంశాలను సొంత మాటల్లో రాస్తారు. |
| భాషావగాహన | • గడి–నుడి, భాషాక్రీడల ద్వారా ఆసక్తితో పదజాలాన్ని పెంపొందించుకుంటారు, భాషను అభివృద్ధి పరచుకొంటారు.<br>• పచనాలు, వాచకాలు, సొంతవాక్యాలు, వ్యతిరేకపదాలు, అర్థాలు మొదలగు అంశాల ద్వారా భాషావగాహన అభివృద్ధి పరచుకొంటారు.<br>• వాక్యాంగాలు, కాలాలు, భాషాభాగాల స్వరూపాన్ని వివరంగా తెలుసుకుంటారు.<br>• విరామచిహ్నాలు–లేఖనంలో ఉపయోగిస్తారు – పఠనంలో పాటిస్తారు.<br>• పర్యావరణ స్పృహ కలిగి వ్యవహరిస్తారు. ఇతరులను ప్రోత్సహిస్తారు.<br>• ప్రభావంతంగా సంప్రేషణ (Effective communication) గావిస్తారు.<br>• ఆత్మవిశ్వాసంతో అభిప్రాయాలను వెల్లడిస్తారు. |
| అధ్యయన నైపుణ్యాలు | • పాఠ్య, పాఠ్యేతర అధ్యయనానికి సహకారంగా ప్రసారమాధ్యమాలను ఇతర సాహిత్యాన్ని ఉపయోగిస్తారు.<br>• ఆవశ్యకతానుసారం సందర్భానికి తగినట్లు లేఖలు రాయగలుగుతారు.<br>• వార్తాపత్రికలను అవగాహనతో, తులనాత్మక దృష్టితో చదువగలుగుతారు.<br>• పాఠ్య, పాఠ్యేతర సాహిత్యాల ద్వారా సంస్కృతి – సంప్రదాయాలను విలువలను, మాతృభాష గొప్పదనాన్ని సహానుభూతిని, తెలుసుకుంటారు.<br>• సంకేత స్థలాల (వెబ్‌సైట్లు) లింకులను అర్థం చేసుకొని వాటిలోని అంశాలను తగిన రీతిలో ఉపయోగించగలుగుతారు.<br>• వివిధ స్వరూపాలలోని డిజిటల్ సాహిత్యాన్ని (ఈబుక్స్, ఆడియో బుక్స్, ఇంటెరాక్టివ్ మెటీరియల్స్, భాషాక్రీడలు మొదలగునవి) ఉపయోగించగలుగుతారు.<br>• సోషల్ మీడియాను తగిన రీతిలో బాధ్యతాయుతంగా ఉపయోగించాలని గ్రహిస్తారు. |

## ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు.......

1. విని నేర్చుకోవడం- చూసి నేర్చుకోవడం- చేసి నేర్చుకోవడం ఉత్తరోత్తర ప్రభావవంతాలు. అంటే విని చూసి నేర్చుకున్న దానికన్నా చేసి నేర్చుకున్నది స్థిరంగా నిలిచిపోతుంది. ఈ పాఠ్యపుస్తకం జ్ఞాననిర్మితి సిద్ధాంతాన్ని అనుసరించి కృత్య ప్రధానంగా రూపొందించబడినది. కనుక విద్యార్థులే స్వయంగా కృత్యాలు చేస్తూ భాషాధ్యయనం చేసే విధంగా అధ్యాపనం నిర్వహించాలి. అందుకుగానూ ప్రతి పాఠానికి 'అ, ఆ, ఇ' అను మూడు అంచెల భాషాకృత్యాలు ఇవ్వబడ్డాయి. అందులో 'అ' అనునది కృత్యానికి పూర్వసంసిద్ధత. దాని తర్వాత దేని ఆధారంగా కృత్యాన్ని చేయాలో ఆపరిచ్ఛేదం/గేయ/పద్యభాగం 'ఆ' అనునది భాషావగాహనకు సంబంధించింది. 'ఇ' అనునది స్వీయ స్పందన.

2. పాఠ్యాంశాలతో అనుసంధానం కలిగిన అంశాలను చర్చించి, తెలుసుకొని ఆ పిదప పాఠంలోకి ప్రవేశించుట ద్వారా విద్యార్థులు ఇనుమడించిన ఉత్సాహంతో, ఉత్కంఠతో పాఠాన్ని చదువుట/వినుట జరుగుతుంది. ఆసౌలభ్యం కోసం ''పాఠంలోకి ప్రవేశించే ముందు'' అను శీర్షికలో కొంత నేపథ్యం ఇవ్వబడింది. దానిని మీరు, విద్యార్థులు చక్కగా ఉపయోగించుకొనగలరు.

3. కొత్త, పాత మేలు కలయికగా కూర్చబడిన పాఠ్యాంశాలను ప్రాచీన- ప్రస్తుత విషయాలతో అనుసంధానం చేస్తూ అదే విధంగా ఇతర విషయాలతో సహ సంబంధాన్ని కూరుస్తూ బోధించినచో పాఠశాల విద్య విద్యార్థులకు మనస్సులో హత్తుకుంటుంది. నిజజీవితంలో ఉపయోగపడుతుంది.

4. ఈ తరగతికి కేటాయించిన భాషాధ్యయన సామర్థ్యాలను సాధించు రీతిలో అలాగే విద్యార్థులకు గరపవలసిన నైతిక, మానవీయ విలువలు, జీవన కౌశల్యాలు, వివిధ భాషా సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుట, శాస్త్రీయ దృక్పథం మొదలగు వాటినన్నింటిని సందర్భానుసారంగా, పాఠ్యాంశాల ఆధారంగా నేర్పుటకు తగిన బోధనా వ్యూహాలను ఎంపిక చేసుకోవాలి. ప్రతి విద్యార్థి అధ్యయన అధ్యాపన ప్రక్రియలో భాగస్వాములయ్యేలా శ్రద్ధ వహించాలి.

5. జ్ఞాపకశక్తిని పరీక్షించుటకు గాక అవగాహన, ఆలోచన, పరిశోధన, అనువర్తన (అప్లికేషన్), విశ్లేషణలకు ప్రాధాన్యతనివ్వాలనునది మీకు తెలిసిన విషయమే. అంతేగాక గ్రంథాలయం, అంతర్జాలం, జ్ఞానర్జనకు ఉపయోగించుకొనే రెఫరెన్స్ స్కిల్స్ ''గ్రంథాలయ సమయం'', ''అంతర్జాలంలో వెదుకుదాం – అదనపు సమాచారం తెలుసుకుందాం'' అను శీర్షికల ద్వారా పెంపొందించుట మిక్కిలి ఆవశ్యకము.

6. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించే రీతిలో స్వీయాభిప్రాయాలను, సృజనాత్మకతలను ప్రకటించే అవకాశం కల్పించాలి. వారి భావనలను కించపరచడం, ఖండించడం ఎట్టి పరిస్థితులలో చేయరాదు.

7. సాధారణంగా దైనందిన జీవనంలో ఇంగ్లీషు, మరాఠీ, తెలుగు భాషలలో సూచనాఫలకాలు, జన జాగృతి ఫలకాలు మొదలగునవి తరచు తారసపడుతుంటాయి. వాటిని అవగాహన చేసుకొనుట మిక్కిలి ఆవశ్యకం. అందుకొరకు 'అవగాహన చేసుకుందాం- అనువాదం చేద్దాం' అను శీర్షికలో కొన్ని నమూనాలు ఇవ్వబడ్డాయి. మరికొన్నింటి సహాయంతో ఈ నైపుణ్యాన్ని పెంపొందించగలరు.

8. భాష-గమ్మతు, సౌందర్యం మొదలగునవి పరీక్షించుటకు కాదు. కేవలం పఠనాసక్తిని పెంపొందించుటకు, భాషామాధుర్యాన్ని గ్రహించుట కొరకు ఉద్దేశింపబడినవి.

# విషయ సూచిక

## పద్యభాగం


| క్రమ సంఖ్య | పాఠం పేరు | రచయిత/కవి పేరు | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | విశాల భారతదేశం | కీ.శే. డా॥ దాశరథి | 1 |
| 2. | గ్రంథాలయం | కీ.శే. నాళం కృష్ణారావు | 6 |
| 3. | లవకుశ (బుర్ర కథ) | | 11 |
| 4. | పొత్తు-సొత్తు | పాంచాలి | 16 |
| 5. | సంక్రాంతి | కీ.శే. రాయప్రోలు సుబ్బారావు | 20 |
| 6. | హితోక్తులు | శ్రీ గండూరి లక్ష్మీనారాయణ | 24 |


## గద్యభాగం


| క్రమ సంఖ్య | పాఠం పేరు | రచయిత/కవి పేరు | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | అమ్మ భాష | శ్రీ పెండెం జగదీశ్వర్ | 28 |
| 2. | హరితయాత్రికుడు – దరిపల్లి | | 33 |
| 3. | లేఖ | | 38 |
| 4. | వార్తా లహరి | | 42 |
| 5. | బతుకమ్మ పండుగ | | 47 |
| 6. | సామెతలు | | 50 |
| 7. | ఏరు నిద్దరోయింది | | 54 |
| 8. | అసలు లోపం | శ్రీమతి ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి | 57 |
| 9. | ఏకాగ్రత | శ్రీ బి.వి. పట్టాభిరామ్ | 61 |




# 1. విశాల భారతదేశం

పద్యభాగం

**పాఠంలోకి ప్రవేశించేముందు:**

జతపరచండి.

| | |
|---|---|
| 1. అమరవీరుల సంస్మరణదినం | ఆగస్టు 15 |
| 2. కార్మిక దినోత్సవం | జనవరి 30 |
| 3. గణతంత్ర దినోత్సవం | మే 1 |
| 4. స్వాతంత్ర్య దినోత్సవం | జనవరి 26 |

- మీకు తెలిసిన దేశభక్తి గేయాలు ఏవి?
- మీకు నచ్చిన దేశభక్తి గేయాన్ని పాడండి.

చిత్ర వర్ణాల, భాషాసంస్కృతుల అందమైన రంగవల్లి మన భారతదేశం. అట్టి దేశంలో మనం ఎలా మెలగాలో తెలుసుకుందామా!

విశాల భారతదేశం మనది
హిమాలయాలకు నిలయమిది
ఇలాంటి దేశంలో ప్రజలంతా
విశాల హృదయంతో మెలగాలి ||విశాల|| 1

మతాలు వేరయితేనేమి
భాషలు వేరయితేనేమి
భారతీయులం అందరం
భారతదేశం సుందరం ||విశాల|| 2

ద్వేషం, రోషం తొలగాలి
ప్రేమ, స్నేహం వెలగాలి
బుద్ధ గాంధీల బోధనలే
తొలగించును మనవేదనలే ||విశాల|| 3

ప్రేమపతాకం చేబూని
ఐక్యపథంపై పయనిద్దాం
త్యాగశక్తి మన మహాయుధంగా
దేశశత్రువుల నెదిరిద్దాం ||విశాల|| 4



## I. వినండి-సంభాషించండి.

1. మన జాతీయ పతాకంలోని రంగులు, అశోకచక్రం దేనికి ప్రతీకలు- చర్చించండి.
2. మన జాతీయ గీతం యొక్క అర్థాన్ని అంతర్జాలంలో చదివి తెలుసుకోండి.

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ. పదజాలం పెంపొందించుకుందాం.

నిలయం = ఇల్లు; మెలగాలి = నడచుకోవాలి; ద్వేషం = పగ, రోషం = కోపం; వేదన = బాధ; పతాకం = జెండా;

### ఆ. భావాలు:

1. విశాల భారతదేశం మనది. హిమాలయ పర్వతాలకు నిలయమైనది. ఇలాంటి దేశంలో ప్రజలంతా విశాల హృదయంతో నడచుకొనవలయును.
2. మనదేశంలో వివిధ మతాలు, వివిధ భాషలు ఉన్నప్పటికి మనమంతా భారతీయులం. భారతదేశం సుందరమైనది.
3. భారతదేశంలోని ప్రజలంతా పగ, కోపములను తొలగించుకొని ప్రేమ, స్నేహములతో ప్రవర్తించవలయును. గౌతమ బుద్ధుడు, మహాత్మాగాంధీ గారి బోధనలే మన బాధలను తొలగించును.
4. దేశంలోని ప్రజలంతా ప్రేమ అనెడి పతాకాన్ని చేపట్టి ఒకే మార్గంపై ప్రయాణించవలయును. త్యాగశక్తి అను మహాయుధంతో దేశమునందలి శత్రువులను ఎదుర్కొనవలెను.

### ఇ. చర్చించండి-రాయండి:

1. భారతదేశం గురించి రాయుము.
2. భారతీయులు ఎలా మెలగాలో వివరింపుము.

### ఈ. గ్రహించిన దానిని పరీక్షించుకోండి. సరియైన పర్యాయానికి వలయం చుట్టండి.

1. ఈ పాఠం

ఒక గద్యం | ఒక పద్యం | ఒక గేయం

2. ఈ గేయం

ఒక హాస్య గేయం | ఒక విప్లవ గేయం | ఒక దేశభక్తి గేయం

3. గేయం ఇచ్చిన సందేశం

ఐక్యతతో మెలగాలి | బాగా చదవాలి

### ఉ. నీ స్నేహితుడు/స్నేహితురాలిని గేయాన్ని చదవమనండి. వానిని వింటూ గేయంలో ఇచ్చిన సలహాకు మాత్రమే '✓' గుర్తు పెట్టండి.

1. మన దేశవాసులు విశాల హృదయంతో మెలగాలి. ☐
2. ఐక్యమార్గంలో పయనించాలి. ☐
3. కోపాలు, ద్వేషాలు వదలకూడదు. ☐
4. త్యాగమనే గొప్ప ఆయుధంతో దేశం కోసం పోరాడాలి. ☐
5. ఎన్ని భాషలు, మతాలు ఉన్నా మనమందరం భారతీయులం. ☐

**III. కృత్యం:**

**పాఠ్య భాగంలోని కింది గేయ చరణాలను చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

**అ. కింది ఖాళీలను అర్థవంతమైన పదములతో పూరించి, వాక్యములను తిరిగి రాయండి.**

1. ఇవి తొలగాలి

[ ] [ ]

2. వీరి బోధనలు మన వేదనలు తొలగించును

[ ] [ ]

పాఠ్యభాగంలోని 1 నుండి 3 చరణాలు




**ఆ. కింది పదములకు వాచకాలు రాయండి.**

1) హిమాలయాలు = [ ]  2) గాంధీ = [ ]

**ఇ. స్వీయస్పందన : భారతదేశ ఔన్నత్యమును గురించి సొంత మాటల్లో రాయండి.**

**IV. భాషావగాహన**

**విభక్తులు**

ఉపా : విద్యార్థులారా! కిందటి తరగతిలో విభక్తులు – ప్రత్యయాలు నేర్చుకున్నారు కదా! వాటిని మరోసారి మననం చేసుకోండి.

| | ప్రత్యయాలు | విభక్తులు |
|---|---|---|
| 1. | డు, ము, వు, లు | ప్రథమా విభక్తి |
| 2. | నిన్, నున్, లన్, కూర్చి, గురించి | ద్వితీయా విభక్తి |
| 3. | చేతన్, చేన్, తోడన్, తోన్ | తృతీయా విభక్తి |
| 4. | కొఱకున్, కై | చతుర్థీ విభక్తి |
| 5. | వలనన్, కంటెన్, పట్టి | పంచమీ విభక్తి |
| 6. | కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ | షష్ఠీ విభక్తి |
| 7. | అందున్, నన్ | సప్తమీ విభక్తి |
| 8. | ఓ, ఓయి, ఓరి, ఓసి | సంబోధన ప్రథమా విభక్తి |

**అ. ఇప్పుడు కింది వాక్యాల్లోని విభక్తి ప్రత్యయాలను గుర్తించి పట్టికలో రాయండి.**

| | ప్రత్యయాలు | విభక్తులు |
|---|---|---|
| 1. | హిమాలయాలకు నిలయమిది | |
| 2. | విశాల హృదయంతో మెలగాలి | |
| 3. | దేశ శత్రువులను ఎదిరిద్దాం | |

**ఆ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో గుర్తించి రాయండి.**

<u>దేశంలో</u> ప్రజలంతా <u>విశాల</u> హృదయంతో <u>మెలగాలి.</u>

దేశం = [ ]  విశాల = [ ]  మెలగాలి = [ ]

**ఉపాధ్యాయులకు సూచన:** ఇలాంటి మరికొన్ని దేశభక్తి గేయాలను విద్యార్థులచే లయబద్ధంగా పాడించండి.

**V. సృజనాత్మకత**


**అ. దిగువనిచ్చిన సూచనను అనుసరించి గడినుడిని పూరించండి.**

**నిలువు**

1. మన దేశం ____________

**అడ్డం**

1. మనమందరం ____________
2. వీరిని ఎదిరిద్దాం ____________




**భాషా కౌశల్యాలు (మౌఖికం) – ఉక్త లేఖనం**

**నియమాలు:**

- శ్రద్ధగా అవగాహనతో విని రాయవలెను.
- శుభ్రంగా, గుండ్రంగా, విరామచిహ్నాలు పాటిస్తూ రాయవలెను.
- తప్పులు, కొట్టివేతలు లేకుండా రాయవలెను

**1. హిమాలయాలు 2. భారతీయులు 3. ఐక్యపథం 4. హృదయం**



## లేఖననైపుణ్యాలు – నివేదిక

**నివేదిక అనగా ఒక సంఘటన లేదా కార్యక్రమం జరిగిన విధానాన్ని సంక్షిప్తంగా తెలియజేస్తూ రాయటం.**

**సూచనలు :** 1) దీనిని ఒక పరిచ్ఛేదంగా మాత్రమే రాయాలి.

2) సంఘటన లేదా కార్యక్రమం జరిగిన తేది, రోజు, సంవత్సరం, జరిగిన ప్రదేశం తప్పనిసరిగా ముందు రాయాలి.

3) ఎవరెవరు హాజరయ్యారు, ఏవిధంగా జరిగింది అనే అంశాలు క్రమంగా రాయాలి.

ఇప్పుడు అంశాల ఆధారంగా బాలల దినోత్సవం గురించి నివేదికను ఎలా రాయాలో చూద్దామా!

**అంశాలు :**

**తేది : 14-11-2017**

**వేదిక : జిల్లాపరిషత్ తెలుగు పాఠశాల, నకోడ, చంద్రపూర్.**

**ముఖ్య అతిథి : గౌ|| చంద్రశేఖర్ (జిల్లాధికారి)**

**కార్యక్రమ వివరాలు :**
- **వివిధ పోటీలు**
- **బహుమతి ప్రదానం**
- **నాటిక ప్రదర్శన**
- **ముఖ్య అతిథి ప్రసంగం**
- **వందన సమర్పణ**



- నివేదిక

ఈ సంవత్సరం నవంబరు 14వ తేదీన ఉదయం 8 గంటలకు నకోడ, జిల్లాపరిషత్ తెలుగు పాఠశాల ఆవరణలో బాలల దినోత్సవం జరుపబడింది. ఆ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించారు. వివిధ తరగతుల విద్యార్థులు పెంచిన గులాబీల పోటీలు, ఏక పాత్రాభినయం, చిత్రకళ పోటీలు నిర్వహించారు. ప్రతి తరగతిలోను విద్యార్థులు గీసిన చిత్రాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. సాయంత్రం 4.30 గంటలకు అందరం వేదిక దగ్గర సమావేశమయ్యాము. వివిధ పోటీలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులందరికి ముఖ్య అతిథి చేత బహుమతి ప్రదానం జరిగింది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించిన **బంగారు బాల్యం** నాటిక ప్రదర్శింపబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లాధికారి శ్రీ చంద్రశేఖర్ గారు **'నేటి బాలలే రేపటి పౌరులు'** అను అంశంపై ప్రోత్సాహిక ఉపన్యాసం ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుని వందన సమర్పణతో సభ ముగిసింది.

**అభ్యాసం:–**

మీ తాలూకాలో జరుపుకున్న సైన్సు ఎగ్జిబిషన్ గురించి ఆదర్శ విద్యార్థి పత్రికకు నివేదిక రాయండి.

**అంశాలు :**

సైన్స్ ఎగ్జిబిషన్ – జరిగిన తేది
– వేదిక
– ప్రదర్శించిన వివిధ వైజ్ఞానిక ప్రయోగాలు
– అందులో చాలా బాగున్నది.
– విచ్చేసిన ముఖ్య అతిథి
– బహుమతి ప్రదానం
– ముఖ్య అతిథి ఉపన్యాసం
– వందన సమర్పణ

## భాషా కౌశల్యాలు (మౌఖికం) – సంభాషణ

**ఆసక్తికరంగా సంభాషించడం అతి ముఖ్యమైన జీవన కౌశల్యం. మనం జీవితంలో చాలా సమయం మాట్లాడటానికి కేటాయిస్తాం. కాబట్టి చక్కగా సంభాషించడం నేర్చుకోవడం ఎంతేని ఆవశ్యకం.**

**నియమాలు :**



* సంభాషిస్తున్న విషయం లేదా అంశం నుండి పైదొలగ (Deviate) రాదు. సూటిగా మాట్లాడాలి.
* అనవసరమైన వివరాలు ప్రస్తావించరాదు
* ఎదుటివారికి అవకాశమివ్వాలి.
* స్పష్టంగా, నిదానంగా మాట్లాడాలి.
* తగిన శారీరక భాష (Body Language) పట్ల శ్రద్ధ వహించాలి.

**ఇప్పుడు కింది విషయాలను, అంశాలను గురించి చర్చించండి/సంభాషించండి.**

భారతదేశం వ్యవసాయ ప్రధానదేశం. ఆనాడే వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన లాల్‌బహదూర్ శాస్త్రిగారు **"జై జవాన్–జై కిసాన్"** అని నినదించారు. సైనికులు, రైతులు దేశానికి వెన్నెముకవంటి వారు. వారి వలననే మనం కడుపునిండా ఆహారం తిని కంటినిండా నిద్రపోతున్నాం. ఒకరు **అన్నదాత**, మరొకరు **ప్రాణదాత**.

- **మీరెప్పుడైనా వ్యవసాయం ఎలా చేస్తారో చూశారా?**
- **ఎక్కడెక్కడ చూశారు?**
- **వ్యవసాయానికి వాడే పనిముట్లను కింది చిత్రాల ద్వారా తెలుసుకోండి. వాటిని ఏయే వ్యవసాయ పనులకు ఉపయోగిస్తారో, ఉపాధ్యాయులతో చర్చించి. తెలుసుకోండి. తరగతి మిత్రులతో సంభాషించండి.**






# 2. గ్రంథాలయం

**పాఠంలోకి ప్రవేశించేముందు:**

ఏదేని ఒక అభిరుచి కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఆ అభిరుచులు మనల్ని మన మిత్రులవలె అనేక విధాల ఆదుకుంటాయి. నిరాశ చెందినపుడో, విసుగు చెందినపుడో ఉత్సాహాన్నిస్తాయి. అట్టి అభిరుచులలో ఉత్తమమైనది 'పుస్తక పఠనం'. అట్టి పఠనాభిలాషకు దోహదం చేసేవే గ్రంథాలయాలు – గ్రంథాలకు నిలయాలు. వీటి గొప్పదనాన్ని సున్నితమైన భాషలో నాళం కృష్ణారావుగారు ఏమని వర్ణించారో చదువుదాం!



1 తే.గీ. దాతవోలెను గ్రంథనికేతనంబు
అర్థి జనముల కెల్ల లేదనక యిచ్చు
అది విశిష్టము, స్వచ్ఛంద, మవ్యయంబు
మధుర మంజుల భావ సమన్వితంబు

2. తే.గీ. కవులు, వక్తలు, రసికులు, గాయకులును
చిత్రకారులు, నటులు, చారిత్ర విదులు
ప్రకృతి వేత్తలు, జోస్యులు వారికెల్ల
గ్రంథ నిలయంబు సర్వదా కాపురంబు

3. తే.గీ. విమల దేశాభిమానంబు వెలయజేయ
నిఖిల సౌభ్రాత్ర భావంబు నెలయజేయ
సకల లోక కళ్యాణంబు సాగజేయ
సదమల గ్రంథసదనంబు సాధనంబు

4. తే.గీ అడుగుమేదేని తోనె లేదనక యిచ్చు
కోరుమేదేని గొబ్బున కోర్కు లొసగు
వేడుమేదేని వేగ నీ వేడ్క దీర్చు
గ్రంథ నిలయంబు కల్ప వృక్షంబు గాదె

**విద్యార్థి సూచన:** మీ పాఠశాల గ్రంథాలయాన్ని, ప్రభుత్వ గ్రంథాలయాన్ని సందర్శించి నీకు నచ్చిన వివిధ భాషల పుస్తకాలను చదువు. ఇంట్లో నీ స్వంత గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకో.

## I. వినండి-సంభాషించండి.

1. పుస్తకాలు చదువుకోవాలంటే ఎక్కడికి వెళతారు?
2. వివిధ విషయాలకు సంబంధించిన పుస్తకాలు ఎక్కడ లభిస్తాయి?
3. 'పుస్తకం హస్త భూషణం' – అంటే ఏమిటి?

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ. పదజాలాన్ని పెంపొందించుకుందాం.

దాత = దానం చేసేవాడు; నికేతనం = ఇల్లు; విశిష్టము = గొప్పనైనది; మంజుల = అందమైన; సమన్వితము = కూడియున్నది; విదులు = పండితులు; సర్వదా = ఎల్లప్పుడు; విమల = నిర్మలమైన; వెలయుట = పుట్టుట; సౌభ్రాత్రభావము = సోదర భావము; సదనము = ఇల్లు; గొబ్బున = శీఘ్రంగా; కల్పవృక్షము = కోరిన కోర్కెలు తీర్చే చెట్టు.

### ఆ. భావాలు:

1. గ్రంథాలయము ఒక దాత వంటిది. కోరుకున్న వానికి లేదనక గ్రంథములను ఇచ్చును. గ్రంథాలయాలు శ్రేష్ఠమైనవి. శుభాన్ని కూర్చేవి. మనోహరమైనవి.
2. గ్రంథాలయములు కవులకు, ఉపన్యాసకులకు, రసజ్ఞత కలవారికి, గాయకులకు, చిత్రకారులకు, చారిత్రక పండితులకు, ప్రకృతివేత్తలకు, జోస్యులకు ఎల్లప్పుడు నివసింపదగ్గవి.
3. ఈ గ్రంథాలయము నిర్మలమైన దేశాభిమానము కలిగిస్తుంది. సోదరభావాన్ని పెంపొందింప జేస్తుంది. సకలలోక కళ్యాణాన్ని కలిగింపజేస్తుంది.
4. అడిగిన వెంటనే లేదనకుండా ఇచ్చునది, కోరిన వెంటనే కోర్కెలు నెరవేర్చునది, ప్రార్థించిన తోడనే వేగంగా తీర్చునది అయిన గ్రంథాలయము కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్షం వంటిది.

### ఇ. చర్చించండి-రాయండి.

1. వివిధ గ్రంథాలయములు.
2. గ్రంథాలయములలోని వివిధ పుస్తకములు-పత్రికలు

## III. కృత్యం:

**పాఠ్యభాగంలోని కింది పద్యాలను చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

### అ. అల్లిక పూరించండి.

గ్రంథనిలయంబు వీరికి సర్వదా కాపురంబు

పాఠ్యభాగంలోని 1వ మరియు 2వ పద్యాలు.

### ఆ. వచనములు మార్చి రాయండి.

1) కవి = ______ 2) దాతలు = ______
3) నటులు = ______ 4) గ్రంథం = ______




### ఇ. స్వీయస్పందన :

గ్రంథాలయాల వలన కలుగు లాభాలు సొంత మాటల్లో రాయండి.

## IV. భాషావగాహన:

- కింది పదాలకు సమానార్థకాలు రాయండి.

నికేతనము =     వృక్షము =     ఆలయము =     కళ్యాణము =

- వాచకాలను జతపరచండి.

| | |
|---|---|
| 1. కవి | అ. గాయకుడు |
| 2. గాయని | ఆ. నటుడు |
| 3. చిత్రకారుడు | ఇ. కవయిత్రి |
| 4. నటి | ఈ. చిత్రకారిణి |

**ఎటుచదివినా!**

1. వికటకవి
2. రంగనగరం
3. జంబీరబీజం



## V. స్వీయవ్యక్తీకరణ

1. సంచార గ్రంథాలయాల గురించి స్నేహితునితో సంభాషించుము.
2. "పుస్తకం ఒక మంచి స్నేహితుడు" అన్న విషయాన్ని సమర్థిస్తూ స్నేహితునికి లేఖ రాయుము.

### వాక్యాంగాలు

ఉపా: **గ్రంథాలయములు లోకకళ్యాణమును కలుగజేయును.**
పై వాక్యంలో **'కలుగజేయును'** అన్న పదం పనిని తెలియచేస్తుంది. కాబట్టి ఇది **'క్రియ'** అని మీకు తెలుసు. విద్యా! నువ్వు చెప్పు! **లోక కళ్యాణమును ఎవరు కలుగజేస్తున్నారు.**

విద్య: **గ్రంథాలయములు** మేడమ్.

ఉపా: ఈ పదాన్ని 'కర్త' అంటారు. రాజా! నువ్వు చెప్పు. **గ్రంథాలయములు దేనిని కలుగజేస్తున్నాయి.**

రాజ : **లోక కళ్యాణమును** మేడమ్

ఉపా: ఈ పదాన్ని **'కర్మ'** అంటారు.
**ఈ కర్త, కర్మ, క్రియలనే వాక్యాంగాలు అని అంటారు.**

### లేఖన నైపుణ్యాలు – అధికార లేఖలు

విద్యార్థులు వివిధ సందర్భాలలో అధికార లేఖలు రాయవలసి ఉంటుంది. ఉదా. సెలవు చీటి, స్కాలర్‌షిప్, బోనఫైడ్ మొదలగు వాటి కొరకు దరఖాస్తు (అప్లికేషన్) లేఖలు, రేషన్ కార్డు, బ్యాంకులోను మొదలైన వాటి కోసం తగిన సూచనలు పాటిస్తూ అధికారలేఖలు రాయవలసి ఉంటుంది.

**సూచనలు**

1) కుడివైపు పై భాగంలో రాస్తున్న వారి పేరు, చిరునామా 4, 5 వరుసల్లో రాయాలి.
2) ఎడమ వైపు మార్జిన్ ప్రక్కగా ఎవరికి రాస్తున్నామో వారి హోదా, చిరునామా 3, 4 వరుసల్లో రాయాలి.
3) ఆ తరువాత విషయం అను శీర్షికలో లేఖలో అడిగిన విషయం క్లుప్తంగా రాయాలి.
4) దాని కింద సంబోధన రాయాలి. ఉదా. ఆర్యా! గౌరవనీయులైన....
5) అడిగిన విషయాన్ని లేఖలో వివరంగా రాయాలి.
6) ఆ తరువాత ధన్యవాదములతో అని రాయాలి. ఉదా. ఇట్లు, తమ విధేయుడు, పేరు అనునవి మూడు వరుసల్లో రాయాలి.

ఇప్పుడు అంశముల ఆధారంగా అధికార లేఖ ఎలా రాయాలో చూద్దామా!

**అంశాలు:**

- నీ చిరునామా
- అధికారి చిరునామా
- ప్రకాశకులు,
  - తెలుగు అకాడమి,
  - హిమాయత్‌నగర్,
  - హైదరాబాదు,
  - (తెలంగాణ)
- విషయం
- సంబోధన
- లేఖలో అడిగిన విషయం వివరంగా
- ధన్యవాదాలు
- ముగింపు
  - ఇట్లు,
  - తమ విధేయుడు,
  - గుణవంత్.



## అధికార లేఖ (Formal Letter)

**నీకు కావలసిన పుస్తకములను పంపించవలసినదిగా కోరుతూ ప్రకాశకులు, తెలుగు అకాడమి, హిమాయత్‌నగర్, హైదరాబాదు (తెలంగాణ) వారికి లేఖ రాయండి.**

కె. గుణవంత్,
6/54, గాంధీ రోడ్డు,
నాందేడ్,
తేది: 20.07.2017.

ప్రకాశకులు,
తెలుగు అకాడమి,
హిమాయత్‌నగర్,
హైదరాబాద్,
(తెలంగాణ).

విషయము : కింద పేర్కొన్న పుస్తకములు వి.పి.పి. ద్వారా పంపవలసినదిగా విజ్ఞప్తి.

ఆర్యా!

మీవద్ద అన్ని రకాల పుస్తకాలు దొరుకుతాయని నా మిత్రులు చెప్పారు. నాకు క్రింద నీయబడిన పుస్తకములు కావలసియున్నవి. వాటిని త్వరగా వి.పి.పి. ద్వారా పంపగలరని విజ్ఞప్తి చేయుచున్నాను.

1. శబ్దరత్నాకరము తెలుగు-తెలుగు నిఘంటువు – 1 కాపీ
2. తెలుగు – ఇంగ్లీషు నిఘంటువు – 1 కాపీ
3. ఇంగ్లీషు – తెలుగు నిఘంటువు – 1 కాపీ
4. పెద్ద బాలశిక్ష (గాజుల సత్యనారాయణ) – 1 కాపీ
5. వ్యాసమాలిక – 1 కాపీ

ఈ పుస్తకములు పై చిరునామాకు పంపగలరని మనవి.

ధన్యవాదములు.

ఇట్లు,
తమ విధేయుడు,
కె. గుణవంత్.

---

### అధికార లేఖలు – అభ్యాసాలు

1. మీ సోదరి వివాహమునకు వారం రోజులు సెలవు కోరుతూ మీ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు లేఖ రాయండి.
2. మీరు చరవాణి (మొబైల్) పోగొట్టుకున్న విషయం గురించి పోలీసు ఇన్‌స్పెక్టర్, పోలీస్ స్టేషన్, అంబర్‌నాథ్ వారికి ఫిర్యాదు (కంప్లైంటు) రాయండి.

### భాషాకౌశల్యాలు (మౌఖికం) – ప్రకాశపఠనం.

నియమాలు

విరామ చిహ్నాలను పాటిస్తూ చదువుట

స్వరంలోని హెచ్చు తగ్గులు పాటించుట

స్పష్టమైన ఉచ్చారణతో బిగ్గరగా చదువుట

ఆత్మవిశ్వాసంతో ప్రకాశపఠనం చేయుట

- ఇప్పుడు కింది వార్తాపత్రిక కత్తిరింపును ప్రకాశపఠనం చేయండి

## మ్యాన్ ఆఫ్ ద మిలేనియమ్

చైన్నై ప్రతినిధి:

**పాలం కళ్యాణసుందరాన్ని గౌరవించిన అమెరికా ప్రభుత్వం.**



సాధారణ జీవనశైలి. అసాధారణ ఆలోచనాసరళి అంటారే దానికి ప్రత్యక్ష తార్కాణం శ్రీ పాలం కళ్యాణసుందరం. నిస్వార్థ సేవకు ప్రతీకయైన గాంధేయవాది. ఈయన ముప్పై సంవత్సరాలు గ్రంథాలయాధికారి (లైబ్రేరియన్)గా పనిచేశారు. పనిచేయటం పరిపాటే. అది చాలా మంది చేసేపనే. కానీ ఈయన తన సర్వీసు మొత్తంలో ప్రతినెలా వచ్చే జీతమంతా అనాథలను, అభాగ్యులను ఆదుకోవడానికే వెచ్చించారు. మరయితే ఈయన ఎలా జీవించేవారంటారా! తన జీవనాధారానికి హోటల్‌లో సర్వర్‌గా పనిచేసేవారట. ఇప్పటికీ తన పెన్షన్‌ను కూడా అలాగే దానం చేస్తున్నారు దీన జన బాంధవుడు.

ప్రపంచం మొత్తంలో ఇలా తన ఆదాయాన్నంతా సమాజసేవకై వినియోగించినవారిలో ఈయనే ప్రథముడు. ఈ నిస్వార్థ సేవాపరాయణుని సేవలను గుర్తించిన అమెరికా ప్రభుత్వం ఈయనకు 2000 సం..లో **'మ్యాన్ ఆఫ్ ద మిలేనియం'** అవార్డునొసగి సత్కరించింది. ఈ అవార్డు పారితోషికం మొత్తాన్ని (6.5 మిలియన్ డాలర్స్) కూడా ఇతరులను ఆదుకోవడానికే వెచ్చించాడీ మహనీయుడు. వీరి సేవాతత్పరతకు చలించిన ప్రసిద్ధ చలనచిత్ర నటుడు రజనీకాంత్‌గారు ఇతనిని తన తండ్రిగా దత్తత స్వీకరించారు. తనకు కావలసింది ఆప్యాయతే గాని ఆర్థిక పరమైన లాభంకాదు. కాబట్టి ఆవిధంగా ఏమీ చేయకూడదన్న షరతుపై అంగీకరించారట కళ్యాణ సుందరం. కళ్యాణ సుందరంగారికి ప్రస్తుతం 78 ఏళ్ళు. అయినా తన పంథాలోనే కొనసాగుతున్నారు.

### పుస్తకాలు ఏమంటున్నాయో ప్రకాశపఠనం చేయండి.

**పుస్తకాలు! పుస్తకాలు!!**
**పుస్తకాలు మాట్లాడతాయి.**
**నేటి గురించి, ఆనాటి గురించి**
**ఒక్కొక్క క్షణం గురించి**
**సుఖాన్ని గురించి, దుఃఖాన్ని గురించి**
**పూల గురించి, పక్షుల గురించి**
**గెలుపు గురించి, ఓటమి గురించి**
**వింటారుగా! మరి!**

**పుస్తకాలలో**
**పక్షులు కిలకిల లాడుతు**
**సెలయేళ్ళు గలగల లాడుతు**
**మీకై పాటలు పాడుతున్నాయి**
**కథలు చెబుతున్నాయి**
**ఆలకిస్తారుగా! మరి!**
**ఈ పుస్తకాల మాటలు**
**మీకివి ఏవో చెప్పాలనుకుంటున్నాయి.**
**మీతో సహవాసం చేయాలనుకుంటున్నాయి.**
**చేస్తారుగా! మరి!**

**పుస్తకాలలో ఉంటాయి**
**రాకెట్ల రాజ్యాలు**
**విజ్ఞానపు సుజ్ఞానాలు**
**సాంకేతిక పరిజ్ఞానాలు**
**ఎంతో గొప్పదీ పుస్తకాల ప్రపంచం**
**ఈ ప్రపంచంలోకి అడుగిడరా! మరి!**
**అడుగిడి, వింటారుగా మరి!**
**ఈ పుస్తకాల మాటలు.**





# 3. లవకుశ (బుర్ర కథ)

### పాఠంలోకి ప్రవేశించేముందు:

పూర్వం గ్రామ ప్రజలకు మనోరంజనాన్ని కల్గించేవి జానపద కళారూపాలే. వీటిలో బుర్రకథ ఎంతో ప్రాచుర్యం పొందింది. ఇందులో కథకుడు కథ చెబుతుంటాడు. అతనికి ఇరుప్రక్కలా నిలబడి గొంతుకలపడం, ప్రశ్నించడం, హాస్యాన్ని సమ్మిళితం చేయడం, చేసే వాళ్ళను 'వంతలు' అని అంటారు. కథకుడు తంబూరా వాయిస్తాడు కాబట్టి దీనికి 'బుర్రకథ' అని పేరువచ్చింది.

ఇప్పుడు శ్రీరామచంద్రుని కుమారులైన కుశలవుల సంగ్రహ వీరగాథ బుర్రకథగా హృద్యంగా చిత్రీకరింపబడిన వైనం చూద్దామా!



వినుడు వినుడు చిన్నారి కుశలవుల వీరగాథ వినుడు
సీతారాముల కడుపుపంట చిన్నారి కవలజంట ||వినుడు||

వంత : శ్రీరాముడు అశ్వమేధయాగం చేస్తూ వదలిన యాగాశ్వం కుశలవుల కంటబడింది. శ్రీరాముని గెలువ గలిగే వీరులెవరైనా వుంటే, ఆ అశ్వాన్ని పట్టుకోవచ్చని దాని నొసట గల రేకుపై వ్రాయబడింది. వెంటనే కుశలవులు.

భళానోయి భాయి తమ్ముడా – భాయి భళానోయి దాదాన
చేతకళ్లెమే పట్టిరి సై
చెట్టుకు దానినికట్టిరి సై
వీరులున్నచో రండని
విడిపించుకుని పొండని – తదగిణతోం
ప్రతి సవాలునే చేసారు
బాలవీరులనిపించారు ||భళానోయి||

వంత : వెంటనే అంగరక్షకులైన లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు వారివారి సైన్యంతో వచ్చి కుశలవులను చూచి గుర్రాన్ని వదలమని అడిగారు, లేదా యుద్ధానికి సిద్ధం కమ్మన్నారు.

కుశలవులిద్దరు చూడరా సై
కూడి చరించెడి పులులురా సై
జోడు ధనుస్సులు తీసిరి సై
జోరుగా అమ్ములు వేసిరి సై – తదిగిణతోం
ఇద్దరును పసిపిల్లలురా
యుద్ధమందు పులిపిల్లలురా ||భళానోయి||

వీరభద్రులనిపించిరి సై
కాలరుద్రులనిపించిరి సై
అందరితో పోరాడిరి సై
జయభేరిని మ్రోగించారు
జగదేక వీరులనిపించారు ||భళానోయి||

వంత : కుశలవులు అందర్నీ ఓడించారు. హనుమంతుడు యుద్ధానికి వచ్చాడు. హనుమంతుని శక్తితో గాక యుక్తితో బంధించారు. హనుమంతుణ్ణి చూసి కుశలవులు.

శ్రీరాముని పిలువమందువా – వీరాంజనేయ
శ్రీరాముని భజన చేయనందువా ||శ్రీ||
రామనామము స్మరించి రోమరోమమున ధరించి
నిలచితివి తలచి తలచి పిలచిపిలచి నీ గురించి ||శ్రీ||

అశ్వంమాయ యాగాశ్వంమాయ
విశ్వంమాయ విశ్వమంతా మాయ
రామనామ స్మరణ చేయ రమ్మిక వీరాంజనేయ ||శ్రీ||

వంత : కుశలవులు రామనామం చేయసాగారు. హనుమంతుడు యుద్ధం సంగతి మరచిపోయాడు. ఆసమయంలో కుశలవులు హనుమంతుణ్ణి బంధించారు. చివరకు శ్రీరాముడు కూడా యుద్ధానికి వచ్చాడు. అంతలో వాల్మీకి కూడా అచ్చటికి వచ్చి తండ్రీ తనయుల మధ్య జరిగే ఆ యుద్ధాన్ని ఆపి కుశలవులకు శ్రీరాముణ్ణి చూపి 'నాయనలారా! ఆయన మీ తండ్రి నమస్కరించండి' అన్నాడు. చివరికి యుద్ధం ఆగిపోయింది.

## I. వినండి-సంభాషించండి.

1. నీవెప్పుడైనా బుర్రకథను గూర్చి విన్నావా?
2. బుర్రకథలు కాలక్రమేణా అంతరించిపోవుటకు గల కారణమేమి?
3. అశ్వమేధయాగం అనగా నేమి?

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

**అ. పదజాలం పెంపొందించుకుందాం.**

కవలలు = ఇద్దరు పిల్లల జంట; అమ్ములు = బాణాలు; జయభేరి = యుద్ధంలో గెలిచినందుకు మ్రోగించెడి వాద్యము; స్మరించుట = జపించుట; చరించు = తిరుగు; కడుపుపంట = సంతానం.

**ఆ. చర్చించండి-రాయండి.**

1. సీతారాముల కడుపుపంట, కవల జంటల పేర్లు.
2. గుర్రం నొసటిరేకుపై వ్రాయబడి ఉన్నది.
3. కుశలవులు గుర్రాన్ని కట్టివేసి, చేసిన ప్రతి సవాలు.
4. కుశలవులు యుద్ధంనందు లక్ష్మణ భరత, శత్రుఘ్నులను ఓడించిన విధం.
5. కుశలవులు హనుమంతుణ్ణి బంధించిన విధానం.

## III. కృత్యం:

**పాఠ్యభాగంలోని కింది భాగాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

**అ. సరియైన సమాధానం గుర్తించండి.**

1. వాల్మీకి శ్రీరాముడు మరియు కుశలవుల మధ్య యుద్ధం ........................

   కల్పించాడు    ఆపాడు    ప్రకటించాడు

2. హనుమంతుని దీనితో బంధించారు.


   భక్తితో    శక్తితో    యుక్తితో

3. రామనామం చేసినవారు

   కుశలవులు    వాల్మీకి    హనుమంతుడు

4. రాముడు యుద్ధానికి వచ్చినది

   మొదట    మధ్యలో    చివరకు




"కుశలవులు అందర్నీ ఓడించారు.... యుద్ధం ఆగిపోయింది" – వరకు

**ఆ. కింది పదాలను మీ సొంతవాక్యాల్లో ఉపయోగించి రాయండి.**

1) స్మరించు : ______________________

2) యుక్తి : ______________________

**ఇ.** **స్వీయస్పందన :** కుశలవులు బాలవీరులని సమర్థిస్తూ సొంతమాటల్లో రాయండి.

## IV. భాషావగాహన

**అ. పర్యాయపదాలు**

1. అశ్వం — గుర్రం, __________, __________

2. సైన్యం — సేన, __________, __________

**ఆ. వ్యతిరేకపదాలు**

1) గెలుపు X ______    2) రక్షకులు X ______    3) స్మరించు X ______    4) వీరుడు X ______

**ఇ. కింది గుర్తింపబడిన పదాలు ఏ వాక్యాంగములకు చెందినవో రాయండి.**

1. కుశలవులు రామనామం చేయసాగారు
2. కుశలవులు హనుమంతుణ్ణి బంధించారు.

**ఈ. కింది పదాలకు వాచకాలు రాయండి.**

1) సీత = ______ 2) అశ్వము = ______
3) హనుమంతుడు = ______ 4) తండ్రి = ______

**ఉ. గుర్తించబడిన ప్రత్యయములు ఏ విభక్తులకు చెందినవో రాయండి.**

1. హనుమంతుడు యుద్ధానికి వచ్చాడు.
2. కుశలవులు రామనామంను చేయసాగారు.
3. లక్ష్మణుడు మొదలగువారు వారి సైన్యంతో వచ్చారు.

**V. సృజనాత్మకత:**

వివిధ రకాల సాహిత్య ప్రక్రియలను అంతర్జాలంలో సేకరించి, మిత్రులతో చర్చించండి.

**ప్రాజెక్టు పని:** జానపద కళలు గురించిన సమాచారాన్ని, చిత్రాలను, వివిధ పత్రికలు, అంతర్జాలం ద్వారా సేకరించు. వాటి సహాయంతో ఒక చక్కని విశ్లేషణాత్మక పవర్ పాయింట్ ప్రజంటేషన్ (PPT) చేయి.

## లేఖన నైపుణ్యాలు – సంభాషణ

ఆయా సమయానికి, సందర్భానికి తగినట్లుగా ఎవరితో ఎలా మాట్లాడాలో అలా మాట్లాడటం వలన పనులు సాఫీగా జరుగుతాయి. ఒత్తిడికి గురికాకుండా మనము, తోటివారు ఆనందంగా ఉండేలాగా మాట్లాడటం ఒక కళ. ఇది ఒక జీవనకౌశల్యం (లైఫ్‌స్కిల్)

**సూచనలు:**

– ఇచ్చిన అంశాలతో సరైన వాక్య నిర్మాణం చేస్తూ సంభాషణ చేస్తున్నట్లుగా రాయాలి.

– ఇరువైపుల వారు సంభాషణలో సమానంగా పాల్గొనాలి.

– సంబంధం లేని విధంగా సంభాషణ పొడిగించరాదు.

ఇప్పుడు కింది అంశాల ఆధారంగా ఉత్సాహభరితమైన ఒక సంభాషణ రాద్దామా!

క్రికెట్ ఆట గురించి నీ స్నేహితునితో కింది అంశాల ఆధారంగా సంభాషించు.

**అంశాలు:**

- **నిన్న జరిగిన క్రికెట్ ఆట**
- **నిరుత్సాహం కలిగించారు**
- **వర్ధాజట్టు**
- **మూడు బంతులు వదిలేసారు.**
- **గెలుపు చంద్రపూర్ జట్టుదే**
- **పాఠశాలలో క్రికెట్ ఆట**



నేను : నిన్న జరిగిన క్రికెట్ ఆట చూశావా?

స్నేహితుడు: అతి ఉత్సాహకరమైన ఆటను చూశాను.

నేను : కాని నాకు ఆట చాలా నిరుత్సాహం కలిగించింది.

స్నేహితుడు: ఎందుకు? రెండు జట్లు బాగా ఆడాయి కదా!

నేను : వర్ధా ఆటగాళ్ళు పరుగులు చాలా నిదానంగా చేశారు. వాళ్ళు చాలా నీరసంగా, నిరుత్సాహంగా ఆడారు.

స్నేహితుడు: ఏం మాట్లాడుతున్నావు? వాళ్ళు బాగా ఆడారు. నెమ్మదిగా పరుగులు చేయడం వాళ్ళ యుక్తి.

నేను : మన చంద్రపూర్ జట్టు ఆడిన విధానం కూడా సరిగా లేదు. మూడుసార్లు బంతి పట్టుకోవడం (కేచ్‌లు) వదిలేశారు.

స్నేహితుడు : ఇలాంటివన్నీ అప్పుడప్పుడు ఆటలలో జరుగుతూనే వుంటాయి. కాని చివరి వరకు రక్తి కట్టించారు.

నేను : మన ఆటగాళ్ళు గెలిచినందుకు నీవు చాలా ఆనందపడ్డావు కదా! మనం కూడా విభాగీయ (డివిజినల్)పాఠశాలలో క్రికెట్ పోటీలో ఇంకా బాగా ఆడుదాము.

**అభ్యాసం:**

**అంశాల ఆధారంగా సంభాషణలు**

పర్యావరణ కాలుష్యం గురించి కింది అంశాల ఆధారంగా నీ మిత్రునితో సంభాషించు.

- పోగైన చెత్తాచెదారం.
- మురికి నీటి సదుపాయం లేక పోవడం.
- వాహనాల నుండి వెలువడుతున్న పొగ.
- తినే ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు.

**సామాన్య, సంయుక్త వాక్యాలు**

ఉపా : వాక్యాల్లో రకాలు తెలుసా?

రాణి : తెలుసు సార్. 1 సామాన్య వాక్యం. 2. సంయుక్త వాక్యం

ఉపా : ఒకే సమాపక క్రియ కలిగిన వాక్యాలను ఏమంటారు?

షబ్నం : సామాన్యవాక్యం సార్.

ఉపా : దీనికి ఒక ఉదాహరణను చెప్పండి చూద్దాం.

రవి : హనుమంతుడు యుద్ధానికి వచ్చాడు.

ఉపా : సరిగ్గా చెప్పావు. ఇప్పుడు సంయుక్త వాక్యం గురించి తెలుసుకుందాం. సంయుక్త వాక్యం అంటే రెండు లేక అంతకంటే ఎక్కువ వాక్యాలు కలిసి ఒకే వాక్యంగా ఏర్పడునది. సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చేటప్పుడు 'కాని, కాబట్టి, అందువలన, అయితే' వంటి ప్రత్యయాలను మధ్యలో చేర్చాలి.

ఉపా : 1. లక్ష్మణుడు, భరత, శత్రుఘ్నులు యుద్ధానికి వచ్చారు.
2. హనుమంతుడు యుద్ధము సంగతి మరచిపోయాడు. కాబట్టి కుశలవులు అతన్ని బంధించారు.
సామెతలలో కుటుంబం, సంఘం, హాస్యంకు సంబంధించిన విషయాలుంటాయి. ఇటువంటి వాక్యం కూడా సంయుక్తవాక్యమే. దీనిని మూడు సామాన్య వాక్యాలుగా మార్చి రాయండి.

రాణి : సామెతలలో కుటుంబంకు సంబంధించిన విషయాలుంటాయి.

షబ్నం : సామెతలలో సంఘంకు సంబంధించిన విషయాలుంటాయి.

రవి : సామెతలలో హాస్యంకు సంబంధించిన విషయాలుంటాయి.

**భాష-మెళకువలు ......... గమనిద్దాం.**

చేను + లు = చేలు

కోడి + లు = కోళ్ళు

పేను + లు = ________

గడి + లు = ________

కన్ను + లు = ________

పెద్ద + గాలి = పెనుగాలి

పెద్ద + మార్పు = ________

పెద్ద + తుఫాను = ________

**విద్యార్థి సూచన:** దూరదర్శన్‌లో వచ్చు జానపద కళలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను చూడండి. పాఠశాలలో ప్రదర్శించండి.



# 4. పొత్తు-సొత్తు

**పాఠంలోకి ప్రవేశించేముందు:**




- మన జాతీయ చిహ్నం కింద ఏమి రాసి ఉంది?
- దాని అర్థమేమిటి?
- 'సత్యవాక్పరిపాలన' - అంటే ఏమిటి?
- సత్యవాక్పరిపాలనకు కట్టుబడిన కొందరు పురాణ పురుషుల గురించి చెప్పండి.

ఇప్పుడు పొత్తు-సొత్తు పాఠంలో పులికి-ఆవుతో ఏ కారణంచేత పొత్తు కుదిరిందో చూద్దాం!

మందలు మందలు మందలు
ఆవుల మందలు అవిగో!
పచ్చని పచ్చని పచ్చికల
మేసెడి మందలు అవిగో!

మెల్లన మెల్లన కదలీ
ఆవుల మందలు వదలీ
చల్లగ వచ్చెను ఆవిదే
మల్లెల మనసుల తల్లిదే!

ఆవును పట్టే ఒక పులి
ఆరగించగా తలచెను
"ఆగుము ఆగుము పులిరాజా!"
ఆలకించరా ఓ రాజా!

పాలను వదలీ నా కూనా
పాలకు 'డీలా' పడుగాన
చేపి వచ్చెదను నీ కడకు
చూపుము నీ దయ కాదనకు



ఆవును పులి దయ తలచింది
దూడను చూడగా పంపింది
ఆవు ఇంటికీ పోయింది
పాలు ఇచ్చి ఇట్టే తిరిగొచ్చింది

ఆవును చూసిన ఆ పులి
ఆశ్చర్యంతో ఇట్లంది:
ఆడిన మాటలు దప్పవు
సత్యం అన్నది నీ సొత్తు
నిత్యం నిలుచును మన పొత్తు!

---

## I. వినండి-సంభాషించండి.

1. 'సత్యమేవ జయతే' - అను సామెత విన్నారా? దాని అర్థమేంటి?
2. కొన్ని సామెతలను చెప్పండి.
3. పంచతంత్ర కథలు మీకు తెలుసా? మీకు తెలిసిన కథలు చెప్పండి.

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ. పదజాలం పెంపొందించుకుందాం.

ఆరగించుట = తినుట; ఆలకించుట = వినుట; కూన = పిల్ల; నీకడకు = నీ వద్దకు; సొత్తు = ధనం.

### ఆ. చర్చించండి-రాయండి.

1. ఆవులమందలు అడవిలో చేస్తున్న పని.
2. ఆవు ఇంటికి వెళ్లి చేసినపని.
3. పులి ఆశ్చర్యపోయింది.
4. పులి ఆవును పట్టుకున్నవైనం.
5. ఆవు పులిని వేడుకున్న విధం.
6. తన వద్దకు వచ్చిన ఆవును పులి వదలివేసిన కారణం.

## III. కృత్యం:

**పాఠ్యభాగంలోని కింది గేయచరణాలను చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

### అ. కుండలీకరణంలో ఇవ్వబడిన సరైన పదాలతో ఖాళీలు పూరించి రాయండి.

(వదలీ, పులిరాజా, దయ, ఓరాజా, వచ్చెదను)

1. ఆగుము ఆగుము __________
2. చూపుము నీ __________ కాదనకు.
3. చేపి __________ నీ కడకు.
4. పాలను __________ నా కూనా




పాఠ్యభాగంలోని : "ఆవును పట్టీ ఒక పులి ...... నీదయ కాదనకు" - వరకు

ఆ. పద్యం లోని ప్రాస పదాలు ఏరిరాయండి.

1. ______ 2. ______
3. ______ 4. ______

ఇ. స్వీయస్పందన.

ఆవు తన కూన డీలా పడుతున్నదని చెప్పిన విషయాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

## IV. భాషావగాహన:

అ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగానికి చెందినవో రాయండి.

1. పచ్చని పచ్చికల మేసెడి మందలు ______
2. చల్లగ వచ్చెను ఆవిదే ______
3. ఆవు ఇంటికి పోయింది ______
4. ఆవును చూసిన ఆ పులి ఆశ్చర్యంతో ఇట్లంది. ______ ______

ఆ. కింది పదాలను పట్టికలో అడిగిన విధంగా పూరించండి.

(ఆవిదే, తల్లిదే, కాదనకు, తిరిగొచ్చింది, ఇట్లంది)

| పదం | పదవిభజన |
|---|---|
| 1. ఆవిదే | ఆవు + ఇదే |
| 2. | |
| 3. | |
| 4. | |
| 5. | |

ఇ. సొంత వాక్యాలు రాయండి.

1. ఆరగించుట, 2. ఆలకించు 3. మంద 4. ఆశ్చర్యపోవు, 5. పొత్తు

ఈ. కింది సామెతలను ఎలాంటి సమయాల్లో ఉపయోగిస్తారో జతపరచండి.

1. అందని ద్రాక్ష పుల్లన ఎ. అతిగా ఆశించినచో దుఃఖము కలుగుతుందని తెలుపుట
2. కష్టేఫలి బి. చేసిన ప్రయత్నం విఫలమైతే
3. దురాశ దుఃఖాన్ని కలుగజేస్తుంది సి. కష్టించి పని చేస్తేగాని ఫలితం లభించదని

## V. సృజనాత్మకత

ఆవు-పులికథను నాటకరూపంలో రాసి, తరగతి గదిలో ప్రదర్శించండి.

(కొన్ని ఆవులు పచ్చిక మేస్తూ ఉంటాయి. ఇంతలో పులి అక్కడకు వచ్చి ఆవును పట్టబోయింది)

ఆవు : (దీనంగా) ఓ పులి రాజా! పులి రాజా! ఆగు ఒక్కసారి నా మాట విను.

పులి : ..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

**భాష-సౌందర్యం:-**

గోల్కొండను ఇబ్రహీం కుతుబ్‌షాహీ పాలించాడు. ఇతనిని మన తెలుగు కవులు మల్కిభరాముడని పిలిచారు.

ఒకసారి ఆయన **'ఆకు-ఈక-మీకు -మాకు'** అనే పదాలతో పద్యాన్ని పూరించమని కోరారు. అప్పుడొక కవి కింది పద్యాన్ని చెప్పాడు.

**ఆకుంటే వృక్షంబగు**
**ఈకుంటే హీనుడగును హీనాత్ముండౌ**
**మీకుంటే మాకియ్యుడు**
**మాకుంటే మేము రాము మల్కిభరామా!**

**ఆహా!!!**
**ఎంత బాగా**
**పూరించారుగదా!!!**

**దీని అర్థం :-**


ఓ మల్కిభ రామా!
ఆకులు గలది వృక్షము
ఇవ్వని వాడు హీనుడు
మీకున్నచో మాకు ఇవ్వండి.
మాకు ఉంటే మేము మిమ్మల్ని అడగటానికి రాము.

**ఈ గేయకథలోని పాత్రల గుణగణాలు పట్టికలో రాయండి.**

శాంతగుణం | సహకరించుట | సత్యవాక్పరిపాలన | అర్థించుట | దయాగుణం

| ఆవు | పులి |
| --- | --- |
| | |
| | |
| | |

**గ్రంథాలయ సమయం:**




- జట్లుగా ఏర్పడి గ్రంథాలయంలోని **నసీరుద్దీన్ కథలు, పరమానందయ్య శిష్యుల కథలు, పంచతంత్ర కథలు** మొదలగువానిని చదివి, మీకు నచ్చిన కథలను సొంత వాక్యాలలో రాసి, మీ పేర్లతో తరగతి ఆల్బం తయారు చెయ్యండి.
- వివిధ పత్రికలలోని కథలు సేకరించి చదవండి.



# 5. సంక్రాంతి

**పాఠంలోకి ప్రవేశించేముందు:**





- మన భారతదేశం అనేక సంస్కృతులకు పుట్టినిల్లు. అందులో పండుగలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.
- పండుగలు జరుపుకోవడానికి గల కారణాలేవి? ప్రక్కన ఇచ్చిన ఆకృతిలో పూరించండి.
- సంక్రాంతిని 'పెద్దపండుగ' అని ఎందుకంటారు-చర్చించండి.
- మహారాష్ట్రలో సంక్రాంతిని ఎలా జరుపుకుంటారు?

1. ఆరువదంచుల కాలచక్రము
తిరుగుచున్నది పరుసతప్పక
వాన కురియును పంట పండును
లోకవృత్తము నడువగా.

2. బూజు దులిపిన పూరి యిండ్లును
వెల్ల వేసిన వీథి గోడలు
అలికి ముగ్గుల నిడిన యరుగులు
అందగించెను పల్లెలన్

3. తెల్లవాఱగ మేలుకొలుపులు
పాడుచును హరిదాసు లాడగ
గొంతులెత్తు శకుంతములు ఆ
నందముగ నుతి కలుపుచున్

4. మంచి గుమ్మడి పూలపళ్ళెము
లెత్తు పూజకు ప్రొద్దుపొడుపులు
రేయి చుక్కలరీతి గన్నది
దోసపూవుల పిందెలన్



5. నవ్యధాన్య సువాసనలతో
పాలు నిండిన భాండములతో
ఇండ్లు సిరి ముంగిండ్లయిన ఈ
వచ్చె పండుగ సందెలన్

6. క్రొత్తబియ్యము క్రొత్త బెల్లము
ముఱ్ఱుపాలను పోసి కలపీ
కేరుచును పొంగింత మీ దిన
పుణ్యకాలోదయములన్

## పరమాన్నం వండుదాం పందారం చేద్దాం

- పాలు – నీరు కలిపి ఎసరు పెట్టాలి.
- ఎసట్లో, కడిగిన కొత్త బియ్యం వెయ్యాలి.
- ఉడికాక బెల్లం తురిమి, వేసి ఉడికించాలి.
- నేతిలో వేపిన జీడిపప్పు ద్రాక్ష వేసి కలపాలి.
- యాలకుల పొడి కలపాలి.



### I. వినండి–సంభాషించండి.

1. సంక్రాంతి పండుగ ఏ నెలలో వస్తుంది?
2. సంక్రాంతి పండుగ ఎందుకు జరుపుకుంటారు?
3. ఇండ్లను మీరెలా శుభ్రపరుచుకుంటారు?

### II. చదవండి–ఆలోచించండి–రాయండి.

### అ. పదజాలం పెంపొందించుకుందాం.

వెల్లవేయుట = సున్నము వేయుట; మేలు కొలుపు = నిద్రలేపు; రేయి = రాత్రి; రీతి = విధము; నవ్య = కొత్తనైన; భాండము = పాత్ర; సిరి = లక్ష్మి/సంపద; ముఱ్ఱు పాలు = జున్ను పాలు; కేరుచు = ఉత్సాహంతో అరచుచూ, కేరింతలు వేస్తు.

### ఆ. భావాలు నేర్చుకుందాం.

1. అరువది సంవత్సరములు అనెడు చక్రము క్రమము తప్పక తిరుగుచున్నది. జనజీవనమునకై వానలు కురియుచున్నవి. పంటలు పండుచున్నవి.
2. పల్లెలన్నియు బూజు దులిపిన పూరి ఇండ్లతో, కొత్తగా సున్నము కొట్టిన వీధి గోడలతో, అలికి ముగ్గులు పెట్టిన అరుగులతో అందంగా నున్నవి.
3. తెల్లవారుచుండగానే హరిదాసులు పాటలకు తగిన విధంగా నృత్యము చేయుచు జనులను మేలు కొలుపుచున్నారు. పక్షులును ఆనందంగా వారి పాటలతో శ్రుతి కలుపుచున్నవి.
4. పూజకై గుమ్మడి పూలను పళ్ళెములలో నింపిరి. పిందెలతో కూడిన దోసపూలు ఆకాశమునందలి నక్షత్రాలవలె ప్రకాశించుచున్నవి.
5. సంక్రాంతి సమయాన క్రొత్త ధాన్యము ఇంటికి వచ్చును. ఇల్లంతయు వాటి సువాసనలతో నిండును. పాయసమునకై పాలతో కుండలను నింపెదరు. ఈ విధంగా సంపద అనెడు ముంగిళ్ళతో ఇండ్లన్నియు నిండియున్నవి.
6. మకర సంక్రాంతి పుణ్యదినమున క్రొత్త బియ్యం, క్రొత్త బెల్లం, జున్నుపాలను పోసి పొంగించి ఉత్సాహంతో పాయసంను చేద్దాం.

ఇ. చర్చించండి–రాయండి.

1. పల్లెలు ఈ విధంగా నున్నవి.
2. వీటివలన ఇండ్లు సిరి ముంగిళ్ళయినవి.
3. సంక్రాంతి నాడు పాయసమును దీనితో తయారు చేయుదురు.
4. హరిదాసులు చేస్తున్నవని.
5. సంక్రాంతి సమయాన ఉన్న ప్రకృతి వర్ణన.
6. సంక్రాంతి సంబరాన్ని వర్ణించండి.
7. సంక్రాంతి పల్లెలలో జరుపుకొను విధానం.


**III. కృత్యం:**

**పాఠ్యభాగంలోని కింది పద్యాలను చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

అ. కింది పద్యపాదాలను జతచేయండి.

| | 'క' వర్గం | 'చ' వర్గం |
|---|---|---|
| 1. | అరుపదంచుల | వీథిగోడలు |
| 2. | వానకురియును | నిండిన యరుగులు |
| 3. | వెల్లవేసిన | కాలచక్రము |
| 4. | అలికి ముగ్గుల | పంట పండును |

పాఠ్యభాగంలోని 1వ, 2వ, 3వ పద్యాలు




ఆ. కింది పదాలను సొంతవాక్యాల్లో రాయండి.

1. అందగించు 2. మేలుకొలుపు

ఇ. స్వీయస్పందన

హరిదాసుల అలంకరణ గురించి మీ సొంత మాటల్లో రాయండి.

**IV. భాషావగాహన**

అ. గీతగీసిన పదాలు ఏభాషాభాగాలో జతపరచండి.

1. కాలచక్రము <u>తిరుగుచున్నది</u> [ ] అ) నామవాచకం
2. <u>మంచి</u> గుమ్మడి [ ] ఆ) అవ్యయం
3. పూరి <u>ఇండ్లు</u> [ ] ఇ) క్రియ

ఈ) విశేషణం

ఆ. గీతగీసిన ప్రత్యయాలు ఏ విభక్తులో రాయండి.

1. పూలు పళ్ళెము లెత్తు పూజ<u>కు</u> [ ]
2. నవ్యధన్య సువాసనల<u>తో</u> [ ]
3. ముబ్బు పాల<u>ను</u> పోసి గలిపి [ ]


**V. సృజనాత్మకత:**

అ. సంక్రాంతి పండుగ విశేషాలు.


| | | |
|---|---|---|
| [ ] | | రంగవల్లులు |
| | సంక్రాంతి | |
| [ ] | | [ ] |

ఆ. ఇచ్చిన ఆధారాలతో గడినుడిని పూరించండి.

1. పూజకై పళ్ళెంలో నింపిన పూలు (5)
2. పండుగ రోజు పాటలు పాడి నృత్యాలు చేసేవారు (5)
3. ఆకాశంలో నక్షత్రాల వలె ప్రకాశించేవి (4)
4. పాయసంలో ఉపయోగించేపాలు (4)
5. పాయసానికి పాలతో నింపేది (3)
6. జనజీవనానికి కురిసేవి (3)
7. అరుగులకు అందాన్నిచ్చేవి (3)




ఇ. ఇచ్చిన ఆధారాలతో గడినుడిని పండుగ పేర్లతో పూరించి ఆయా పండుగల గురించి ఐదేసి వాక్యాలు రాయండి.



1. రంగుల పండుగ
2. తెలుగు సంవత్సరాది
3. డిసెంబర్ 25న జరుపుకొనే పండుగ
4. సేమ్యా పాయసాన్ని చేసుకుంటారు
5. అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని తెలిపేది.

ఈ. సంక్రాంతిని గురించి గేయం రాయండి.

ముగ్గుల పండుగ రంగుల పండుగ
హరిదాసులు వచ్చే పండుగ
____________________
____________________
____________________

విశేషాంశాలు:

| **ఋతువులు** | **తెలుగు నెలలు** | **ఋతుధర్మము** |
|---|---|---|
| వసంతఋతువు | చైత్ర, వైశాఖములు | చెట్లు చిగిర్చి పూలు పూయును. |
| గ్రీష్మ ఋతువు | జ్యేష్ఠ, ఆషాఢ మాసాలు | ఎండలు మెండుగ కాయును. |
| వర్ష ఋతువు | శ్రావణ, భాద్రపదములు | వర్షాలు కురియును. |
| శరదృతువు | ఆశ్వయుజ, కార్తీకములు | మెండుగ వెన్నెల కాయును. |
| హేమంతఋతువు | మార్గశిర, పుష్య మాసములు | చల్లని మంచు కురియును. |
| శిశిర ఋతువు | మాఘ, ఫాల్గుణ మాసములు | చెట్లు ఆకులు రాల్చును. |

**అవగాహన చేసుకుందాం – తెలుగులోకి అనువాదం చేద్దాం.**

- Green gifts are unique and less expensive ____________________
- For example:- Decorated potted plants ____________________
- They give lot of satisfaction ____________________

  Decorated cloth bags or papper Bags. ____________________

**ఉపాధ్యాయులకు సూచన:** విద్యార్థులు తమ ఇళ్ళలో వివిధ పండుగలను జరుపుకునే విధానాన్ని చర్చింపచేయండి.

# 6. హితోక్తులు

**పాఠంలోకి ప్రవేశించేముందు:**


- ''పొగడ్తలకు పొంగరాదు – తెగడ్తలకు కుంగరాదు'' – అను లోకోక్తికి అర్థం ఏమిటి? చర్చించండి.
- ''సమయం మీ మాట వింటే?....... మీరేం చేస్తారు?'' – ఊహించి చెప్పండి.

ఇప్పుడు లక్ష్మీనారాయణ గురువు గారు మన హితంకోరి ఏమి చెబుతున్నారో చూద్దామా!

**1.** పొంగరు జయమును బొందిన,
కుంగ రపజయమ్ము చేత గుణవంతు లిలన్,
లొంగరు పనిసాధించక,
సంగటి దుర్జనులతోడసలుపరు ఛాత్రా!



**3.** మనమున దృఢ సంకల్పము,
వెను దిరగని విమల యాత్మ విశ్వాసంబున్,
అనిశము కార్యాసక్తియు
నొసరిన వారలకు ఫలితముండును ఛాత్రా!



**5.** పాటించుము క్రమశిక్షణ
చోటివ్వక ననియమములకు సుంతైన సుమీ
దీటగు గుణ సంపదలకు
బాటది, సంస్కారమునకు భద్రము ఛాత్రా!



**2.** జంకక దృఢ చిత్తముతో
సంకటముల కెదురు నిలువ సహనము తోడన్,
సంకల్పము సిద్ధించును,
సంకోచంబున్న విడువు సరగున ఛాత్రా!



**4.** కాలమ్మాగదు నీకై
చాలా విలువైనదదియు సాగుము వడిగా
జాలము చేసిన జీవన
కాలము నిష్ఫలము జెందు గనుమా ఛాత్రా!



## I. వినండి-సంభాషించండి.

1. మీరు చదివిన కొన్ని శతకాల పేర్లు చెప్పండి.
2. శతకం అంటే ఏమిటి?
3. హితము అంటే ఏమిటి?

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ. పదజాలం పెంపొందించుకుందాం- భావాలు నేర్చుకుందాం.

1. పొంగరు = ఆనందింపరు; ఇల = భూమి; కుంగరు = విచారింపరు; సంగటి = స్నేహము; దుర్జనులు = చెడ్డవారు; ఛాత్రులు = విద్యార్థులు

   **భావం:** మంచి గుణాలు కలవారు తమకు జయం లభించినపుడు అమితంగా ఆనందింపరు. అపజయం కలిగినపుడు విచారింపరు. తాము తలపెట్టిన కార్యం పూర్తి అగువరకు వదిలిపెట్టరు. చెడ్డవారితో స్నేహం చేయరు.

2. జంకు = భయం; చిత్తము = మనసు; సంకటము = కష్టము; సంకల్పము = తలచిన కార్యము; సరగున = వెంటనే

   **భావం:** కష్టాలు ఎదురైనపుడు దృఢ చిత్తంతో ఏ మాత్రం భయపడక వాటిని ఎదుర్కొనవలెను. అట్లు చేసినచో తలచిన కార్యాలన్నీ తప్పక నెరవేరును. దీనిలో ఎట్టి అనుమానం తగదు.

3. విమల = స్వచ్ఛమైన; అనిశము = ఎల్లప్పుడు; ఆసక్తి = కోరిక.

   **భావం:** మనస్సులో దృఢనిశ్చయము కలిగి వుండవలెను. చేయుచున్న పని యందు ఆసక్తి కలిగి ఆత్మవిశ్వాసంతో వెనుకంజ వేయకుండా ప్రయత్నించువారికి ఫలితం లభించును.

4. వడి = వేగం; జాలము = ఆలస్యం, నిష్ఫలము = వ్యర్థం.

   **భావం:** కాలం చాలా విలువైనది. ఎవరి కోసమూ ఆగదు. కనుక కాలంతో సమానంగా వేగంగా పనులు చేసుకొనవలెను. లేనిచో జీవితమే వ్యర్థమగును.

5. అనియమము = నియమము కానిది, సుంత = కొంచెము; దీటు = సాటిలేని;

   **భావం:** నియమం తప్పక క్రమశిక్షణ పాటించుము. సాటిలేని గుణసంపదకు చక్కని సంస్కారానికి అదియే బాట అగును.

### ఆ. చర్చించండి-రాయండి.

1. కష్టం ఎదురైన చేయవలసినది.
2. చాలా విలువైనది.
3. సంస్కారానికి బాట.
4. గుణవంతుల లక్షణం
5. కార్య సాఫల్యం సిద్ధించాలంటే చేయవలసినది.
6. సకాలంలో పనులు చేయనిచో కలుగు ఫలితం.

## III. కృత్యం:

**పాఠ్యభాగంలోని కింది పద్యాలను చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

### అ. సరైన పర్యాయాన్ని ఎన్నుకోండి.

1. సంకటముల కెదురు నిలువ ____________ తోడన్.

   సహనం | అసహనం

2. జయమును పొందిన ____________


   కుంగరు | పొంగరు

3. ____________ దుర్జనులతోడనలుపరు

   అంగడి | సంగడి

4. సంకోచంబున్న ____________

   విడువు | జడువు



**ఆ. కింది పదాలను తగిన అర్థాలతో జతపరచండి.**

| | |
|---|---|
| 1. సంగటి | అ) భూమి |
| 2. ఇల | ఆ) భయము |
| 3. చిత్తము | ఇ) స్నేహము |
| 4. జంకు | ఈ) మనస్సు |

పద్యాలు: పాఠ్యభాగంలోని ఒకటవ, రెండవ పద్యాలు.

**ఇ. స్వీయస్పందన**

గుణవంతుల స్వభావాన్ని మీ సొంత మాటల్లో వ్యక్తీకరించండి.

- **చేసేపనికి ఫలితం లభించాలంటే ఏమేమికావాలి. ఏ వేవిచేయాలో ఆకృతిలో పూరించండి.**

పని

వెనుకంజవేయకుండుట

- **క్రమ శిక్షణద్వారా ఇవి అలవడతాయి.**

## IV. భాషావగాహన

**అ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగానికి చెందినవో రాయండి.**

1. కాలమ్మాగదు నీకై చాలా
2. విలువైన దదియు సాగుము వడిగా

**ఆ. వ్యతిరేకపదాలు**

1) జయము X ______ 2) దుర్జనులు X ______ 3) సహనము X ______
4) విశ్వాసము X ______ 5) నిష్ఫలము X ______ 6) సంకోచం X ______


**ఇ. వచనము మార్చి రాయండి.**

1) గుణవంతుడు = ______ 2) సంకటము = ______
3) కార్యము = ______ 4) ఛాత్రుడు = ______

**ఈ. విభక్తులను గుర్తించండి.**

1. పొంగరు జయము ను పొందిన
2. సంగటి దుర్జనుల తోడ సలుపరు.
3. పాటించుము క్రమశిక్షణ
4. గుణ సంపదలకుధీటగు బాటది.

గ్రంథాలయ సమయం:



- వివిధ శతకపద్యాలను సేకరించి చదవండి
- వాటికి తగిన లైన్ డ్రాయింగ్ గీయండి.

**భాషాసౌందర్యం:**

**సభ్యవాక్కు**

ఇతరులను నొప్పించే, ఇబ్బంది కలిగించే మాటలకు బదులుగా ఉపయోగించే సౌమ్యమైన సంస్కారవంతమైన పదాలను మాటలను **'సభ్యవాక్కు'**అంటారు. దీనిని ఇంగ్లీషులో Euphemisms అంటారు.

**ఉదా:** 1. 'చనిపోయాడు' అనడానికి బదులు
స్వర్గస్థులయ్యారు, దివంగతులయ్యారు, కీర్తిశేషులయ్యారు.


2. 'పాతది' అనడానికి బదులుగా 'వాడిన/ఉపయోగించిన' అని అంటాం.
ఉదా. వాడిన కారు (Used Car)

అలాగే ఇంట్లోగానీ, సమాజంలో గానీ ఇతరులకు ఇబ్బంది, చిరాకు కలగకుండా మెలగడాన్ని కూడా సంస్కారం అంటారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకుంటున్న ఈ రోజుల్లో దానికి సంబంధించి కూడా సభ్యత పాటించవలసి యున్నది.

ఉదా: ఇతరులు పాస్‌వర్డ్‌లు వేయునపుడు చూడరాదు. వారి అనుమతి లేనిదే వారి కంప్యూటర్లు, ఫోన్లలో వ్యక్తిగత విషయాలు చదువుట/చూచుట చేయరాదు.

- ఇలాంటివెప్పుడూ చేయవద్దు.
1. గోళ్ళు కొరకడం.
2. తల గోకడం.
3. ముక్కులో వేలు పెట్టు కోవడం.

- **కవితలు అల్లుదామా!**




ఆహా! మామిడి పండు
రకాలనేక ముండు
తింటే తియ్యగ నుండు
పండ్లకే రారాజీ పండు



# 1. అమ్మభాష

గద్యభాగం

**పాఠంలోకి ప్రవేశించేముందు:**

**'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి'**

అంటే జన్మనిచ్చినతల్లి, జన్మించిన భూమి స్వర్గం కన్నా మిన్న. అట్టిదే మాతృభాష కూడా! దీని గౌరవార్థంగా ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము.

ఇప్పుడు పెండెం జగదీశ్వర్‌గారు ప్రాణుల ద్వారా మాతృభాష ప్రాముఖ్యతను ఎంత సరదాగా చెప్పారో చదువుదామా!

---

ఓరోజు పొద్దున్నే మహామంత్రి నక్కగారికి ఓ ఆలోచన వచ్చింది. తనకొచ్చిన ఆ ఆలోచన బ్రహ్మాండమైనదిగా భావించి, వెంటనే దాని గురించి మృగరాజుకు చెప్పాలని పరుగు పరుగున బయలుదేరింది.

అప్పుడే నిద్రలేచిన సింహం నక్కను చూసి "ఏం మంత్రిగారూ! పొద్దున్నే విచ్చేశారు ఏంటి విశేషం?" అనడిగింది చిరునవ్వుతో. అందుకు నక్క "ప్రభూ! ప్రస్తుతం ఆంగ్లభాష ప్రపంచమంతా వ్యాపించి పోయింది. ఎక్కడికెళ్ళాలన్నా, ఏం చేయాలన్నా ఆ భాష అవసరమవుతుంది. ప్రపంచాన్ని బాగా అర్థం చేసుకోవాలంటే ఆంగ్లం తప్పనిసరి! మనం మాత్రం ఇంకా తెలుగు భాషతోనే రోజులు వెళ్ళదీస్తున్నాం. ఇలాగైతే మనం బావిలో కప్పలుగా మిగిలిపోవడం ఖాయం. అంచేత మన జంతువులన్నింటికి ఆంగ్లం నేర్పిద్దాం!" అని చెప్పింది ఉత్సాహంగా.

సింహానికి ఈ ఆలోచన కొత్తగా అనిపించింది. ఆసక్తిని కలిగించింది. నక్కను అభినందించింది. "వెంటనే కార్యాచరణను ప్రారంభించు!" అంటూ అనుమతినిచ్చింది.

నక్క జంతువులన్నింటిని సమావేశపరచి విషయమంతా వివరించింది. వాటిని సమూహాలుగా విభజించింది. ఆంగ్ల మేధావి తోడేలును రప్పించి దానిచేత నెలరోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించింది. "ఇక మీదట ప్రతి ఒక్కరూ ఆంగ్లంలోనే మాట్లాడాలి. ఒక తెలుగు మాట కూడా వినబడకూడదు. ఒకవేళ ఎవరైనా తెలుగులో మాట్లాడితే శిక్షకు గురి కావలసివస్తుంది. ఇది మా చట్టం దీన్ని కఠినంగా అమలుపరుస్తాం!"" అని హెచ్చరించింది నక్క.

అప్పట్నుంచి జంతువులన్నీ మారు మాట్లాడకుండా ఆంగ్లంలోనే సంభాషించుకోవడం మొదలు పెట్టాయి. నక్క రహస్యంగా అడవంతా తిరుగుతూ జంతువుల్ని గమనించసాగింది.

ఓరోజు నక్క ఏనుగు, జింక, కుందేలును తక్షణమే రాజుగారి ముందు హాజరు కావలసిందిగా ఆదేశించింది. ఎందుకో అర్థంకాక అవి మూడు భయం భయంగా సింహం వద్దకు వచ్చి నిలబడ్డాయి.

అప్పుడు నక్క "ప్రభూ! ఈ జంతువులు నియమాన్ని ఉల్లంఘించాయి. తమరు వీటికి తగిన శిక్ష విధించాలి" అంది వాటి వైపు కోపంగా చూస్తూ.

అందుకు సింహం "ఇంతకూ ఇవి చేసిన తప్పేమిటి?" అని ప్రశ్నించింది చూపుల్ని జంతువుల మీది నుంచి నక్క మీదికి మళ్ళిస్తూ.

"ఈ ఏనుగు మొన్న వాగులో నీళ్ళు తాగడానికి వెళ్ళి జారి పడింది. ఆ సమయంలో 'ఓ మై గాడ్!' అనకుండా 'అయ్యబాబోయ్!' అంది. నిన్న జింక చిరుతపులి వెంబడిస్తుంటే 'ప్లీజ్ సేవ్ మీ!' అనకుండా 'రక్షించండి... రక్షించండి!' అని అరిచింది. అలాగే ఆ కుందేలేమో ఉదయం పూట సూర్యోదయాన్ని చూస్తూ 'వాట్ ఎ బ్యూటీఫుల్ సీనరీ!' అనకుండా 'అబ్బ! ఎంత అందమైన దృశ్యమో!' అంది. మన చట్టాన్ని అతిక్రమించిన వీటిని కఠినంగా శిక్షించాలి" అంది నక్క దర్పాన్ని ప్రదర్శిస్తూ.

సింహం ఏదో మాట్లాడబోయేంతలో ఏనుగు వేగంగా ముందుకు వచ్చి పిచ్చికోపంతో నక్కను తొండంతో గిరగిరా

తిప్పి బలంగా నేలకేసి కొట్టింది. దాంతో నక్క అదిరిపడి "వామ్మో! చచ్చాన్రా దేవుడా!" అంటూ గావుకేక పెట్టింది.

అది చూసిన సింహం "ఏయ్ ఏంటిది? నువ్వేం చేశావో తెలుసా! ఎంత ధైర్యం నీకు?" అంది కళ్ళెర్రజేస్తూ.

అందుకు ఏనుగు "ఇలా చేయవలసి వచ్చినందుకు ప్రభువులు మన్నించాలి. తెలుగు మన అమ్మభాష. అది మన నరనరాల్లో జీర్ణించుకుపోయింది. ఇతరత్రా ఎన్ని భాషలు నేర్చుకున్నా ఆనందంలోను, బాధలోనూ అప్రయత్నంగా వ్యక్తమయ్యేది అమ్మభాషే! ఇది సహజ సిద్ధం కాదని ఇప్పటికి కూడా మీరు భావిస్తే మాతోపాటు మంత్రిగారిని కూడా శిక్షించాలి" అంటూ వినయంగా నిలబడింది.

ఓ వైపు ఒళ్ళు హూనమై, మరోవైపు సిగ్గుతో చితికిపోయి తలెత్తి చూడలేకపోయింది నక్క.

సింహం కొన్ని క్షణాలు ఆలోచించి "ఈ చట్టాన్ని రద్దు చేస్తున్నాను. అంతేగాక నిత్య జీవితంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అమ్మభాషలోనే మాట్లాడాలనే కొత్త చట్టాన్ని ప్రవేశపెడుతున్నాను. ఆంగ్లం ఒక్కటే కాదు, ఇంకెన్ని భాషలైనా నేర్చుకోవచ్చు. అమ్మభాషను మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు" అంది జంతువుల వైపు ప్రసన్నంగా చూస్తూ.

---

## I. వినండి–సంభాషించండి:

1. మన జాతీయభాష ఏది?
2. అంతర్జాతీయ భాష ఏది?
3. మాతృభాష వలన కలిగే లాభాలను గూర్చి చెప్పండి.

## II. చదవండి–ఆలోచించండి–రాయండి.

### అ. పదజాలాన్ని పెంపొందించుకుందాం.

ఆంగ్లం = ఇంగ్లీషు; ఖాయం = నిశ్చయం; ఆసక్తి = ఇష్టము; అభినందించుట = ప్రశంసించుట; మేధావి = బుద్ధిమంతుడు; ఆదేశించుట = ఆజ్ఞాపించుట; దర్పము = పొగరు; హూనము = నలిగిపోవు; మన్నించుట = క్షమించుట; నిర్లక్ష్యం = పట్టించుకోకపోవడం; ఉల్లంఘించుట = అతిక్రమించుట.

### ఆ. చర్చించండి–రాయండి.

1. మహామంత్రి నక్క తన ఆలోచనను వీరికి చెప్పింది.
2. నక్క తన ఆలోచనను సింహానికి చెప్పిన విధం.
3. నక్క జంతువులన్నింటిని సమావేశపరచి వివరించిన విధం.
4. నక్క పెట్టిన గావుకేక.
5. ఏనుగు సింహంతో విన్నవించుకొన్న విషయం.
6. సింహం జంతువులవైపు ప్రసన్నంగా చూస్తూ పలికిన సంగతి.

**కథను – సంభాషణగా మార్చుట :**

- మరలా ఓసారి కథపై దృష్టిసారించండి.
- మీ జోడీదారుతో చర్చించి కథను చిన్న చిన్న వాక్యాలలో సంభాషణగా మార్చండి.
- భూత, భవిష్యత్, వర్తమాన కాలాలలో ఏకాలంలో చెప్పాలో నిర్ణయించుకోండి.
- ఆ ప్రకారం క్రియాపదాలు వాడండి.

అనుప్రియ :

యూసఫ్ :

అనుప్రియ :

### ఇ. కింది వాక్యాలను ఎవరు, ఎవరితో అనిరి:

1. "ప్రపంచాన్ని బాగా అర్థంచేసుకోవాలంటే ఆంగ్లం తప్పనిసరి" ____________
2. "వెంటనే కార్యాచరణను ప్రారంభించు" ____________
3. "ఇక మీదట ప్రతి ఒక్కరూ ఆంగ్లంలోనే మాట్లాడాలి" ____________
4. "ఇలా చేయవలసి వచ్చినందుకు ప్రభువులు మన్నించాలి" ____________

**III. కృత్యం:**




**పాఠ్యభాగంలోని కింది పరిచ్ఛేదాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

**అ. కింది వాక్యాలు తప్పా? ఒప్పా? రాయండి.**

1. సింహానికి ఈ ఆలోచన పాతగా అనిపించింది (          )
2. నక్క తన ఆలోచనను సింహానికి చెప్పాలని పరుగు పరుగున బయలుదేరింది. (          )
3. ప్రపంచాన్ని బాగా అర్థం చేసుకోవాలంటే ఆంగ్లం తప్పనిసరి. (          )
4. మన జంతువులన్నింటికి తెలుగు నేర్పిద్దాం. (          )

పుటసంఖ్య 28లో "ఒరోజు ప్రొద్దున్నే.... వెంటనే కార్యాచరణను ప్రారంభించు! అంటూ అనుమతి నిచ్చింది" వరకు.

**ఇ. కింది పదాలకు వ్యతిరేకపదాలు రాయండి:**

1) ఉత్సాహం X ______ 2) ఆసక్తి X ______ 3) ఆలోచన X ______
4) అవసరం X ______

**ఉ. స్వీయస్పందన :** ఆంగ్లభాష ఆవశ్యకతను గూర్చి అభిప్రాయాన్ని రాయండి.

**IV. భాషావగాహన:**

**అ. కింది వాక్యంలోని గీతగీయబడిన పదాలు ఏ భాషాభాగములకు చెందినవో రాయండి.**

సింహానికి ఈ ఆలోచన కొత్తగా అనిపించింది

సింహం = ______ కొత్తగా = ______ అనిపించింది = ______

**ఆ. కింది వాక్యంలోని గుర్తింపబడిన పదాలు ఏ వాక్యాంగములకు చెందినవో రాయండి.**

ఏనుగు నక్కను తొండంతో గిరిగిరా తిప్పికొట్టింది.

ఏనుగు = ______ నక్క = ______ తిప్పికొట్టింది = ______

**ఇ. కింది వాక్యాలు ఏ కాలములకు చెందినవో గుర్తించి రాయండి.**

1. ఈ చట్టాన్ని రద్దు చేస్తున్నాను. ______
2. సింహం నక్కను అభినందించింది ______
3. ఇకమీదట ప్రతి ఒక్కరూ ఆంగ్లంలోనే మాట్లాడాలి ______

**ఈ. కింది పదాలను సొంతవాక్యాల్లో ఉపయోగించి రాయండి:**

1. నిర్లక్ష్యం = ______
2. జీర్ణించుకుపోవుట = ______
3. మన్నించుట = ______
4. పరుగుపరుగున = ______
5. అములుపరచుట = ______

**V. సృజనాత్మకత:**

1. మాతృభాష ప్రాముఖ్యతను గూర్చి నీ మిత్రునితో చర్చించుము.
2. కింది పద్యము యొక్క భావమును తెలిసికొనుము

"విశ్వమంతట వెలసిన విమలభాష, తెలుగు వెలుగును విరజిమ్ము దివ్యభాష
మాతృభాషను ప్రేమతో మదిని నిలిపి, యెల్లవేళల భాషించు ముల్లమలర"

– గండూరి లక్ష్మీనారాయణ

**ఉపాధ్యాయులకు సూచన:** వ్యవహారిక భాషా ఉద్యమానికి పాటుపడిన గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి పంతులుగారు మొదలగువారిని గురించి పరిచయం చేయండి.

## లేఖననైపుణ్యాలు - కథాకథనం:



జరిగిన లేదా ఊహించిన సంఘటన గురించి ఎదుటివారిని ఆకట్టుకొనే విధంగా వర్ణించి రాయడాన్ని **కథాకథనం** అంటారు.

సూచనలు:

1. అంశాల ఆధారంగా రాసేకథ చదివేవారికి ఉత్సుకత కలిగే విధంగా ఉండాలి.
2. అంశాల క్రమంలోనే కథను రాయాలి.
3. కథకు శీర్షిక పెట్టాలి నీతి కూడా రాయాలి.

ఇప్పుడు అంశాల అధారంగా కథను ఎలా రాయాలో చూద్దామా!

### మాదిరి:

- **అంశాలు:**

| |
|---|
| అడవిలో కాలువ - వంతెన - రెండు మేకలు - రెండు వైపుల - మధ్య వరకు - ఎదురెదురుగా - దారిలేదు - ఆలోచన - ఒక మేక - కింద కూర్చుని - రెండవది - దానిపై నుండి - అవతలి వైపు చేరుట - నీతి. |

ఒక అడవిలో ఒక కాలువ వుంది. ఆ కాలువపై వంతెన కట్టబడింది. ఒక రోజు రెండు మేకలు రెండు వైపులనుండి కాలువను దాటడానికి వంతెన వద్దకు చేరాయి. ఎదురెదురుగా నడుస్తూ రెండు మధ్యవరకు వచ్చాయి. ప్రక్కనుండి వెళ్ళడానికి దారి లేదు. రెండింటికి ఒక ఆలోచన వచ్చింది. వంతెన మీద ఒక మేక కింద కూర్చుంది. రెండవ మేక దాని మీదుగా దాటింది. ఈ విధంగా రెండూ అవతలివైపుకు చేరుకున్నాయి.

**నీతి: పరస్పరం సహకరించుకోవాలి. పనులు సులువుగా చేసుకోవాలి.**

| అభ్యాసం |
|---|
| చెట్టు మీద కాకి - నోట్లో రొట్టెముక్క - చెట్టు కింద నక్క - రొట్టె ముక్క కాజెయ్యాలని - కాకి బావా - కమ్మగాపాడతావు - రొట్టె ముక్క కాకి కాళ్ళ కింద - పాటపాడి - తన ఆలోచన పారలేదని నక్క - ఎంత బాగా ఆడతావు - రొట్టెముక్క నోట్లో - నాట్యం చేసి - నక్క ఖంగుతిని - నీతి |

### భాషాభాగాలు

(9వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయురాలి సమక్షంలో భాషాభాగాలను పునశ్చరణ చేసుకుంటున్నారు.)

| | | |
|---|---|---|
| రమ | : | నామవాచకం, సర్వనామం, క్రియ, విశేషణం, అవ్యయం అనేవి భాషాభాగాలు. |
| రవి | : | నామవాచకం అంటే వస్తువులు, మనుష్యులు, జంతువులు, నదులు, కొండలు మొదలగు వాటి పేర్లు. |
| రహీమ్ | : | ఒకరోజు **నక్క**గారికి ప్రొద్దున్నే ఓ ఆలోచన వచ్చింది. ఈ వాక్యంలో **నక్క** 'నామవాచకం'. |
| కవిత | : | **దాని** ఆలోచన చెప్పటానికి మృగరాజు దగ్గరికి వెళ్ళింది. ఇప్పుడు మనం నక్కకు బదులుగా దాని అని ఉపయోగించాం. కాబట్టి **దాని** అనుపదం సర్వనామం. |
| పీటర్ | : | మన జంతువులన్నింటికి 'ఆంగ్లము' **చక్కగా** నేర్పిద్దాము. **'చక్కగా'** అనే పదం విశేషాన్ని తెలియ చేస్తుంది. కాబట్టి ఇది విశేషణం. |
| మేరి | : | సింహం దాని సలహా విని **సంతోషించింది. 'సంతోషించింది'** పదం పనిని తెలియ చేస్తున్నది. కాబట్టి ఇది క్రియ. |
| రాధ | : | **ఆహా!** మన నక్క ఎంతో మంచి సలహా ఇచ్చింది అని అభినందించింది. **ఆహా!** అనే పదం అవ్యయం. అవ్యయం అంటే లింగ, వచన, విభక్తులచే ఎట్టి మార్పును పొందనిది. |
| ఉపాధ్యాయురాలు | : | బాగానే గుర్తు పెట్టుకున్నారే! మీరొక విషయం గమనించారా. రాధ చెప్పిన. "ఆహా! మన నక్క ఎంత మంచి సలహా ఇచ్చింది" అని అభినందించింది. అనే వాక్యంలో భాషాభాగాలు అయిదు వచ్చాయి. అవేంటో మీరు కూడా విడివిడిగా రాయండి. |

ప్రాజెక్టు పని: మీ పాఠశాలలో **'తెలుగు భాషా దినోత్సవం'** జరుపుకోబోతున్నారు. విద్యార్థులందరు దానికొక ప్రణాళిక వేసుకొని పనులు పంచుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.

## భాష-సౌందర్యం

- కింది చిత్రాలలో మొక్క/చెట్టు-మట్టితో ఏమని అంటున్నదో చదవండి.



మొక్క

మట్టి



చెట్టు

మట్టి

**మొక్క-మట్టితో :** నీవు నా తల్లిని
నీలోనే నేను పుట్టాను
నీవల్లే నేను పెరిగాను.

**చెట్టు :** ఇప్పుడు నా వేళ్ళతో నిన్ను గట్టిగా పొదివి పట్టుకుంటాను. వరదలకు నీవు కొట్టుకొని పోకుండా కాపాడుతాను. అప్పుడే నేను కూడా పడిపోకుండా నిలబడగలను.
నీవు లేక నేను లేను! నీకుతోడై ఉంటాను!

ఇప్పుడు **తేనెపట్టు-తేనెటీగ** అలాగే **మొగ్గలు - పువ్వులు** ఏం మాట్లాడు కుంటున్నాయో ఊహించి రాయండి.





| | |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |





### భాషాకౌశల్యాలు (మౌఖికం) శ్రవణం



- ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాసిన ప్రశ్నలను విద్యార్థులు ముందుగా రాసుకోవలెను.
- ఉపాధ్యాయులు పరిచ్ఛేదమును బిగ్గరగా, స్పష్టముగా చదివి వినిపించవలెను.
- విద్యార్థులు శ్రద్ధగా, అవగాహనతో వినవలెను. ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులు రాసుకొనవలెను.
- ఉపాధ్యాయులు రెండవసారి పరిచ్ఛేదమును చదవవలెను.
- విద్యార్థులు సమాధానములు రాయుట పూర్తి చేయవలెను.

**లేఖనం :** కింది పరిచ్ఛేదం చదివి దిగువనీయబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

నక్క జంతువులన్నింటిని సమావేశపరచి విషయమంతా వివరించింది. వాటిని సమూహాలుగా విభజించింది. ఆంగ్లమేధావి తోడేలును రప్పించి దానిచేత నెలరోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించింది. "ఇక మీదట ప్రతి ఒక్కరూ ఆంగ్లంలోనే మాట్లాడాలి. ఒక తెలుగు మాట కూడా వినబడకూడదు. ఒకవేళ ఎవరైనా తెలుగులో మాట్లాడితే శిక్షకు గురికావలసివస్తుంది. ఇది మా చట్టం. దీన్ని కఠినంగా అమలు పరుస్తాం" అని హెచ్చరించింది నక్క. అప్పట్నుంచి జంతువులన్నీ మారు మాట్లాడకుండా ఆంగ్లంలోనే సంభాషించుకోవడం మొదలుపెట్టాయి. నక్క రహస్యంగా అడవంతా తిరుగుతూ జంతువుల్ని గమనించసాగింది.

**ప్రశ్నలు :**

1) ఆంగ్లమేధావి ఏమి నిర్వహించింది?

**జవాబు:** ____________________

2) నక్క జంతువులకు ఏమని హెచ్చరించింది?

**జవాబు:** ____________________




# 2. హరితయాత్రికుడు – దరిపల్లి

**పాఠంలోకి ప్రవేశించేముందు:**

మంచి పనులను చేస్తూ పోవాలేగాని ప్రతిఫలాన్ని ఆశిస్తూ చేయరాదు. ప్రతిఫలం దానంతట అదే వస్తుందనేది ఆర్యోక్తి.

మామిడి టెంక నాటిన ముదుసలి కథ మీరు వినియే ఉంటారు. ఒక వయోవృద్ధుడు మామిడి టెంకలు నాటుతుంటాడు. అటుగా వాహ్యాళికి వెళుతున్న రాజుగారు ఆ వింత చూసి నవ్వుతూ నీవు నాటిన విత్తు చెట్టై ఫలమిచ్చుదాక బ్రతికి ఉందువా? అని ప్రశ్నిస్తాడు. దానికి సమాధానంగా వృద్ధుడు ముందు ఎవరో నాటిన చెట్ల ఫలాలను నేను అనుభవించాను. నేడు నేను నాటుతున్నవి భావితరాల కొరకు అంటాడు. అందుకు సంతసించిన రాజు అతనికి కొన్ని బంగారు నాణెములు బహుకరిస్తాడు. వెంటనే ముదుసలి ''చూచితిరా! నాటిన విత్తు నాటీ నాటకముందే ఫలము నిచ్చినద' ని చమత్కరిస్తాడు.

ఇటువంటి వ్యక్తులు నాడే కాదు. నేడూ ఉన్నారని నిరూపించిన మహనీయుని గురించి తెలుసుకుందామా!




దరిపల్లి రామయ్యగారు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా రెడ్డిపల్లి గ్రామవాస్తవ్యులు. దరిపల్లి రామయ్య గారు అట్టతో చేసిన ఒక చక్రాన్ని కిరీటంలాగా ధరిస్తారు. అది అలంకారం కాదు. అదొక సందేశం లాంటి ఆదేశం. ఎందుకంటే దాని మీద 'వృక్షో రక్షతి రక్షితః' అని వ్రాసి వుంటుంది. ఆయన చెట్లు నాటుతూ, నాటమని ప్రజల మనస్సుల్లో నాటుకొనేలా చెబుతుంటారు, మొక్కలను ఉచితంగా పంచుతూ దాదాపు 75 యేళ్ళ వయస్సులో కూడా ఎనలేని కృషి చేస్తున్నారు. అందుకే ప్రజలు ఆయనను 'వన జీవి, చెట్ల రామయ్య' అని పిలుస్తున్నారు. రామయ్యగారు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణల కొరకు చెట్లు నాటడమే కాదు వాటిని బాధ్యతగా పెంచుతున్నారు. సంరక్షిస్తున్నారు.

చెట్లు నాటడం వెనుక ఆయనకు స్ఫూర్తి నిచ్చిన సంఘటనల గురించి అడిగినపుడు – అలాంటివి చాలా వున్నాయంటారు రామయ్యగారు. బాల్యంలో ఓసారి తల్లి నల్లని బీరగింజలను నాటగా పచ్చని మొక్కలు మొలవడం–పెరిగి అల్లుకొని తీగలకు పసుపు పూలు పూయడం–కాయలు కాసి వ్రేలాడటం ఎంతో ఆశ్చర్యంగా గమనించారట. తోటి పిల్లలు పోటీలుపడి అగ్గిపెట్టెలతో పొడుగు పొడుగు రైళ్ళు చేస్తుంటే రామయ్య పుల్లలనే నిశితంగా గమనించారట. వాటి కొనలు నల్లని గింజల్లా ఉండటం వలన వాటిని తీసుకువెళ్ళి మట్టిలో నాటారంట. తల్లి అగ్గిపెట్టెకై వెతికి రామయ్యా! అణా పెట్టికొన్న అగ్గిపెట్టెలోని పుల్లలు పారేసి పెట్టెతో ఆడావా? అని గద్దించిందట. రామయ్య తను చేసిన పనిని చెబితే నవ్వుకొని ఏవి నాటితే చెట్లు మొలుస్తాయో వివరించిందట.

ముత్తగూడెం బడిలో ఉపాధ్యాయుడు బోధించిన 'మొక్కలు – వాటి ఉపయోగాలు' పాఠం, బడిలోని తోటపని పీరియడ్, హెడ్ మాస్టర్ బి. మల్లేశం, ''ఇతరుల చెట్ల కాయలు కోయడం చీవాట్లు తినడం కన్నా, మీరే చెట్లు నాటి వాటి పండ్లు తినండి'' అని చెప్పిన మాటలు ఎంతో స్ఫూర్తి నిచ్చాయని తెలిపారు. అలాగే అశోకుడు, ప్రతాపరుద్రుడు బాటలకిరువైపులా చెట్లు నాటారని పాఠాల్లో చదువుకోవడం కూడా ఒక కారణమేనంట. అంతేగాక గురజాడ అప్పారావుగారు.

''స్వంత లాభం కొంత మానుకు
పొరుగువాడికి తోడుపడవోయి''
''దేశాభిమానం నాకుకద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయి,
పూని యేదైనాను నొకమేల్
కూర్చి జనులకు చూపవోయి'' – అని అంటే

'మొక్క నాటి చూపా! నాకు తెలిసినది అదే!' అంటూ సంతోషంగా నవ్వుతూ చెప్పారు. గ్రామంలో రకరకాల వ్యాధులకు మొక్కలు అనేక రకాలుగా ఉపయోగపడటం దాని ద్వారా చెట్ల ప్రాముఖ్యతను గుర్తించడం మరొక కారణం అంటారు. ఈ విధంగా జీవితంలో వివిధ దశల్లో స్ఫూర్తిని పొంది ఇనుమడించిన ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ఏ మొక్కను చూపినా ఆ మొక్క ఉపయోగాన్ని అలవోకగా చెప్పుతారు. వనరక్షణ మీద వెయ్యికిపైగా సూక్తులు కూర్చారంట. కుమారుల పెండ్లి కార్డులపై కూడా **'ప్రకృతి మాతా వనలక్ష్మి ఆశీస్సులతో'** అని ముద్రించారు.

మనమరాళ్ళకు 'హరిత, చందన, పుష్ప' అనే పేర్లు పెట్టుకున్నారు. ఎండిన మొక్క ఎక్కడ కనపడినా నీళ్ళు పోయకుండా వెనుతిరగరు. రామకోటి రాయడం కన్నా కోటి చెట్లను పెంచడం మిన్నగా భావిస్తారు.

అనేక దుష్టరాక్షసుల సంహారానికి ప్రతీకగా పండుగలు జరుపుకుంటారు. ప్రస్తుతం వికటాట్టహాసం చేస్తున్న కాలుష్య రాక్షసుణ్ణి సంహరించడానికి కత్తులు, ఆయుధాలు అవసరం లేదు. ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి ప్రేమగా పెంచితే చాలు. కాలుష్యభూతాలను తరిమికొట్టవచ్చు అంటూ పచ్చని పుడమి కోసం నిత్యం ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయత్నంలో భార్య జానమ్మ చేదోడువాదోడుగా నిలుస్తున్నది.

అడవినుంచి సేకరించిన గింజలను బస్తాలలో నిలువ చేసి తొలకరి వానలు కురియగానే వాటిని నాటి, పెంచి ఆ మొక్కలని అందరికి మొక్కాతిథ్యం పేరుతో శుభ కార్యాలకు బహుమతిగా ఇస్తుంటారు. పాఠశాలలు, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు ఒక్కటేమిటి కనిపించిన చోటల్లా సైకిలుపై తిరుగుతూ మొక్కలు నాటి భూమాత ఋణం తీర్చుకుంటున్నారు.

దీనిని గుర్తించిన

- జిల్లా అటవీశాఖ 'పర్యావరణ అవార్డును'
- అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్– గౌరవ డాక్టరేట్‌ను'
- భారత ప్రభుత్వం 2017లో పద్మశ్రీ పురస్కారాన్ని అందించారు.



ఈ సందర్భంగా అనేక పత్రికలు, ప్రసార మాధ్యమాలు ఇతనిని 'హరిత యాత్రికుడు', 'వనమాలి', 'గ్రీన్ వారియర్', గ్రీన్ క్రూసేడర్' అని అనేక విధాల కొనియాడాయి.

దీనికి ప్రతిస్పందన దరిపల్లి మాటలలో:

- ఈ అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది. అనేక మంది ప్రేరితులవుతారని నమ్ముతున్నాను.
- ఉద్యానవనంలో విహరించినంత ఆనందంగా ఉంది.
- ప్రభుత్వం నన్ను కాదు పర్యావరణ పరిరక్షణను గుర్తించారు.
- అందరూ నాలాగా మొక్కలు నాటుతారని, వనజీవులవుతారని నా ఆశ.
- చేసింది తక్కువ, చేయాల్సింది ఎక్కువని నేను భావిస్తున్నా.
- నేను నాటిన కోటిచెట్ల నీడలో రేపటి తరం సుఖంగా ఉండాలనేదే నా తపన.
- మొక్కలు నరికేవారేగాని నాటేవారు కనబడటం లేదు.

**''చెట్లను పెంచుటే ధ్యేయమురా ఇది**
**మానవ జాతికి రక్షణరా ఇది**
**నే చదివిన జీవిత పాఠమురా ఇది'' అంటారు**
**దరిపల్లి రామయ్య**

**రామయ్య గారి మొక్కవోని స్ఫూర్తితో–**

**మొక్కల్ని నాటుదాం!**
**మొక్కల్ని సాకుదాం!!**
**ముందుకు సాగుదాం!!!**

రోడ్ల వెంట ఆయన నాటిన నిద్ర గన్నేరు విత్తనాలు మహావృక్షాలుగా పెరిగాయి. ఇద్దరు మనుషులు చెట్టు కాండాన్ని బాహువులు చాచి పట్టుకున్నా చేతులు కలువవు.

చెట్టు లేని చోట విత్తనాలు చల్లి అవి మొలకెత్తితే ఆ విత్తనానికి పునర్జన్మ నిచ్చినట్లు నేను భావిస్తా!

– దరిపల్లి రామయ్య

రెండు కేజీల రామ తులసి విత్తనాలు భద్రాచలం దగ్గర పర్ణశాలలో సేకరించి తిరుమలకు పంపారు రామయ్యగారు.

## I. వినండి–సంభాషించండి.

1. మీకు తెలిసిన కొన్ని చెట్ల పేర్లను చెప్పండి.
2. 'వృక్షోరక్షతి రక్షితః' – సంభాషించండి.
3. చెట్లు పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు ఎట్లు ఉపయోగపడుతున్నాయో సంభాషించండి.
4. రకరకాల వ్యాధులకు మొక్కలు పెంచడం ఉపయోగకరం – సంభాషించండి.

## II. చదవండి–ఆలోచించండి–రాయండి.

### అ. పదజాలం పెంపొందించుకుందాం.

వాహ్యాళి = విహారం; స్ఫూర్తి = ఉత్సాహం; చీవాట్లు = తిట్లు, నిందా వాక్యాలు; ఇనుమడించుట = రెండింతలవుట; అలవోకగా = తేలికగా; సూక్తులు = మంచి మాటలు; ప్రతీక = గుర్తు; పుడమి = భూమి; నిత్యం = ఎప్పుడూ; చేదోడువాదోడుగా = సహాయంగా; స్పందన = కదలిక; తపన = అధికమైన ఆసక్తి; ధ్యేయము = లక్ష్యం.

### ఆ. చర్చించండి–రాయండి.

1. దరిపల్లి రామయ్యగారు జన్మించినది.
2. రామయ్యగారిని ప్రజలు పిలుస్తున్న పేర్లు.
3. రామయ్యగారు తన మనుమరాళ్ళకు పెట్టిన పేర్లు.
4. దరిపల్లి రామయ్యగారు భూమాత ఋణం తీర్చుకుంటున్న విధం.
5. రామయ్యగారి సేవలను గుర్తించి వివిధ సంస్థలు బహుకరించిన అవార్డులు/పురస్కారాలు.
6. రామయ్యగారిని వివిధ పత్రికలు, ప్రసారమాధ్యమాలు కొనియాడిన విధం.
7. పురస్కారాలు/అవార్డులు పొందిన తరువాత దరిపల్లి రామయ్యగారి ప్రతిస్పందన.

## III. కృత్యం:

**పాఠ్యభాగంలోని కింది పరిచ్ఛేదాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**


### అ. చెట్లు నాటడం వెనుక దరిపల్లి రామయ్యగారికి స్ఫూర్తి నిచ్చిన ఏవైనా నాలుగు సంఘటనలు:

1. ______________________
2. ______________________
3. ______________________
4. ______________________

చెట్లు నాటడం వెనుక ఆయనకు .............................. సంతోషంగా నవ్వుతూ చెప్పారు.

### ఆ. కింది పదాల వచనం మార్చి రాయండి.

1) తీగ = [ ]  2) ఉపాధ్యాయులు = [ ]




### ఇ. స్వీయస్పందన:

చెట్లు నాటడం వలన కలుగు ప్రయోజనాలను గూర్చి మీ సొంత మాటల్లో రాయండి.

## IV. భాషావగాహన:

**అ. కింద గీతగీసిన పదాలు ఏ భాషాభాగములకు చెందినవో రాయండి.**

ఏ మొక్కను చూసినా దాని ఉపయోగాన్ని అలవోకగా చెప్పుతారు.

మొక్క = ________ దాని = ________ అలవోక = ________ చెప్పుతారు = ________

**ఆ. కింది పదాలకు వ్యతిరేకపదాలు రాయండి.**

1) బాల్యము X ______ 2) ఉపయోగం X ______ 3) మేలు X ______

4) సంతోషము X ______ 5) ఉత్సాహం X ______ 6) తక్కువ X ______

1) ఉట్టి అంటే తెలుసా? పూర్వకాలం పాలు, పెరుగు, వెన్న, నెయ్యిలను కుండలలో పెట్టుకొనేవారు. వాటిని కుక్కలు, పిల్లలకు అందకుండా భద్రపరచుకోవలసి వచ్చేది. అందుకొరకు తాళ్ళతో అల్లిన ఉట్టిలో పెట్టేవారు.

- వెన్నదొంగ అని ఎవరిని అంటారు?
- **మీనా - రాజు,** నీరు దొరకక ఎండలకు విలవిలలాడుతున్న పక్షుల కొరకు చిన్న చిన్న ఉట్లు అల్లి అందులో మట్టి పాత్రలు పెట్టి నీరుపోశారు. ఇంటి బయట చెట్లకు వేలాడదీసారు.



**జట్టుపని :** చర్చించండి - చేయండి.

మీరు వేసవిలో ఇంకా ఏమేమి చేయాలనుకున్నారో? చర్చించండి, రాయండి.

2) నీకు నచ్చిన చెట్టును గూర్చి కింది అంశాల ఆధారంగా వర్ణించి రాయండి.

- వివిధ రకాల చెట్లు
- అందులో నీకు నచ్చిన చెట్టు
- నచ్చుటకు కారణములు
- లాభములు
- ముగింపు


**సృజనాత్మకత:**

"అదునులో నాటితే
పదునుగా పెరుగుతా
కంపలో విసిరినా
సొంపుగా మొలుస్తా



సొంపుగా సాకితే
ఇంపుగా పెరుగుతా
ఎదిగి ఎల్లప్పుడు
మీక్షేమమే కోరుతా...... అని విత్తనం

**అంటుందంటారు మీ దరిపల్లి రామయ్యతాత మరి మొక్క/వృక్షం ఏమంటుందో ఊహించి మీరొక కవిత రాయండి.**




- వివిధ రకాల ఔషధమొక్కలను గురించిన సమాచారాన్ని అంతర్జాలంలో సేకరించి, వాటి ప్రయోజనాలను గూర్చి నేస్తంతో చర్చిద్దాం.
- దరిపల్లి రామయ్య గురించిన దృశ్య చిత్రాలను (వీడియో) చూద్దాం. స్ఫూర్తిని పొందుదాం.

## కాలములు

ఉషా : కింది వాక్యాలు గమనించండి.

1. పిల్లలు పాఠాలు విన్నారు.
2. పిల్లలు పాఠాలు వింటున్నారు
3. పిల్లలు పాఠాలు వినబోవుచున్నారు.

శ్యామ్ నువ్వు చెప్పు ఈ మూడు వాక్యాల్లో క్రియ ఒకేలా ఉందా?

శ్యామ్ : లేదు సార్. మొదటి వాక్యంలో పని జరిగిపోయినట్లుగా ఉంది.

ఉషా : ఇలా జరిగిపోయిన పనిని తెలియచేయు కాలం 'భూతకాలం'.
రెజీనా! రెండవ వాక్యం గురించి నువ్వు చెప్పు

రెజీనా : పని జరుగుచున్నట్లుగా ఉంది సార్.

ఉషా : అంటే జరుగుచున్న పనిని తెలియచేయుకాలం 'వర్తమాన కాలం'.
సయ్యద్! మూడవ వాక్యం గురించి నువ్వు చెప్పు.

సయ్యద్: జరగబోవుచున్న పనిని తెలియచేయు కాలం.

ఉషా : అంటే జరుగుబోవుచున్న పనిని తెలియచేయు కాలమును 'భవిష్యత్కాలం' అంటారు.

## లేఖననైపుణ్యాలు – లేఖారచన

మన మనోభావాలను వ్యక్తం చేయడానికి లేఖలు మంచి సాధనాలు. లేఖలు రెండు రకాలు. అవి (అ) అధికార లేఖలు (నియత లేఖలు) (ఆ) అనధికార లేఖలు (అనియత లేఖలు) ఐతే ఏరకమైన లేఖ రాయడానికైనా కొన్ని సూచనలు పాటించాలి.

**ఇప్పుడు అనధికార (అనియత) లేఖలు రాయడానికి పాటించాల్సిన సూచనలు చూద్దామా!**

**సూచనలు :** (1) కుడివైపు పైభాగంలో మీ చిరునామా 4, 5 వరుసల్లో రాయాలి. (2) ఉత్తరం ఎవరికి రాస్తున్నామో వారిని సంభోదించాలి. ఉదా: పూజ్యులైన నాన్నగారికి, ప్రియమైన స్నేహితునికి.. (3) మొదటి పరిచ్ఛేదంలో (పేరాలో) వారి క్షేమ సమాచారాలు అడిగి, మన క్షేమ సమాచారాలు తెలియజేయాలి. (4) రెండవ పరిచ్ఛేదంలో రాయదలచిన విషయ వివరణ రాయాలి. (5) చివరి పరిచ్ఛేదంలో ముగింపు రాయాలి. (6) ఆ తర్వాత కుడి చేతి వైపు కింద ముగింపు, సంబోధన, లేఖ రాసిన వారిపేరు (7) పిదప ఎడమ చేతి వైపు లేఖ ఎవరికి రాస్తున్నామో వారిపేరు, చిరునామా రాయాలి.

ఇప్పుడు కింది అంశాల ఆధారంగా హరిణి, చంద్రికకు రాసిన లేఖను పక్కపుటలో చదివి నేర్చుకుందాము.

**అంశాలు**


- నీ (హరిణి) చిరునామా
- సంబోధన
- మొదటి పేరా : క్షేమ సమాచారాలు
- రెండవ పేరా : లేఖలో అడిగిన విషయం

* క్యాంపుకు ఎప్పుడు వెళ్ళారు?
* క్యాంపుకు ఎక్కడికి వెళ్ళారు?
* అక్కడి విశేషాలు
* నీవేవిధంగా గడిపావు
* ఆఖరి పేరా, ముగింపు

ఇట్లు, మీ స్నేహితురాలు, హరిణి.

**చంద్రిక చిరునామా**

చంద్రిక,
ఇంటి నంబరు : –301,
నలంద బిల్డింగ్,
అణుశక్తి నగర్,
ముంబయి.



# 3. లేఖ



హరిణి,
ఇంటి నెం.: 2330,
చింతామణి అపార్టుమెంటు,
సింగరేణి కాలరీస్ రోడ్డు,
నకోడ, చంద్రపూర్ (జిల్లా),
తేది :

ప్రియమైన స్నేహితురాలు చంద్రికకు,

నేను ఇక్కడ క్షేమము. నీవు కూడా క్షేమమని తలుస్తాను. నీ లేఖ అందినది.

నేను ఈ మధ్య మా పాఠశాల నుండి ఎన్.సి.సి. క్యాంపుకై ఢిల్లీ వెళ్ళాను. నిజంగా మన రాజధాని నగరం చూడతగినది. ఇక్కడ ఉన్న పార్లమెంట్ భవనం, ఇండియాగేట్, రాజ్ ఘాట్, కుతుబ్‌మినార్, ఎర్రకోట మొదలగునవి మేము సందర్శించాము.

ఇండియాగేట్ సమీపంలో ఉన్న అమర్ జవాన్ జ్యోతి అనగా 'యుద్ధ వీరుల స్మారక స్థూపం' చూశాము. మన దేశంలో ప్రతియేటా జనవరి 30వ తేదీన 'అమరవీరుల సంస్మరణ దినం'గా జరుపుతారు. మన దేశ రక్షణ కొరకు పోరాడుతూ, తమ ప్రాణాలనే అర్పించిన త్యాగమూర్తులను స్మరించుకునే రోజు ఇది. అందుకే అందరూ ఈ స్మారక స్థూపం వద్ద పుష్పవలయాలు ఉంచి, వారికి శ్రద్ధాంజలి ఘటిస్తారు. మేము కూడా అక్కడికి వెళ్ళి వారికి గౌరవవందనం చేశాము. ఇలాంటి అవకాశం దొరికినందుకు ధన్యులమయ్యాము.

ఢిల్లీకి దగ్గరలో గల ఆగ్రాకు వెళ్ళి తాజ్‌మహల్ కూడా దర్శించాము. ప్రపంచవింతల్లో ఒకటైన ఆ పాలరాతి కట్టడాన్ని చూస్తూ మైమరిచిపోయాను.

ఇంతటితో ఈ లేఖ ముగిస్తున్నాను. మీ ఇంట్లో పెద్దవారికి నా నమస్కారములు, చిన్నవారికి ఆశీస్సులు తెలియచేయుము. నీ జవాబు కొరకు ఎదురుచూస్తుంటాను.

ఇట్లు,
నీ స్నేహితురాలు,
హరిణి.

చిరునామా.
చంద్రిక,
ఇంటి నెం.: ఎ-301,
నలంద బిల్డింగ్,
అణుశక్తి నగర్,
ముంబయి.



**I. వినండి-సంభాషించండి.**

1. దేశ రాజధానిలో జరుగు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురించి మిత్రునితో సంభాషించండి.
2. మీ పాఠశాలలో జరుగు గణతంత్ర దినోత్సవ వేడుకలను గురించి చర్చించండి.

**II. చదవండి-ఆలోచించండి-రాయండి.**

**అ. పదజాలం పెంపొందించుకుందాం.**

సందర్శించు = చూచు; సమీపం = దగ్గర; సంస్మరణ = గుర్తు చేసుకొను; అర్పించిన = కోల్పోయిన; పొగొట్టుకున్న; వందనం = నమస్కారం; కట్టడం = భవనం.

**ఆ. చర్చించండి-రాయండి.**


1. హారిణి ఢిల్లీకి వెళ్ళిన కారణం.
2. అమర్ జవాన్ జ్యోతి అనగా.
3. జనవరి 30వ తేదీన జరుపుకునేది.
4. ఆగ్రాలో ఉన్న ప్రపంచ వింతల్లో ఒకటి.

**III. కృత్యం:**

**పాఠ్యభాగంలోని కింది పరిచ్ఛేదాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**




(అ) అల్లిక పూర్తి చేయండి.




పుట సంఖ్య : "నేను ఈ మధ్య మా పాఠశాల నుండి............................ మైమరచి పోయాను" వరకు.

**(ఆ) కింది పదాలను వాటి సమానార్థాలతో జతపరచండి:**

| | | |
|---|---|---|
| (1) సందర్శించు | ( ) | (అ) కోల్పోయిన |
| (2) సమీపం | ( ) | (ఆ) చూచు |
| (3) సంస్మరణ | ( ) | (ఇ) దగ్గర |
| (4) అర్పించిన | ( ) | (ఈ) గుర్తుచేసుకొను |
| | | (ఉ) దూరం |

(ఇ) స్వీయస్పందన: నీవు సందర్శించిన యాత్రాస్థలాన్ని గూర్చి నీ సొంతమాటల్లో రాయండి.

**IV. భాషావగాహన**

**అ. సామాన్య, సంయుక్త వాక్యాలను గుర్తించి రాయండి.**

1. పెద్ద వారికి నా నమస్కారములు, చిన్న వారికి ఆశీస్సులు తెలియచేయి.
2. మన రాజధాని నగరం చూడతగినది.

### ఆ. గీతగీయబడిన ప్రత్యయాలు ఏవిభక్తులకు చెందినవో రాయండి.

1. ఎన్.సి.సి. క్యాంపుకై ఢిల్లీ వెళ్ళాము.
2. మేము కూడా వారికి గౌరవవందనం చేసాము.
3. త్యాగమూర్తులను స్మరించుకునే రోజు ఇది.

### ఇ. వ్యతిరేక పదాలు రాయండి.

1. ప్రారంభం x ______ 2. జవాబు x ______

3. వెళ్ళుట x ______ 4. గౌరవం x ______

### ఈ. వ్యతిరేక పదాలు జతపరచండి.

| (క) వర్గం | (చ) వర్గం |
|---|---|
| 1. వీరుడు | ఎ. విస్మరించు |
| 2. స్మరించు | బి. పారిపోవు |
| | సి. భీరువు |

## అభ్యాసాలు:

### అ. లేఖలు–అభ్యాసాలు

1. నీకు నచ్చిన ప్రదేశం గురించి స్నేహితుడు/స్నేహితురాలికి కింది అంశాల ఆధారంగా లేఖ రాయండి.

అంశాలు:

- నీ చిరునామా
- క్షేమ సమాచారాలు
- మొదటి పేరా
- రెండవ పేరా
  * లేఖలో అడిగిన విషయం
  * నీకు నచ్చిన ప్రదేశం
  * ఎక్కడున్నది? ఎప్పుడు చూసావు.
- మూడవ పేరా
- ముగింపు
- స్నేహితుని చిరునామా

### ఆ. స్వీయవ్యక్తీకరణ:

రిపబ్లిక్ దినోత్సవం రోజు ఢిల్లీలో జరుగు కార్యక్రమం గురించి సొంత మాటల్లో రాయండి.

## లేఖన నైపుణ్యాలు – అనువాదం

పూర్వకాలం నుండే వేర్వేరు భాషల మధ్య ఆదాన ప్రదానాలు జరుగుతున్నాయి. ఇందులకొక ఉదాహరణ ఒక భాషలోని పదాలు మరొక భాషలోనికి చేరటం భాషల మధ్య రకరకాల ఆవశ్యకతలు కలుగుతునే ఉంటాయి. ప్రస్తుత కాలంలో మనం వివిధ హెచ్చరికలు, జనజాగృతి సూచనలను హిందీ, ఆంగ్లం లేదా ఆయాస్థానిక భాషలలో చూస్తుంటాము. వాటిని అర్థం చేసుకోవటం ఎంతైనా అవసరం.

కాబట్టి ఇతర భాషాజ్ఞానం కలిగి ఉండటం మంచిది. అలాగే ఇతర భాషలలోని మంచి సాహిత్యాన్ని ఆస్వాదించటానికి అనువాదాలు ఆధారం.

అనువాదాన్ని తర్జుమా అని కూడా అంటారు. అంటే ఒక భాషలోని విషయాన్ని ఇంకొక భాషలోకి అర్థం చెడకుండా మార్చి రాయటం.



కింది ప్రతిజ్ఞను తెలుగులోకి అనువదించండి.




## व्यसनमुक्ती शपथ

या पृथ्वीवर माझा जन्म आणि माझे हे शरीर म्हणजे सृष्टीने दिलेली एक अनमोल देणगी आहे. माझ्या आरोग्याचे रक्षण, स्वास्थ आणि तंदुरुस्तीसाठी,


मी कु. / श्री. ..........................................


वय ................ ठिकाण ....................

प्रतिज्ञेपूर्वक शपथ घेतो / घेते की,आयुष्यात कोणतेच व्यसन तसेच सिगारेट, बिडी. दारू, पानमसाला, खर्रा, सुगंधित सुपारी, गुटखा व तंबाखूचे सेवन करणार नाही.

दिनांक : सही

పరస్పర సంబంధ పదాలు/చిత్రాలలో నమూనానుసారం పూరించండి.




వి.సూ.: ఇవ్వబడిన సూచనలను పాటిస్తూ లేఖారచన చేయండి. నెహ్రూ ఇందిరకు రాసిన లేఖలు చదవండి.



# 4. వార్తా లహరి

**పాఠంలోకి ప్రవేశించేముందు:**



- పూర్వం వార్తలను, సమాచారాలను పావురం, హంస, చిలుక మొదలగు పక్షుల ద్వారా చేరవేసేవారు.
- రాజులు దండోరా/చాటింపు వేయించి పురప్రజలకు విషయాన్ని తెలియజేసేవారు.
- ప్రస్తుతం వార్తలను ఏయే మాధ్యమాల ద్వారా తెలుసుకొంటున్నాము? ఒకే వార్తను వివిధ మాధ్యమాలు వివిధ రకాలుగా ఎందుకు చెబుతాయి? తులనాత్మకంగా పరిశీలించి వార్త యొక్క అసలు స్వరూపం ఎలా తెలిసికోవచ్చో చర్చించండి.

## వార్తలను, వాటి పతాక శీర్షికలను, చిత్రాలతో జతపరచండి.

## అ ___ ___ ఆ ___ ___ ఇ ___ ___

ఇ) ఆరోగ్యమే మహాభాగ్యం. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే. ఆరోగ్యమనేది కేవలం శారీరకం మాత్రమే కాదు. మానసికం కూడా. ఈ రెండూ కలిసిందే సంపూర్ణ ఆరోగ్యం. అందుకే అనాది కాలం నుండి భారతీయులు యోగాభ్యాసం చేస్తున్నారు. కాబట్టి.....

మంచి తరుణాన్ని మించి పోనివ్వకండి. ఆలసించిన ఆశాభంగం॥

పరిమిత ప్రవేశాలు. పరుగున రండి.

మీ ఊరిలోనే... మీ వాడలోనే...

ఆరోగ్యానికి, ఆనందానికి – అద్భుత అవకాశం భవ్య యోగా శిబిరం

స్థలం : మహానగరపాలిక పాఠశాల మైదానం, రవివార్ పేట, సోలాపూర్.

కాలావధి : మే 2వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు

సమయం : ఉ॥ 6 గం॥ నుండి 7:30 గం॥ వరకు
సా॥ 5 గం॥ నుండి 6:30 గం॥ వరకు

1. ఆరోగ్యానికి, ఆనందానికి – అద్భుత అవకాశం.
2. తండ్రి నైపుణ్యాన్ని పుణికి పుచ్చుకున్న తనయుడు.
3. మొట్టమొదటి ప్రయత్నంలోనే మామ్ ఘనవిజయం.


అ

అంగారకగ్రహం (అరుణ గ్రహం)పై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చేపట్టిన ప్రాజెక్టు 'మంగళ్‌యాన్' లేదా 'మార్స్ ఆర్బిటర్ మిషన్''. దీనిని సంక్షిప్తంగా 'మామ్ (MOM)' అని వ్యవహరిస్తున్నారు. దీనిని 2013 నవంబర్ 5 మంగళవారం శ్రీహరి కోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుండి విజయవంతంగా ప్రయోగించారు. భూమి నుంచి దాదాపుగా 40 కోట్ల కిలోమీటర్లకు పైగా 300 రోజుల పాటు ప్రయాణించి మామ్ 2014 సెప్టెంబరు 24 ఉదయం 7.17.32 గంటలకు అంగారక కక్ష్యలోనికి ప్రవేశించింది. అనంతరం 8:15 గంటలకు భూమికి సమాచారాన్ని చేరవేసింది. అంగారకుడు 22 కోట్ల కి.మీ. దూరంలో ఉన్నందున మామ్ నుంచి సంకేతాలు భూమిని చేరేందుకు 12 నిమిషాలు పట్టింది.

'మామ్' అంగారక గ్రహం చుట్టూ కొన్ని నెలలపాటు పరిభ్రమిస్తూ అంగారక గ్రహం ఉపరితలాన్ని, భూగోళిక స్వరూపాన్ని, వాతావరణాన్ని అధ్యయనం చేయడం, భవిష్యత్తులో భారీ ప్రయోగాలు మరియు మానవసహిత అంగారక యాత్రకు వేదికను సిద్ధం చేయడం 'మామ్' ప్రయోగ లక్ష్యాలు. 'మామ్' కొరకు మొత్తం 450 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయి. మన దేశం 82 కోట్ల కిలోమీటర్ల దూరంలోని అంగారక గ్రహానికి ఉపగ్రహాన్ని పంపిన మొదటి ఆసియా దేశంగానూ, ప్రపంచంలో ఈ విజయం సాధించిన నాలుగవ దేశం గానూ నిలిచింది. మొట్టమొదటి ప్రయత్నంలోనే అంగారక కక్ష్యలోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టిన తొలిదేశంగా ''మన భారతదేశం'' ఘనత పొందింది.

''మేరా భారత్ మహాన్ హై''.

I



ఆ

భివండి: మార్చి 31, 2016.

చేనేత శిల్పి, వస్త్ర శాస్త్రవేత్త అని కీర్తిగాంచిన తెలంగాణ రాష్ట్ర సిరిసిల్ల వాస్తవులైన కీర్తిశేషులు శ్రీ నల్ల పరంధాములు అగ్గిపెట్టెలో ఇమిడే, ఉంగరంలో నుండి సునాయసంగా వెలికి తీయగలిగే ఐదు గజాల సన్నని పట్టుచీర, ఎలాంటి కుట్టులేని నెహ్రూ షర్ట్, పైజామా, రవికెలు, అట్లాంటా ఒలింపిక్స్ బ్యానర్ కోసం 336 అడుగుల పట్టు వస్త్రాన్ని తయారు చేసి అందరినీ అబ్బురపరచిన గొప్ప కళాకారుడు.

ప్రస్తుతం అతని కుమారుడు నల్ల విజయ్ కూడా తండ్రి మార్గంలోనే పయనిస్తూ చేనేతలో అద్భుతాలను సృష్టిస్తున్నారు. 2015లో ఈయన నేసిన అగిపెట్టెలో పట్టేంత చీర ఒబామాకు కూడా బహుకరింపబడ్డది. బుధవారం 30-3-2016 నాడు భివండిలో జరిగిన ఒక కార్యక్రమంలో శ్రీ నల్ల విజయ్ రాష్ట్ర గవర్నర్‌గారికి అగ్గిపెట్టెలో ఇమిడే పట్టు చీరను బహుకరించి ప్రశంసలందుకున్నారు. ప్రస్తుతం 'తెలంగాణ రాష్ట్రం- జిల్లాలు- వాటి పేర్లు' అను మ్యాప్ డిజైన్‌లో అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేయడంలో నిమగ్నులై ఉన్నారు.

II




III



## I. చర్చించండి-రాయండి.

1. మనకు తెలిసిన వివిధ మాధ్యమాలు.
2. వార్తలతోపాటు స్థలం పేరు – తారీఖు పేర్కొనడానికి కారణం.
3. వార్తాపత్రికలలో చదివే వార్తలకు, టీ.వి.లో చూసే వార్తలకుగల తేడా
4. పతాక శీర్షిక అనగా.
5. వార్తలు అనదగినవి.

## II. కింది ప్రతిపాదనలు (స్టేట్‌మెంట్స్) వార్తలా? కాదా? '✓' మరియు '×' లలో గుర్తించండి.


- నారాయణ బడికి వెళ్ళాడు. ( )
- నారాయణ అంతరాష్ట్రీయ చదరంగం పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నాడు. ( )
- జనమంచి రోహిత్ వర్షంలో తడిశాడు. ( )
- జనమంచి రోహిత్ 'సాహస బాలల' అవార్డును అందుకున్నాడు. ( )
- మహారాష్ట్రలోని 'మాలిన్' అనునది ఒక గ్రామం. ( )
- అధిక వర్షపాతం వల్ల మహారాష్ట్రలోని మాలిన్‌గావ్ కొండ చరియలు జారిపడ్డాయి.

## III. కృత్యం

పాఠ్యభాగంలోని కింది పరిచ్ఛేదాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.




అ. మామ్ (MOM) ప్రయోగ లక్ష్యాలు ఏవైనా నాల్గింటిని అల్లిక (Web) లో పూరించండి.





పుటసంఖ్య 43లోని "అంగారకగ్రహం (అరుణగ్రహం)................ మేరాభారత్‌మహాన్ హై"

ఆ. కింది పదాల వచనము మార్చి రాయండి.

1. పరిశోధన – [ ]
2. ప్రయోగాలు – [ ]

ఇ. స్వీయస్పందన : ఇప్పటివరకు భారతదేశం ఉపగ్రహాలను పంపించడంలో సాధించిన ఘనతను నీ సొంతమాటల్లో రాయి.



గ్రంథాలయ సమయం:

- ప్రతిరోజు వార్తాపత్రికలను చదవడం అలవాటు చేసుకోండి.
- ఒకే వార్తను వివిధ తెలుగు పత్రికలు, అలాగే ఇంగ్లీషు, మరాఠీ పత్రికలు ఎలా ప్రతిపాదించాయో గమనించండి. నిజానిజాలు తెలుసుకోండి.

## లేఖననైపుణ్యాలు – వ్యాసం

వ్యాసం అంటే వ్యాసకర్త తన భావాలను వివరించి చెప్పడం. ఒక అంశంపై అభిప్రాయాలను క్రమ పద్ధతిలో వెలువరించడం ఒక కళ. అభిప్రాయాలను సూటిగా వెల్లడిస్తే చదివేవారికి ఆసక్తికరంగా ఉంటుంది. కుతూహలం కలిగిస్తుంది.

ఇప్పుడు అంశాల ఆధారంగా చక్కటి వ్యాసాన్ని ఎలా రాయాలో నేర్చుకుందామా!



**అంశాలు :**

**– లలిత కళలు అంటే**

**– వివిధ రకాల లలిత కళలు**

- **కవిత్వం**
- **శిల్పం**
- **సంగీతం**
- **నాట్యం**
- **చిత్ర లేఖనం**

**మాదిరి వ్యాసం:**

హృదయాన్ని స్పందింపజేసి ఆనందాన్ని కలిగించేది కళ. మనస్సుకు ఆహ్లాదం కలిగించేవి లలిత కళలు. ఉదాహరణకు **కవిత్వం, సంగీతం, చిత్రలేఖనం, శిల్పం, నాట్యం** మొదలైనవి. ఆదిమ మానవుడు తన భావాలను ఆవేశంతో, దుఃఖంతో, సంతోషంగా చెప్పడానికి చేసిన ప్రయత్నంతో కవిత్వం ఆవిర్భవించి క్రమ వికాసం పొందింది. ఇతర కళల్లో ప్రధానమైనది అత్యున్నతమైనది కవిత్వం. కవి అందమైన పదాల కూర్పుతో, అలంకారాల ప్రయోగంలో తన భావాలన ు అందిస్తాడు. నిద్రాణమైన జాతిని మేల్కొలిపి చైతన్య దీప్తులు వెలిగిస్తాడు. హితోపదేశం చేస్తాడు. అందరిని సమ్మోహన పరిచేది సంగీతం. కంఠమాధుర్యం దేవుడిచ్చిన వరం. వీణ, పిల్లన గ్రోవి, సన్నాయి. మృదంగం మొదలైన వాటితో సృష్టించే సంగీతం వాద్యపరమైనది. మనదేశం చిత్రలేఖనానికి ప్రసిద్ధి. వివిధ రంగులతో దృశ్యాలను, రూపాలను చిత్రించుట చిత్రలేఖనం. శిల్పకళకు మన దేశం కాణాచి. పల్లవ రాజులు, చోళులు, విజయనగర చక్రవర్తులు, కాకతీయుల పరిపాలనా కాలంలో శిల్పకళ పరాకాష్ఠ చెందింది. సృష్టికి ప్రతిసృష్టి చేయగల అమరశిల్పి జక్కన్న, రామప్ప, పురుషోత్తమ స్థపతి వంటి శిల్పకళాకారులు ఎందరో జన్మించారు.

నాట్యం సమాహార కళ. కవిత్వం, సంగీతాల సహకారంతో ప్రదర్శింపబడే నాట్యాన్ని సమాహార కళగా పేర్కొన్నారు. ఇది అభినయ పూర్వకమైనది. భరతనాట్యం మనదేశంలో సుప్రసిద్ధం. అలాగే మణిపురి, కూచిపూడి, కథాకళి మొదలైన సంప్రదాయ నాట్యాలెన్నో ఉన్నాయి.

కళలు మానవులకు ఉల్లాసాన్ని కలిగించే ఏకైక సాధనాలు. జీవన పోరాటంలో అలసి పోయిన మానవులకు కాస్సేపు విశ్రాంతినిచ్చి, మానసిక ఆనందాన్ని కలిగించేవే ఈ లలితకళలు.

ప్రభుత్వం వారు కూడా అకాడమీలను నెలకొల్పి బహుమతులు, బిరుదులు, ఉత్సవాలు ఏర్పాటు చేసి లలితకళలను ప్రోత్సహించడం ఆనందం కలిగిస్తుంది.

---

**అభ్యాసం :– సావిత్రీబాయిని గూర్చి కింది అంశాల ఆధారంగా వర్ణించి రాయండి.**

**అంశాలు:**

- సావిత్రీబాయి జననం.
- చిన్నప్పటి నుండి చదువంటే ఇష్టం.
- జ్యోతిబాఫులే భార్యకు చదువునేర్పటం.
- స్త్రీల కోసం పాటుపడటం.
- సావిత్రీబాయి ఉపాధ్యాయ శిక్షణ.
- అనాథ బాల బాలికల సేవ.
- సమాజానికి సేవ.
- ఆదర్శ మహిళ.

ఉపాధ్యాయులకు సూచన: తంగతిలోని విద్యార్థులు జట్లుగా ఏర్పడి ప్రతి జట్టు ఏదేని ఒక తాజా విషయం గురించి వార్తాపత్రికలో వేయదగిన విధంగా ఒక వార్తను తయారుచేయండి. దానికి తగిన శీర్షికను పెట్టండి.

ప్రాజెక్టుపని : ఆసక్తికరమైన ఏవేని ఐదు వార్తలను వాటికి సంబంధించిన చిత్రాలు/ఛాయా చిత్రాలను సేకరించండి.

## భాషానైపుణ్యాలు – మౌనపఠనం

**కింది అంశాలను అవగాహనతో మౌనపఠనం చేయండి.**

పఠనం లేదా చదవడంలో కూడా అనేక పద్ధతులుంటాయి. వాటిలో'స్కిమ్మింగ్' మరియు 'స్కానింగ్' అనునవి ప్రధానమైనవి. ఆయా సందర్భాలు, అవసరాలను బట్టి తగిన పద్ధతిని ఎంపిక చేసుకోవాలి.


**స్కిమ్మింగ్ :** ప్రధానాంశాలు లేదా ముఖ్యభాగాన్ని అందులోని సారాంశాన్ని మాత్రమే గ్రహించాడానికి చదివే విధానం – దీనికి కింది పద్ధతులు అనుసరించాలి.

- ప్రధాన శీర్షికను చదవాలి.
- మొదటి పరిచ్ఛేదం లేదా ఉపోద్ఘాతం చదవాలి.
- ప్రతి పరిచ్ఛేదంలోని మొదటి వాక్యాన్ని చదవాలి.
- శీర్షికలు, ఉపశీర్షికలన్నింటిని చదవాలి.
- ఏవేని చిత్రాలు, చార్టులు, గ్రాఫ్‌లు ఉంటే వాటిని గమనించాలి.
- లావుపాటి అక్షరాలతో **Bold**, రంగులలో చూపిన పదాలు, వాక్యాలను గమనించాలి.
- చివరి పరిచ్ఛేదంలోని సారాంశాన్ని చదవాలి.

**స్కానింగ్ :** నిర్దిష్ట సమాచారము కొరకు త్వరిత గతిని గాలిస్తూ చదివే విధానం. దీనికి ఈ కింది పద్ధతులు అనుసరించాలి.

- వెదకదలచుకున్న సమాచారాన్ని నిశ్చయించుకొనుట.
- వెదకదలచుకున్న విషయం ఎలా కనబడుతుందో దానిని వెదకి పట్టుకోడానికి ఏ విధమైన జాడలను **(Clues)** ఉపయోగించాలో ముందుగా ఊహించుకోవాలి. ఉదాహరణకు ఒక నిర్దిష్టమైన తేదీని వెదకాలంటే మీరు త్వరత్వరగా అంకెలవైపు దృష్టిసారిస్తూ ఆపరిచ్ఛేదాన్ని శోధించాలి.
- ఏ భాగంలో మీకు కావలసిన సమాచారం లభించగలదో గుర్తించడానికి విషయసూచిక, శీర్షికలు మొదలగు వాటిని వెదకాలి.
- పరిచ్ఛేదాలను, భాగాలను దాటవేస్తూ ఎంపికననుసరించి చదువుతూ పోవాలి.

స్కిమ్మింగ్, స్కానింగ్ పఠన విధానాలలో అనుసరించాల్సిన పద్ధతులను సొంత మాటలలో ఆకృతిలో పూరించండి.





# 5. బతుకమ్మ పండుగ

**పాఠంలోకి ప్రవేశించేముందు:**



- ఈ దృశ్యాన్ని గుర్తుపట్టారా?
- ఇది అంతర్జాతీయ గుర్తింపు పొందిన తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక.
- గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులోనికి ఎక్కిన ఈ మహా బతుకమ్మ గురించిన వివరాలు వార్తా పత్రిక, అంతర్జాలం నుండి సేకరించి నివేదిక రాయండి. శీర్షిక పెట్టండి.
- ఇప్పుడు ఈ పండుగ సంబరాల గురించి పాఠం ద్వారా తెలుసుకుందాం.

అనేక సంస్కృతులకు, ఆచార వ్యవహారాలకు నిలయం భారతదేశం. మనం జరుపుకునే పండుగలు ఈ రకరకాల సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పడుతాయి. వీటిని ఆయా రాష్ట్రాల ప్రజలు వారివారి సంప్రదాయాలకు అనుగుణంగా కొద్దిపాటి తేడాలతో జరుపుకుంటారు.

'బ్రతుకు-బ్రతికించు' అన్నదే ఈ బతుకమ్మ పండుగ అర్థం.

తెలంగాణాలో 'బొడ్డెమ్మ, బతుకమ్మ' పేర్లతో ఈ పండుగను జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలుకొని మహర్నవమి వరకు తొమ్మిది రోజులు ఈ పండుగను చేసుకొనుట పరిపాటి.

దీనికి ముందు తొమ్మిది రోజులు 'బొడ్డెమ్మ' పండుగను జరుపుకొంటారు. బొడ్డెమ్మ పండుగ పిల్లలు చేసుకొనే పండుగ. పిల్లలందరూ ఈ పండుగలో పాల్గొని ఆడుకొంటుంటే పెద్దలు చూసి ఆనందిస్తారు.

బొడ్డెమ్మ పండుగ పూర్తియైన మరునాడు ఆశ్వయుజ పాడ్యమితో 'బతుకమ్మ పండుగ' ప్రారంభమవుతుంది.

ఈ కాలంలో పల్లెపట్టులు పచ్చనిపైరు పంటలతో కనువిందు చేస్తూ ఉంటాయి. ప్రకృతి నుండి సేకరించిన పూలను ఉపయోగించి దేవతగా సిద్ధం చేసే బతుకమ్మ ఆరాధన విశిష్టమైంది.

బతుకమ్మ పండుగ రోజు వెదురు బద్దలతోగాని, దుసేరు అనే ఒక రకమైన తీగతోగాని ఒక సిబ్బిని అల్లుతారు. దాని మీద బతుకమ్మ పేరుతో తంగేడు, గునక, పట్టుకుచ్చు, బంతి మొదలైన పువ్వుల దొంతరపై తమల పాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. తరువాత పసుపుకుంకాలతో ఆ పసుపుగౌరిని పూజించి, ఒక పీటమీద పెట్టి సాయంత్రం సమయంలో ఇంట్లోని ఆడవారందరూ చక్కగా ముస్తాబై బతుకమ్మలను చేతులతో పట్టుకొని చెరువు దగ్గరకుగాని, కాలువ దగ్గరకుగానీ, గుడి దగ్గరకు గానీ తీసుకువెళతారు. అక్కడ బతుకమ్మలను మధ్యలో పెట్టి చుట్టూ తిరుగుతూ లయాత్మకంగా అడుగులువేస్తూ ప్రదక్షిణలు చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవనరీతులు, కుటుంబ అనుబంధాలు, పురాణ గాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు.

బతుకమ్మ ఉత్సవంలో ఆటపాటలకు చాలా ప్రాధాన్యముంది. 'బతుకమ్మ ఆట' అని ఈ నృత్యానికి పేరు.

మొదటి రోజు



బతుకమ్మను – 'ఒక్కేసి పువ్వేసి చందమామ
ఒక్క ఝామాయె చందమామ
శివుడింక రాడాయె చందమామ
శివపూజ యాల్లాయె చందమామ''
అని పాడుతూ

తొమ్మిదవ రోజున ''ఏమేమి పువ్వొప్పనే గౌరమ్మ
ఏమేమి కాయొప్పనే గౌరమ్మ'' అని ముగిస్తారు.

చివరగా బతుకమ్మను నీళ్ళలో వాలాడించి ప్రసాదాలు పంచుకుని ఇళ్ళకు వెళ్తారు. ఇది గ్రామప్రజల సమైక్యతకు దోహదం చేసే చక్కని పండుగ. అందరినీ బతుకమనీ, అందరికి బ్రతుకు నివ్వమనీ కోరుకునే తెలంగాణ సాంస్కృతిక మహోత్సవం ''మన బతుకమ్మ''.

**I. వినండి-సంభాషించండి.**

1. స్త్రీలు జరుపుకునే కొన్ని పండుగల పేర్లు చెప్పండి.
2. మీ పాఠశాలలో జాతీయపండుగలు ఎలా జరుపుతారో చర్చించండి.

**II. చదవండి-ఆలోచించండి-రాయండి.**

**అ. పదజాలం పెంపొందించుకుందాం.**

సంప్రదాయం = పూర్వకాలం నుంచి పాటిస్తూ వచ్చిన ఆచారం; కనువిందు = కన్నుల పండుగ;
విశిష్టమైంది = శ్రేష్టమైంది, ప్రత్యేకమైంది; దొంతర = వరుస; ఆలపించుట = పాడుట; ఇతిహాసం = పూర్వ కథ;
వాలాడించు = మెల్లగా వదలు.

**ఆ. చర్చించండి-రాయండి.**

1. తెలంగాణాలో జరుపుకునే బతుకమ్మ పండుగకు గల వివిధ పేర్లు.
2. బతుకమ్మ పండుగ ప్రారంభమయ్యేది.
3. పండుగ సందర్భంగా ఆలపించుపాటలు.
4. సిబ్బిని అల్లు విధానం.
5. పసుపు గౌరమ్మను అలంకరించు విధం.
6. బతుకమ్మ ఆట నృత్యాల్లో పాడే పాటలును వర్ణించండి.
7. బొడ్డెమ్మ పండుగ

**III. కృత్యం:**

**పాఠ్యభాగంలోని కింది పరిచ్ఛేదాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

**అ. బతుకమ్మను పేర్చే పువ్వులపేర్లతో ఆకృతిని పూరించండి.**



"బతుకమ్మ పండుగ రోజు ............................... ఆటపాటలకు చాలా ప్రాధాన్యముంది" వరకు




ఆ. **అర్థాలు రాయండి.**

1. దొంతర = ______ 2. ఆలపించుట = ______

ఇ. **స్వీయస్పందన:**

సిబ్బిని అలంకరించు విధానం మీ సొంత మాటల్లో రాయండి.

## IV. భాషావగాహన

అ. **సామాన్య, సంయుక్త వాక్యాలుగా గుర్తించి రాయండి.**

1. అనేక సంస్కృతులకు, ఆచార వ్యవహారాలకు నిలయం భారతదేశం.
2. బొడ్డెమ్మ పండుగ పిల్లలు చేసుకొనే పండుగ.
3. బతుకమ్మలను చెరువు దగ్గరకుగానీ, కాలువ దగ్గరకుగానీ, గుడి దగ్గరకుగానీ తీసుకువెళతారు.
4. ఇది గ్రామ ప్రజల సమైక్యానికి దోహదం చేసే చక్కని పండుగ.

ఆ. **సరైన ప్రత్యయాలతో పూరించి విభక్తులు రాయండి.**

1. సంప్రదాయాల ____________ అనుగుణంగా కొద్దిపాటి తేడాల ____________ జరుపుకుంటారు.
2. పసుపుకుంకాల ____________ పసుపుగౌరి ____________ పూజిస్తారు.
3. బతుకమ్మ ఉత్సవం ____________ ఆటపాటల ____________ చాలా ప్రాధాన్యముంది.

ఇ. **గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

- <u>బొడ్డెమ్మ</u> పండుగ సమయంలో పిల్లలందరూ <u>చక్కగా</u> ఆడుకుంటుంటే <u>వారిని</u> చూసి పెద్దలు <u>సంతోషిస్తారు.</u>

బొడ్డెమ్మ ______ చక్కగా ______ వారిని ______ సంతోషిస్తారు ______

ఈ. **వాక్యాంగాలు రాయండి.**

1. స్త్రీలు బతుకమ్మ పండుగను జరుపుకుంటారు.
2. పెద్దలు పిల్లలను చూచి ఆనందిస్తారు.

## V. సృజనాత్మకత:

1. బతుకమ్మ తెలుగు పాటలు, ఇతర జానపద గేయాలు అంతర్జాలంలో చూసి నేర్చుకోండి.
2. వివిధ పండుగలకు సంబంధించిన చిత్రాలను సేకరించి, ఆల్బమ్ తయారు చేసి, తరగతి గదిలో ప్రదర్శించండి.

### లేఖన నైపుణ్యాలు : నివేదిక

### అభ్యాసం

మీ పాఠశాలలో జరుపుకున్న వార్షికోత్సవం గురించి కింది అంశాల ఆధారంగా నివేదిక రాయండి.

- తేది: శనివారం, డిసెంబరు – 20
- పాఠశాల అలంకరణ
- ముఖ్య అతిథి : శ్రీ కపిల్ పాటిల్, పార్లమెంటు సభ్యులు
- దీప ప్రజ్వలన
- ప్రార్థన
- ముఖ్య అతిథి సందేశం
- విద్యార్థులకు బహుమతులు
- సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రధానోపాధ్యాయుని వార్షిక నివేదిక
- వందన సమర్పణ

**భాషాకౌశల్యాలు – మౌఖికం: ప్రకాశ పఠనం**

**"ఒక్కేసి పువ్వేసి చందమామ"** పాటను రాగయుక్తంగా చదవండి.

**వి.సూ.:** బతుకమ్మను అలంకరించే వివిధ పుష్పాలను అంతర్జాలం ద్వారా సేకరించి ఒక పట్టిక తయారుచేయండి.



# 6. సామెతలు

**పాఠంలోకి ప్రవేశించేముందు:**

 +  + ఏల? = ......................................

 + ఉండగానే +  + చక్కబెట్టుకోవాలి = ........................

పెద్దలు అనుభవంతో, ఆలంకారికంగా చెప్పిన మాటలే సామెతలు. విషయాన్ని తక్కువ మాటలలో చమత్కారంగా, మనస్సుకు సూటిగా తాకేలా చెబుతుంది సామెత.

సామ్యత (పోలిక) అనేది సామెతగా మారి ఉండవచ్చనేది పలువురి అభిప్రాయం. సాధారణంగా ఒక ఉదాహరణతో లేదా పోలికతో చెబితే బాగా అర్థమవుతాయి. దానికి తోడు లయ లేదా ప్రాస జోడైతే ఎల్లప్పుడు మనస్సులో నిలిచిపోతాయి. ఆయా సందర్భాలలో చటుక్కున గుర్తుకు వచ్చి త్రోవకు మళ్ళిస్తాయి.

అన్ని విషయాలు బయటకు చెబితే అపాయం అని చెప్పడానికి రామాయణంలోని ఉదాహరణతో...

**'ఇంటిగుట్టు లంకకు చేటు'–** అనే సామెత చెబుతారు. అంటే రావణాసురుని నాభిలో అమృతభాండం ఉన్నదనే రహస్యం వెల్లడి అయిన కారణంగా రావణుడు సంహరింపబడటం జరిగింది. లంకకు కీడు వాటిల్లింది.

అలాగే ముంజేతి కంకణానికి అద్దమేల? అంటే కంటికెదురుగా కనిపించే వాటికి నిదర్శనాలెందుకు అని అర్థం. ఇదే సామెతను ఇదే అర్థంలో మరాఠీ భాషలో हातच्या कंकणाला आरसा कशाला (హతాచా కాంకణాలా ఆర్శా కశాలా?) అంటారు.

అట్టిదే 'కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు'

- खोदा पहाड निकला चूहा
- डोंगर पोखरून उंदीर काढणे

ఎంతో శ్రమపడ్డాక చాలా చిన్న ఫలితమో అసలేమీ దక్కక పోవటమో జరగటాన్ని ఈ సామెతతో సూచిస్తారు.

'బొడ్లో డబ్బులు బొడ్డులో ఉండాలి

పిల్లవాడు దుడ్డులా ఉండాలి'.

అంటే బొడ్డు దగ్గర చీరలో దోపుకున్న డబ్బు ఖర్చవ్వ కూడదు, కానీ పిల్లవాడు మాత్రం పుష్టిగా ఉండాలి. శ్రమ లేదా ధనం వ్యయం కాకుండా అన్నీ జరగాలనే అర్థంలో దీనిని ఉపయోగిస్తారు. ఇదే అర్థంలో ఆంగ్లంలో "Want the cake and eat it too" అనే సామెత ఉంది.

కుటుంబం, సంఘం, సంస్కృతి, వాణిజ్యం, వృత్తులు, హాస్యం ఇలా అనేక విషయాలకు సంబంధించిన సామెతలు భాషలన్నింటిలో ఉంటాయి. కథాసరిత్సాగరం, పంచతంత్ర కథలు మొదలగు కథల ఆధారంగా అనేక సామెతలు పుట్టాయి. ఉదా: 'మంచి చేసిన ముంగిసకి మరణం వచ్చినట్లు" దీనికి సంబంధించి కింది కథను చదువుదాం. పూర్వం ఒక గ్రామంలో దేవశర్మ దంపతులు నివసించే వారు. ఒకరోజు దేవశర్మ బిడ్డను ఉయ్యాలలో పడుకోబెట్టి నీళ్ళకు వెళ్ళింది. ఆ సమయంలో ఒక పాము ఉయ్యాల దగ్గరకు వచ్చి పడగెత్తింది. అది చూచిన దేవశర్మ పెంపుడు ముంగిస బిడ్డను కాపాడటానికై పాముతో పోరాడింది. దేవశర్మ భార్య నీటిబిందెతో గుమ్మంలోకి రాగానే ముంగిస ఎదురైంది. ముంగిస మూతికి అంటిన రక్తంచూచి ముంగిస, బిడ్డకు హాని చేసిందని తలంచింది. భయంతో, కోపంతో

బరువైన నీటి బిందెను ముంగిసపైకి విసరింది. తరువాత లోపలికి వెళ్ళి చూచి నిజాన్ని తెలుసుకొని బాధపడింది. ఎంతో లోకానుభవం రంగరించి మన పూర్వీకులు చెప్పినవే ఈ సామెతలు. ఇవి తరతరాలుగా దైనందిన జీవనంలో పూలదండలో దారంలా సమ్మిళితమై ఒదిగి వున్నాయి. ఇవి భాషకు వన్నెను, అలంకారాన్ని చేకూరుస్తాయనడంలో సందేహం లేదు.

---

**I. వినండి–సంభాషించండి.**

1. సామెతలను గూర్చి ఎప్పుడైనా విన్నావా?
2. సామెతల వలన లాభమేమి?
3. సామెతలు ఏయే భాషలలో గలవు?
4. మీకు తెలిసిన కొన్ని సామెతలను చెప్పండి.

**II. చదవండి–ఆలోచించండి–రాయండి.**

**అ. పదజాలం పెంపొందించుకుందాం.**

చమత్కారం = అబ్బురపాటు; రంగరించుట = ద్రవముచేర్చి వ్రేలితో మెదపుట; సమ్మిళితము = కలిసిపోవు; దైనందిన జీవనం = నిత్య జీవితం.


**ఆ. చర్చించండి–రాయండి.**

1. సామెత – నిర్వచనం
2. సామెతను గూర్చి పెద్దల అభిప్రాయం.
3. 'ముంజేతి కంకణానికి అద్దమేల' – అనుసామెతకు అర్థం.
4. 'కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు' – అను సామెతను మరాఠీ భాషలో ఇలా అంటారు.
5. 'బొడ్లో డబ్బులు బొడ్లో ఉండాలి' – అను సామెత అర్థమును వివరించండి.
6. సామెతలు ఒదిగి ఉన్నవిధం.

**III. కృత్యం:**

**పాఠ్యభాగంలోని కింది పరిచ్ఛేదాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

**అ. కింది వాక్యాలను సరైన క్రమంలో అమర్చి రాయండి.**




1. సామ్యత అనేదే సామెతగా మారి ఉండవచ్చనేది పలువురి అభిప్రాయం.
2. లంకకు కీడు వాటిల్లింది.
3. 'ఇంటిగుట్టు లంకకు చేటు'
4. పెద్దలు అనుభవంతో అలంకారికంగా చెప్పిన మాటలే సామెతలు.

________________________________________

________________________________________

________________________________________

________________________________________

పుట సంఖ్య 50....లో ''పెద్దలు అనుభవంతో.................... లంకకు కీడు వాటిల్లింది'' వరకు.

ఆ. కింది పదాలను వాటి సమానార్థములతో జతపరచండి.

| 'క' వర్గము | | 'చ' వర్గము |
|---|---|---|
| 1. నాభి | ( ) | (అ) వెంటనే |
| 2. చటుక్కున | ( ) | (ఆ) రహస్యము |
| 3. త్రోవ | ( ) | (ఇ) బొడ్డు |
| 4. గుట్టు | ( ) | (ఈ) దారి |

ఇ. స్వీయస్పందన:

సామెతల ప్రాముఖ్యతను గూర్చి నీ అభిప్రాయాన్ని 6-8 వాక్యాల్లో తెలియజేయి.

## IV. భాషావగాహన:

కింది వాక్యాల్లోని వాక్యాంగములను గుర్తించి రాయండి.

1. రాముడు రావణుని సంహరించాడు.
2. పెద్దలు సామెతలను అనుభవంతో చెప్పారు.
3. సామెతలు భాషకు వన్నెను చేకూరుస్తాయి.

## V. సృజనాత్మకత:

1. సామెతల పుట్టుపూర్వోత్తరాలను గూర్చి అంతర్జాలం సహాయంతో తెలుసుకోండి.
2. సామెతలు లేదా అర్థాలతో కింది పట్టికను పూరించండి.

| తెలుగు | మరాఠీ | ఇంగ్లీషు |
|---|---|---|
| మొక్కై వంగనిది మ్రానై వంగునా | | |
| | अति घाई संकटात जाई/नेई | Haste makes Waste |
| ఉన్న మాటంటే ఉలుకెక్కువ | | |
| | घरोघरी मातीच्या चुली | |
| | खाण तशी माती | |
| ఓడ ఎక్కేదాక ఓడమల్లయ్య<br>ఓడ దిగినాక బోడిమల్లయ్య | कामा पुरता मामा | |

## భాషా కౌశల్యాలు (మౌఖికం) - చర్చ

- విద్యార్థులచే రెండు గ్రూపులుగా గాని, వ్యక్తిగతంగా గాని ఈ కృత్యం చేయించవలెను.
- గ్రూపుగా చేస్తే వారిలో ఒకరిని నాయకుడిగా ఎన్నుకోమనాలి.
- స్వల్ప కాలవ్యవధి ఇవ్వాలి.
- ఒకే విషయాన్ని ఇచ్చి వేర్వేరుగా చర్చించుకోవాలి.
- నాయకుడు వచ్చి తమ గ్రూపు వారి అభిప్రాయాలు చెప్పాలి.
- వ్యక్తిగతంగా అయితే ఎవరి అభిప్రాయాలు వారు చెప్పాలి.

చర్చించవలసిన అంశం.

**నీకు నచ్చిన వ్యక్తి.... ఎందుకు?**

ప్రాజెక్టు పని: వివిధ రకాల సామెతలను వివిధ భాషల్లో అంతర్జాలం సహాయంతో సేకరించి, ఒక ఆల్బమ్ తయారు చేయండి.

**అభ్యాసం:**

ఆరోగ్య తనిఖీ కొరకు పాఠశాలకు వచ్చిన వైద్యుడు మరియు విద్యార్థి మధ్య జరిగిన సంభాషణ కింది అంశాల ఆధారంగా రాయండి..

**విద్యార్థి** : నమస్కారం డాక్టరు గారు.

**వైద్యుడు** : నమస్కారం రా, బాబూ! నీ పేరేమిటి?

**విద్యార్థి** : నా పేరు వినోద్, డాక్టర్

**వైద్యుడు** : నీకు ఆరోగ్య పరంగా ఏమైనా సమస్య ఉన్నదా?

**వినోద్** : నాకు బోర్డు మీద రాసిన అక్షరాలు సరిగ్గా కనిపించడం లేదు డాక్టర్.

**వైద్యుడు** : ______________________________

**వినోద్** : ______________________________

## భాష-సౌందర్యం.


**కింది సామెతలను పూరించండి.**



_______ చేసే వాడికి ఆరునెలలు

_______ వాడికి అర నిమిషం

_______ పోయి మద్దెలతో మొరపెట్టుకున్నట్లు



_______ ని చూచి

నక్క _______ పెట్టుకున్నట్లు





తాను దూర సందులేదు మెడకొక _______



# 7. ఏరు నిద్దరోయింది

**పాఠంలోకి ప్రవేశించేముందు:**

అమాయకత్వానికి మరోపేరు పరమానందయ్య శిష్యులు. ఆ శిష్యులు చేసే పనులు నవ్వు తెప్పిస్తాయి. శిష్యులెంత తెలివి తక్కువగా ప్రవర్తించినా గురువుకు కోపంరాదు. సహనానికీ, శాంతానికీ మారు పేరే ఆయన. ఆయనకు శిష్యులంటే వల్లమాలిన ప్రేమ. వీరి కథలే పరమానందయ్య శిష్యుల కథలు. ఇప్పుడు ఆ కథలలోని ఒక కథను చదువుదాం.

---

పరమానందయ్యగారికి శుభకార్యం జరపవలసి వచ్చింది. అందుకని చుట్టు పక్కల గ్రామాలకు వెళ్ళి, ధన, కనక, వస్తు వాహనాలు, విరాళాలు సేకరించుకు రావాలని శిష్యులు పన్నెండు మందిని వెంటబెట్టుకుని బయలుదేరారు. శిష్యులంటే వీరికి పంచ ప్రాణాలూ. వీరులేనిదే ఆయనుండలేరు. నాలుగయిదు గ్రామాలు తిరిగేసరికి వీరికి విరాళాలు బాగానే ముట్టాయి. అదికాక అప్పటికే సాయంత్రమయి పోయింది. తొందరగా మఠం చేరుకోకపోతే చీకటి పడిపోతుందని వాళ్లంతా గబగబ నడవసాగారు.

త్రోవలో ఏరు అడ్డమొచ్చింది. అది మోకాలిలోతు మాత్రమే ప్రవహిస్తూంది. దానిని చూసేసరికి నందుడికి కోపమొచ్చింది. "ఈ ఏటికేమయినా బుద్ధుందా? మా గురువుగారితో కలిసి శిష్యులం వస్తూంటే మా ప్రయాణం ఆపాలనే దుర్బుద్ధేమిటి దీనికి? గురువుగారన్నా భయం లేదు. మూటలు మోసుకుంటూ అలసిపోయి వచ్చామన్న ఆలోచన లేదు" అనుకుని "గురువుగారూ! మీరు హాయిగా విశ్రాంతి తీసుకోండి అంటూ గురువుగారికి విశ్రాంతి యిచ్చారు. పుల్లయ్యని పిలిచి కాగడా వెలిగించమన్నాడు." "ఎందుకూ? అడిగాడతను. "చురకెయ్యడానికి" "ఎవరికీ" "ఏరుకి"

అతను కాగడా తయారుచేసి మంట అంటించాడు. ఆ కాగడా పట్టుకుని నందుడు పిల్లిలా నిశ్శబ్దంగా ఏటిలోకి వెళ్లాడు. చటుక్కున ఆ కాగడాని ఏటి నీటిలో ముంచాడు. తక్షణం అది చుయ్‌మని శబ్దం చేసింది. ఆ శిష్యుడు త్రుళ్ళిపడి – బెదిరిపోయి... "బాబోయ్..." అంటూ పరుగెత్తుతూ... పడుతూ... లేస్తూ... గురువుగారి ప్రక్కన పడ్డాడు.

"ఏమయిందిరా?" అడిగాడు గోవిందం. "ఏరు నిద్దరోతుందేమో అని చురకెయ్యబోయానా? అది పడుకోలేదురేయ్........ మెలుకువగానే ఉంది. నేను వాతపెట్టబోతుంటే పగపట్టిన పాములా బుస్సుమని తన పెద్ద పెద్ద కెరటాలతో నన్ను కాటేసిందిరా. బతికుంటే బలుసాకు తినొచ్చని... చచ్చిపోతే అందరి మధ్యా ధైర్యంగా ఆనందంగా చద్దామని ప్రాణాలకి తెగించి పరుగెత్తుకొచ్చేసేనురా".. అంటూ వణికిపోతూ... భోరుమని ఏడిచేశాడు. అతని వళ్లంతా చెమటలు పట్టేసింది.

అప్పుడటునుంచొక యువకుడు గుర్రం మీద స్వారీ చేస్తూ ఏరుదాటడం చూసిన వారి ఆశ్చర్యానికి మేరలేకపోయింది. "ఎంత ధైర్యంగా ఎంత నేర్పుతో వస్తున్నాడో! ఏరు నిద్దరోతూంది కామోసు. వాడినేమీ అనలేదు" – అనుకుని – 'ఇదే మంచి తరుణం. ఏరు నిద్దరోతూందేమో చూసిరా. మనమూ యిదే సందని దాటేద్దాం' అన్నాడు పుల్లయ్య.

ఏరు నిద్రపోతూందేమో చూసిరావడానికి నందుడు అడుగులో అడుగేసుకుంటూ నిశ్శబ్దంగా ఒడ్డుకి వెళ్ళాడు. మెల్లగా.. చప్పుడు చేయకుండా... తన చేతిలోని కాగడాను ముంచాడు. కాగడాకి నిప్పు లేదు కనుక నీళ్ళు ఏ శబ్దము చేయలేదు. ఏటి నుంచి ఏ శబ్దము రాకపోయేసరికి తను పరుగు పరుగున తనవారి దగ్గరకొచ్చి – ఏరు నిద్దరపోతూంది. ఇదే సమయం. మనం దాన్ని దాటెయ్యాలి. అందరూ తయారవండి" అని హడావుడి చేశాడు.

ఎలాగైతేనేం మూటలన్నీ తీసుకుని సముద్రం దాటినంత హడావుడి చేసి పరమానందయ్య శిష్యులు అవతలి ఒడ్డు చేరారు.

అప్పుడు – గోవిందుడు హఠాత్తుగా కేకవేశాడు.

"ఆగండొరేయ్-గోల చేయకండి అందరూ వరసగా నిలబడండి. అందరూ నిశ్శబ్దమై వరసలో నిలబడ్డారు.

"ఎందుకు?" అని అడిగాడు. పుల్లయ్య

"నాకనుమానంగా ఉంది."

"ఏమానుమానం? దేని గురించి?"

"మనం అందరమూ యివతలి ఒడ్డుకి వచ్చామో, లేదో అనా" ఐతే యిప్పుడేం చెయ్యాలి?" మనం పన్నెండుమందిమి కదా! ఉన్నామో లేదో లెక్కెట్టుకుందాం "ఆ" "లెక్కెట్టుకుందాం" అని అతను ఒక్కొక్కరిని లెక్కట్టడం మొదలు పెట్టాడు. పదకొండుమంది వచ్చారు.

"బాబోయ్.. ఒకళ్ళు తక్కువస్తున్నార్రోయ్" గావు కేక పెట్టాడతను.

"అవతలి ఒడ్డున ఉండిపోయాడేమో"

"లేదు. నేను వెనక్కు తిరిగి చూశాను కదా చివరిసారి.."

"మరయితే ఏమయ్యాడు?

"ఏరు మింగేసిందన్నమాట"

"ఆ మాట చెప్పేసరికందరూ భోరున ఏడుస్తూ శాపనార్థాలు పెట్టసాగారు".

ఆవైపుగా వస్తున్న ఒకరైతు ఇది చూశాడు. సంగతి ఏమిటా అని ఆరా తీసాడు.

మీ వాడిని నేను బ్రతికిస్తాను అంటూ కర్రతో నేలమీదొక గీత గీశాడు.

మీరొక్కక్కరు ఒకటి... రెండు... మూడు అని అంకెలు చెప్తూ ఈ గీతని దాటండి అన్నాడు.

మొదటి వాడు ఒకటి.. రెండవ వాడు ... రెండు అంటూ చివరివాడు పన్నెండు అని గీత మీద నుంచి దాటారు. శిష్యుల ఆశ్చర్యానికి అంతులేదు.

తమ స్నేహితుడు తిరిగి వచ్చాడన్న ఆనందంతో ఉన్న మూటలన్నీ రైతుకి సమర్పించి నమస్కారాలు పెట్టారు.

ఆ తర్వాత నిద్ర నుంచి మేల్కొన్న గురువుగారు విషయం తెలుసుకున్నారు. వాళ్ళ తెలివి తక్కువ తనానికి నెత్తి కొట్టుకున్నారు.

---

## I. వినండి-సంభాషించండి.

1. మీరు చదివిన హాస్య కథల పేర్లు తెలపండి.
2. తెనాలి రామకృష్ణుని గూర్చి విన్నారా? ఒక కథను చెప్పండి.
3. సినిమాలు, సర్కస్‌లలో హాస్య సన్నివేశాలను చూపించడానికి కారణం ఏమిటి?

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ. పదజాలం పెంపొందించుకుందాం.

విరాళాలు = చందాలు; తరుణం = అవకాశం; దుర్బుద్ధి = చెడ్డబుద్ధి; తక్షణం = వెంటనే;
ఆరాతీయు = గుట్టు తెలుసుకొను.

### ఆ. చర్చించండి-రాయండి.

1. పరమానందయ్యగారు చుట్టు ప్రక్కల గ్రామాలకు వెళ్ళడానికి కారణం.
2. కాగడా శబ్దం చేయక పోవడానికి కారణం.
3. శిష్యులు ఏరు దాటిన విధం.
4. రైతు శిష్యులతో అన్న విషయం.
5. నందుడికి కోపం రావడానికి కారణం.
6. గోవిందుడు లెక్కపెడదామనడానికి కారణం.
7. రైతు శిష్యులను ఆశ్చర్యపరిచిన విధం.
8. ఏరు నిద్దురోతుందని శిష్యుడు నిర్ధారించడానికి కారణం.

## III. కృత్యం:

**పాఠ్యభాగంలోని కింది పరిచ్ఛేదాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**




**అ. తప్పు, ఒప్పులను గుర్తించి రాయండి.**

1. తన చేతిలోని కాగడాను ముంచాడు. ( )
2. పరమానందయ్య శిష్యులు అవతలి ఒడ్డు చేరారు. ( )
3. ఏరు నిద్దరోతుందేమో చూసి రావడానికి పుల్లయ్య వెళ్ళాడు. ( )
4. కాగడాకి నిప్పు ఉన్నది కనుక నీళ్ళు ఏ శబ్దము చేయలేదు. ( )

| |
|---|
| 'అప్పుడటునుంచొక యువకుడు ...... అవతలి ఒడ్డు చేరారు' వరకు. |

**ఆ. సొంత వాక్యాల్లో ఉపయోగించి రాయండి.**

1) హడావుడి చేయు 2. అడుగులో అడుగు వేయు.

**ఇ. స్వీయస్పందన:**

ఏరు నిద్దరోతుందని నందుడు గ్రహించిన విధం మీ సొంత మాటల్లో రాయండి.

## IV. భాషావగాహన:

**అ. కింది వాక్యంలోని గీతగీయబడిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1. నేను వెనక్కు తిరిగి చూశాను.

| నేను | చూశాను |
|---|---|
| | |

2. కింది పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

| అప్పుడు | గోవిందుడు | హఠాత్తుగా | కేకవేశాడు |
|---|---|---|---|
| ↓ | ↓ | ↓ | ↓ |
| | | | |

**ఆ. కింది వాక్యాలలో గీతగీయబడిన ప్రత్యయాలు ఏ విభక్తులో రాయండి.**

1. వీరికి విరాళాలు బాగానే ముట్టాయి. [ ]
2. మీ వాడిని నేను బ్రతికిస్తాను. [ ]

**ఇ. కింది వాటిలో సామాన్య, సంయుక్త వాక్యాలు గుర్తించండి.**

1. కాగడానికి నిప్పు లేదు కనుక నీళ్ళు ఏ శబ్దము చేయలేదు. [ ]
2. నందుడు నిశ్శబ్దముగా ఏటిలోనికి దిగాడు. [ ]
3. పరమానందయ్యగారు ధన, కనక, వస్తు, వాహనాలు సేకరించారు. [ ]

## V. సృజనాత్మకత:-

1. నీకు తెలిసిన ఇతర భాషలలోని (హిందీ, ఇంగ్లీషు, మరాఠీ) హాస్యకథలను తెలుగులోకి అనువదించు.
2. హాస్యాన్ని కలిగింపజేసే కొన్ని చిత్రాలను సేకరించి ఆల్బమ్ వలె తయారు చేయండి.

**ఉపాధ్యాయులకు సూచన:** హాస్యకథలను చదివి వినిపించండి. వాటిలోని రసాస్వాదన గ్రహించునట్లు చూడండి.



# 8. అసలు లోపం

**పాఠంలోకి ప్రవేశించేముందు:**



- 'తాబేలు – కుందేలు' పరుగుపందెం కథ మీకు చిన్నప్పటి నుండి తెలిసిందే కదా!
- ఆ కథ ఏయే నీతులను సూచిస్తుంది?

ఇప్పుడు రాము, రాజుల గురించి తెలుసుకుందామా!

రంగయ్య రాజమ్మలకు ఇద్దరు కొడుకులు రాము, రాజు. రాజుకు చిన్నతనంలోనే పోలియో వచ్చింది. అందువల్ల సరిగా నడవలేడు. కర్రల సహాయంతో నడుస్తాడు. రంగయ్య, రాజమ్మలకి రాజు గురించిన దిగులు తప్ప మరే ఇతర కొరత లేదు.

ఒకనాడు రంగయ్య, రాజమ్మ గుడికి వెళ్ళారు. ఆ సమయంలో రాజు మేనమామ శివయ్య వచ్చాడు. రాము మంచం మీద పడుకొని గారెలు తింటూ ఏదో పుస్తకం చదువుతున్నాడు.

శివయ్య సంచి కింద పెడుతూ "ఏరా రాము! అమ్మ నాన్న లేరా?" అన్నాడు.

"లేరు మామయ్య! గుడికి వెళ్ళారు" అన్నాడు పడుకొనే.

"ఇష్షు" అంటూ సంచి క్రింద పెట్టాడు. "కొంచెం మంచి నీళ్లు ఇవ్వు" అన్నాడు మేనమామ.

"రాజా" పిలిచాడు రాము.

దొడ్లో కోళ్లకి గింజలు వేస్తున్న రాజు వచ్చాడు. "ఏమిటన్నయ్యా" అన్నాడు.

"మామయ్య వచ్చాడు. మంచినీళ్లు తీసుకురా!" అన్నాడు.

రాజు లోపలికి వెళ్ళి మంచినీళ్లతోపాటు తల్లి చేసి ఉంచిన గారెలు కూడా పళ్లెంలో తెచ్చాడు.

"అత్త ఎలా ఉంది మామయ్య?" అని అడిగాడు రాజు. బాగుందన్నట్టు తలూపాడు శివయ్య.

"రంగయ్యగారూ" ఎవరో పిలిచారు. రాజు వెళ్ళాడు. తండ్రి లేడని చెప్పి వారిని విషయం అడిగి పంపాడు.

ఇంతలో ఆవు అరుపు వినిపించింది. వెళ్ళి ఆవుకి గడ్డి వేసి, దూడను వదలి వచ్చాడు.

మంచినీళ్లు రాగా, ట్యూబ్ సహాయంతో తొట్టి నింపసాగాడు.

"ధర్మం బాబూ" అంటూ ఓపేదవాడు వచ్చాడు. రాజు గుప్పెడు బియ్యం తెచ్చి ఆ వృద్ధుడికి వేశాడు. పక్కింటి రామనాథం పేపరుకై రాగా ఇచ్చి పంపాడు.

కూరగాయలు, చాకు, ఒక పళ్ళెంలో తీసుకొని మేనమామ వద్దకు వచ్చి చంకలోని కట్టలు పక్కనపెట్టి కూర్చుని కుశల ప్రశ్నలడుగుతూ, కూరలు తరగసాగాడు తల్లికి సాయం అవుతుందనే ఉద్దేశ్యంతో.

ఇంతలో తల్లి, తండ్రి గుడినుంచి వచ్చారు. అన్నని చూసి రాజమ్మ మొహం వికసించింది.

"ఎప్పుడొచ్చావు అన్నయ్యా? ఎలా ఉన్నారు?" అంది. "అంతా బాగే. మీరెలా ఉన్నారు?" అన్నాడు కుశలం అడుగుతూ శివయ్య.

"అంతా బాగానే వున్నాం. పిల్లవాని గురించిన దిగులుతప్ప" అంది విచారంగా.

"ఏమయ్యింది రాముకి" అన్నాడు శివయ్య.

"రాముకేమీ కాలేదు. నా దిగులంతా రాజు గురించే" అంది.

"ఏం రాజుకేమయ్యింది?" అన్నాడు.

"ఏమిటన్నయ్యా అలా అడుగుతావు. కళ్ళముందర వాడి కొరత చూస్తూ కూడా" అంది నిష్ఠూరంగా రాజమ్మ.

"నాకేం అలా అనిపించటం లేదే. నేను వచ్చినప్పటి నుంచి చూస్తున్నాను. వాడు అన్ని పనులూ మనలాగే, ఇంకా చెప్పాలంటే మనకంటే బాగా చేస్తున్నాడు. నువ్వు దిగులు పడాల్సింది రాము గురించే."

"ఏం రాముకేమయ్యింది" అంది ఆశ్చర్యంగా, వాడికేం లోటు?"

"మనిషికేమీ లేదు లోటు. కానీ వాడి అసలు కొరతల్లా మనస్సుది. నేను వచ్చినప్పటినుంచీ మంచం పట్టిన రోగిలా లేవకుండా, రాము ఒక్కడే కష్టపడి అన్ని పనులూ చేస్తున్నా ఏమాత్రం పట్టించుకోకుండా, దయలేకుండా, చుట్టాన్ని, పెద్దవాడిని అయిన నన్ను ఏమాత్రం గౌరవించకుండా సరిగ్గా పలుకరించకుండా, దేవుడిచ్చిన అవయవాలను ఉపయోగించుకోకుండా అలా పడుకునే ఉన్నాడు. కానీ రాజు అలా కాదు. తన లోపాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా అన్ని పనులూ చేస్తున్నాడు. అంతేకాదు. వాడిలో భూతదయ, కార్యశక్తి, సహాయగుణం, బంధుప్రీతి ఇవన్నీ ఉన్నాయి. అందువల్ల రాములోనే అసలైన లోపం ఉంది. కాబట్టి వాడి గురించి జాలిపడు, చేతనయితేమార్చు." అన్నాడు శివయ్య.

శివయ్య మాటలలోని సత్యాన్ని రంగయ్య, రాజమ్మలు గ్రహించారు. కర్తవ్యాన్ని తెలుసుకున్నారు.

## I. వినండి-సంభాషించండి.

1. లోపం- అంటే ఏమిటి ?
2. మనిషి ఏయే సందర్భాలలో కర్రల సాయంతో నడుస్తాడు ?
3. కృత్రిమ కాళ్ళతో నాట్యం చేసి పేరు పొందిన సుధా చంద్రన్ గూర్చి మిత్రులతో సంభాషించండి.

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.


### అ. పదజాలం పెంపొందించుకుందాం.

కొరత = తక్కువ; కుశలం = క్షేమం; లోటు = తక్కువ; భూతదయ = ప్రాణుల పట్ల దయ; ప్రీతి = ఇష్టము.

### ఆ. చర్చించండి-రాయండి.


1. శివయ్య రాముని ప్రశ్నించిన విధం.
2. రాజు కూరలు తరగడానికి కారణం.
3. రాజు మేనమామకు అతిథి మర్యాదలు చేసిన విధం.
4. శివయ్య తన చెల్లెలితో దిగులుపడాల్సింది రాము గురించే అనడానికి కారణం.
5. రాజు కర్రల సహాయంతో నడుస్తూ పనులు చేయటానికి కారణం.

### ఇ. ఎవరు, ఎవరితో అన్నారు.



**III. కృత్యం:**

**పాఠ్యభాగంలోని కింది పరిచ్ఛేదాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు రాయండి.**




"మనిషికేమీ లేదు లోటు........ ....... కర్తవ్యాన్ని తెలుసుకున్నారు" వరకు




**ఆ. కింది పదాలకు వాచకాలు రాయండి.**

1) రాము ______ 2) మామయ్య ______

3) రాజమ్మ ______ 4) ఆవు ______

**ఇ. స్వీయవ్యక్తీకరణ:**

రాములో లోపం ఉందని శివయ్య చెప్పటం ఎంత వరకు సరియైనది– మీ అభిప్రాయాన్ని వ్యక్తం చేయండి.

## IV. భాషావగాహన

**అ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో గుర్తించండి.**

1. నేను వచ్చినప్పటి నుంచి మంచం పట్టిన రోగిలా లేవకుండా ఉన్నాడు.
2. వాడు అన్ని పనులు మనకంటే బాగా చేస్తున్నాడు

**ఆ. గుర్తించిన ప్రత్యయాలకు విభక్తులు రాయండి.**

1. రామనాథం పేపర్‌కై వచ్చాడు. – ______
2. రాజు దూడను వదిలాడు. – ______
3. నువ్వు రాజు గురించి దిగులు పడాలి. – ______
4. మంచి నీళ్ళతో గారెలు కూడా తెచ్చాడు. – ______
5. రాజులో భూతదయ, కార్యశక్తి ఉన్నాయి. – ______

## V. సృజనాత్మకత:

1. ఏయే వ్యాధులు సంక్రమించడంవల్ల అవయవాలు పనిచేయవు– అంతర్జాలం ద్వారా సమాచారం సేకరించండి.
2. పోలియో వ్యాధి నిర్మూలనకై ప్రభుత్వం ఎటువంటి జాగ్రత్తలను తీసుకుంటున్నది?
3. పోలియో వ్యాధి నిర్మూలనకై, జనజాగృతికై ఎటువంటి చర్యలు చేపట్టవచ్చో ఫ్ల కార్డుల (కర్రతో గూడిన ఫలకం) ద్వారా ప్రదర్శించండి.

- **భాషాకౌశల్యాలు – మౌఖికం; శ్రవణం, ఉక్త లేఖనం**

1. కుశల ప్రశ్నలు
2. కర్తవ్యం
3. కార్యశక్తి
4. కూరగాయలు

- **కింది పదాలకు అర్థాలను రాసి, 'నా నిఘంటువు'ను తయారుచేయండి. ('అ'కారాది క్రమంలో)**

ఆంగ్లం, ఖాయం, ఆసక్తి, అభినందించుట, మేధావి, ఆదేశించుట, దర్పము, హాసనము, మన్నించుట, నిర్లక్ష్యం, ఉల్లంఘించుట, ఆందోళన, ఆత్రుత, తాపత్రయం, కృతజ్ఞతలు, సంక్షిప్తం, సమాచారం, పరిభ్రమించుట, ఘనత, ప్రగతి, సునాయసం, వెలికి, అబ్బురపరచుట, ప్రశంస, తరుణం.

| | | |
|---|---|---|
| అబ్బురపరచుట = ఆశ్చర్యపరచుట | ఖ | మ |
| అభినందించుట = ప్రశంసించుట | ఘ | వ |
| ఆంగ్లం = ఇంగ్లీషు | త | స |
| ఆ | ద | హ |
| ఉ | న | |
| క | ప | |

## భాషాకౌశల్యాలు (మౌఖికం) – స్వీయ అనుభవం

ఏదైనా ప్రదేశం, ఉత్సవం, సంఘటన మొదలగు వాటిని చూచినపుడు ఒక విధమైన అనుభూతిని పొందడం సహజం. దీనినే స్వీయ అనుభవం అంటారు. దానిని గూర్చి స్పష్టంగా ఆత్మవిశ్వాసంతో చెప్పగలగడం, ఒక నేర్పు. ఇది జీవితంలో ఎంతో ఉపయోగపడుతుంది.



ఇప్పుడు లక్ష్మి ముంబయిలో పాల్గొన్న బతుకమ్మ సంబరాల గురించి తన స్వీయ అనుభవాన్ని అంశాల ఆధారంగా ఏవిధంగా రాసిందో చూద్దామా!

**అంశాలు :**

- సొంత ఊరిలో బతుకమ్మ సంబరాల జ్ఞాపకాలు.
- ముంబయిలో బతుకమ్మలాడే అవకాశం.
- తద్వారా కలిగిన స్వీయ అనుభవాలు...

దేశంలో ఉన్నపుడు బతుకమ్మ పండగొస్తే సంబురమే సంబురం. ఆ పదిరోజులు ఎట్లాబోయేవో తెలుసేవేగాదు. బొడ్డెమ్మలు, బతుకమ్మలు గల్లీగల్లీలో ఆడేవాళ్ళం. పగటిపూట పూలు తెంపకరావడం, సాయంత్రంయాల ఇగ బతకమ్మను పేర్చుడు, ఆడుడూ, పాడుడూ ఒకటే సందడి.

ముంబై వచ్చినాంక దాదాపు ఫుల్‌స్టాప్ అయిపోయింది. ఈడసోటూ లేదూ, మా ఇంటి కాడ బతుకమ్మ ఆడే దోస్తులూ లేరు. కానీ రెండేళ్ళ కిందట కామ్‌గార్ స్టేడియంలో బతుకమ్మలు ఆడుతున్నారని తెలిసి దొరికిన పూలతో మాయమ్మ, నేను, మా సెల్లి బతుకమ్మలు పేర్చి అందరితో పాటు బతుకమ్మల నెత్తుకొని ఊరేగింపులో కలిసి కామ్‌గార్ స్టేడియం చేరినాం. మస్తుసేపు బతుకమ్మలను ఆడుకున్నాం. పాటలు పాడుకున్నాం. కామ్‌గార్ స్టేడియంలో ఎటుచూసినా బతుకమ్మలే. ఎటుచూసినా తెలుగోళ్లే. మస్తుగనిపించింది. ఆ సంప్రదాయ వేషధారణ, తెలుగు నుడికారం చూస్తే అబ్బో హైదరాబాదు యాదికొచ్చింది.

**అభ్యాసం:**

కింది అంశాల ఆధారంగా నీవు చూచిన 'వైజ్ఞానిక ప్రదర్శన'ను గూర్చి నీ స్వీయ అనుభవమును రాయి.

**అంశాలు:**

- చూచిన వైజ్ఞానిక ప్రదర్శన
- తరగతి పిల్లలతో కలిసి సందర్శించుట.
- ప్రదర్శన వలన కలుగు లాభములు
- ప్రదర్శన ద్వారా నీకు కలిగిన స్వీయ అనుభవము.

**అంతర్జాలంలో వెదుకుదాం**
**అదనపు సమాచారంలో సేకరిద్దాం**

- వివిధ రంగాల్లో రాణించిన దివ్యాంగుల వివరాలను అంతర్జాలం ద్వారా సేకరించండి.

# 9. ఏకాగ్రత

**ప్రకాశపఠనం:**

**''నీ ధ్యేయంలో నీవు నెగ్గాలంటే నీకు ఏకాగ్రచిత్తంతో కూడిన అంకిత భావం ఉండాలి''.**

**''ఏకాగ్రత అనునది మానవునిలో ఉత్కృష్టమైన ఉత్తమ సామర్థ్యాలన్నింటికి మూలం''.**

**''చేతిలోవున్న పనిమీద మీ మొత్తం ఆలోచనలను కేంద్రీకరించండి. సూర్యకిరణాలను ఏకోన్ముఖం చేస్తే తప్ప వస్తువును కాల్చలేవు''.**

పై ఉద్ధార వాక్యాలను చదివి అర్థం చేసుకున్నారు కదా! ఏకాగ్రతతో ఎన్నో సాధించవచ్చు. అట్టి ఏకాగ్రతను ఎలా అలవరచుకోవాలో **డా॥ బి.వి. పట్టాభిరాంగారు** నేర్పుతారు. నేర్చుకుందామా!

---

ఆ మధ్య మా క్లినిక్‌కు ఒక యువకుడు వచ్చాడు. చదువులో తనకు ఏకాగ్రత పెంపొందించుకొనేందుకు సహాయం చేయమని కోరాడు. అతను ఏవో పోటీ పరీక్షలు వ్రాయబోతున్నాడు. పరిచయం చేసుకున్న తరువాత అతనిని ఓ ప్రశ్న అడిగాను.

''అయితే చదువులో తగినంత ఏకాగ్రతలేదని భావిస్తున్నా వన్నమాట''!

''అవును సార్. కొంచెం లేకపోటవం కాదు, బొత్తిగా సున్నా సార్. పుస్తకాలు ముందేసుకొని రెండు గంటలు కూర్చుంటాను. కాని సబ్జెక్టుమీద ఏకాగ్రత కుదిరితే ఒట్టు. మనసు ఎక్కడెక్కడో తిరుగుతుంటుంది. నాకే ఇలా ఎందుకు జరుగుతుందో కారణం తెలియటంలేదు సార్'' అన్నాడు విచారవదనంతో.

''ఓకే దాని గురించి వర్రీ అవకు, నేను చూసుకుంటాను. అయితే ఒక ప్రశ్న? ఏకాగ్రత కుదరటం లేదని నీకు అనిపిస్తోంది గదా, మరి టెలివిజన్ షోగాని, క్రికెట్ మ్యాచ్‌గాని చూస్తున్నావనుకో, అప్పుడు ఏకాగ్రత కుదురుతుందా?

''అవును సార్ టీవీ గంటలకొద్దీ ఏకాగ్రతతో చూడగలను. ఏకదమ్మున 3 గంటలు సినిమా ఎంజాయ్ చేస్తాను. ఈ సమస్య నేమంటారో నాకు తెలీదు.

ప్రపంచమంతటా విద్యార్థుల తీరు ఇలాగే వుంటుంది. చదువుతున్న పుస్తకాలమీద మనసు నిలపలేనప్పుడు వారు ఏకాగ్రత కోల్పోయి తమకు ఆసక్తివున్న అంశాన్ని మనుస్సులో దర్శించటంగాని, లేక ఓటమి గురించో, భవిష్యత్తు గురించో భయపడటంగాని మరేదైనా గాని చేస్తుంటారు.

ఏకాగ్రత అనే కళను నేర్చుకోవటం పెద్ద కష్టమేమీ కాదు. చేస్తున్న పనిమీద దృష్టి నిలిపి అన్యమనస్కతను అంతంచేసే అభ్యాసమిది. ఏకాగ్రత వహించగల సామర్థ్యం మనందరిలో వుంది.

కానీ ఏకాగ్రతను పెంపొందించుకోవటం ఎలా?

ముందుగా ఏకాగ్రత లేకపోవటానికి కారణాలను తెలుసుకోండి రకరకాల వ్యూహాల స్ట్రాటజీతో దానిని ఎలా అధిగమించాలో నిర్ణయించుకోండి.

**కొన్ని సులభ చిట్కాలు:**

1. మీ స్టడీ టేబుల్ మీద ఇప్పుడు కాదుసుమా! ''NOT NOW PLEASE'' అనే గుర్తుపెట్టండి. మీ మనసు ఎక్కడెక్కడో సంచరించటం మొదలు పెట్టినప్పుడు దాని వంకచూసి మళ్ళీ పుస్తకాలలో తలదూర్చండి.
2. చదివేటప్పుడు కబుర్లు, సెల్‌ఫోను, టెలివిజన్, ఛాటింగు' ఇంటర్నెట్, కంప్యూటర్ గేమ్స్ జోలికి పోకండి.
3. మీకు సంగీతం, ఇష్టమైతే వాద్యసంగీతమే వినండి. కాని పాటలు, విజువల్స్ వద్దు.
4. సమస్యలపట్ల పాజిటివ్ మనోవైఖరి పెంపొందించుకోండి. ఆరోగ్యమైన ఆహారాన్ని తీసుకోండి. ఇతర జాగ్రత్తలు అవసరమైన సర్దుబాట్ల ద్వారా అదుపుచేయవచ్చు.
5. విజయం సాధించేందుకు ఒక సమగ్రమైన టైంటేబుల్ వేసుకొని నిజాయితీగా ఆ షెడ్యూలుకు కట్టుబడి వుండండి.

ఇప్పుడు విద్యార్జనలో ఏకాగ్రత ఆవశ్యకతను తెలిపే కథను చదువుదామా!


ద్రోణాచార్యుడు కురుపాండవులకు మల్లయుద్ధము, ధనుర్విద్య మొదలగు యుద్ధ విద్యలను నేర్పెను. ఒకనాడు ద్రోణుడు వారి అస్త్రవిద్యను పరీక్షించుటకు ఒక చెట్టు దగ్గరకు తీసుకువెళ్ళి, దానిపై నున్న **కృత్రిమ పక్షిని** చూపెను. మొదట ధర్మరాజుని పిలిచి "నీవు ఏమి చూచితివి? అని అడిగెను. దానికి ధర్మరాజు "చెట్టును, కొమ్మలపై నున్న ఆకు పచ్చని చిలుకను చూచితి" ననెను. ద్రోణుడు ధర్మరాజు లక్ష్యసాధనలో పరిపక్వతనొందలేదని గ్రహించెను. తరువాత దుర్యోధనుని పిలిచి అడిగెను. దుర్యోధనుడు కూడా ధర్మరాజు వలె సమాధానమిచ్చెను. అతడు కూడా లక్ష్యసాధనకు సన్నద్ధుడు కాలేదని ద్రోణుడు భావించెను. పిదప అర్జునుని వంతువచ్చెను. ద్రోణుడు అర్జునునితో చెట్టు మీద "ఏమి కన్పించుచున్నది" అని ప్రశ్నించెను. దానికతడు వింటిని ఎక్కుపెట్టి ఒక కన్ను మూసికొని చూచుచు "నాకు కేవలం పక్షికన్ను మాత్రమే కనిపించు చున్నదనెను" వెంటనే ద్రోణుడు బాణమును వదలమనెను. అర్జునుడు తన బాణముతో దానిని ఛేదించెను. ద్రోణుడు అర్జునుని ఏకాగ్రతకు సంతోషించెను.

## I. చదవండి-ఆలోచించండి-రాయండి.

### పదజాలం పెంపొందించుకుందాం.

ఏకాగ్రత = ఒకే విషయం మీద మనస్సు నిలపడం; ఒట్టు = శపథం; వగ్రీ = దిగులు పడుట; తీరు = పద్ధతి; ఆసక్తి = ఇష్టము; ఓటమి = ఓడిపోవుట; అన్యమనస్కత = వేరే విషయాలను ఆలోచించడం; సామర్థ్యం = నేర్పు/శక్తి; అంత = చివర; చిట్టా = రోజువారీ లెక్క, సమగ్రం = సంపూర్ణం; షెడ్యూలు = కాలపట్టిక; అదుపు = హద్దు; ఆవశ్యకత = అవసరం; ఛేదించుట = ముక్కలు చేయుట; సన్నద్ధుడు = ప్రయత్నించినవాడు.

## II. కృత్యం




**పాఠ్యభాగంలోని కింది పరిచ్ఛేదాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి:**

**అ. కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

1. ఏకాగ్రతను సాధించాలంటే మనం చేయవలసినవి.

2. ఏకాగ్రతను పెంపొందించుకోవాలంటే మనం చేయవలసినవి.

"ఆ మధ్య మా క్లినిక్‌కు ........ సామర్థ్యం మనందరిలో వుంది"- వరకు

**ఆ. కింది పదాలకు వ్యతిరేకార్థములు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. ప్రశ్న X | | 2. ఆసక్తి X | |
| 3. కష్టము X | | 4. ఓటమి X | |

**ఇ. స్వీయాభిప్రాయం : ఏకాగ్రతను నీ వెట్లు పెంపొందించుకొనగలవో 6-8 వాక్యాల్లో నీ సొంతమాటల్లో రాయి.**

# లఘు నిఘంటువు

1. అకట = అయ్యో
2. అనుగుణంగా = తగిన విధంగా
3. అమ్ములు = బాణాలు
4. అలుసు = లోకువ, తక్కువ తనం
5. అశక్తుడు = శక్తిలేని వాడు
6. అక్షం = ఇరుసు
7. ఆంగ్లం = ఇంగ్లీషు
8. ఆత్మకథ = స్వీయచరిత్ర
9. ఆదేశించుట = ఆజ్ఞాపించుట
10. ఆసక్తి = ఇష్టం
11. ఆషాఢ భూతి = మోసగాడు
12. ఇడుము = కష్టము
13. ఇనుమడించుట = రెండింత లవుట
14. ఈప్సితం = కోరిక
15. ఈసడించు = నిందించు
16. ఉక్కపోత = చెమట పోయడం.
17. ఊహని = చీపురుకట్ట
18. ఋజువు = నిరూపణ
19. ఋతువు = రెండు నెలల కాలం
20. ఎక్కు = వింటినారి
21. ఎగ్గు = కీడు
22. ఏగుడు = అసహ్యమైన
23. ఏట = సంవత్సరం
24. ఐచ్ఛికం = ఇష్టం ప్రకారం చేసే
25. ఓలగం = కొలువు
26. కడుపుమంట = సంతాపం
27. కర్తవ్యం = విధి
28. కల్పవృక్షము = కోరిన కోర్కెలు తీర్చే చెట్టు
29. కవలలు = ఇద్దరు పిల్లల జంట
30. కక్షగట్టు = పగబట్టు
31. కుశలం = క్షేమం
32. ఖగోళం = ఆకాశమండలం
33. ఖండకథ = చిన్నకథ
34. గగ్గోలు పెట్టు = గోలచేయు
35. గట్టెక్కు = కష్టం నుంచి బయటపడు
36. గబగబ = త్వరగా
37. గొబ్బున = శీఘ్రంగా
38. ఘటకుడు = సమర్థుడు
39. ఘనం = మబ్బు, మేఘం
40. చరించు = తిరుగు
41. చీవాట్లు = నిందావాక్యాలు, తిట్లు
42. చేదోడు వాదోడుగా= సహాయంగా
43. ఛూరిక = చూరకత్తి
44. జగజంపు = గొప్పవీరుడు
45. జడ్డుకాడు = సోమరి
46. జయభేరి = యుద్ధంలో గెలిపించినందుకు మ్రోగించెడి వాద్యము
47. ఝగడా = తగాదా
48. ఝుట = తొందర
49. టోకాయించు = ఎగరగొట్టు
50. డిప్పకాయ = అల్లరివాడు
51. ఢోలం = డోలు
52. తత్తరపాటు = తొందరపడు
53. త్రోవ = దారి
54. దాత = దానం చేసేవాడు
55. దుర్బుద్ధి = చెడ్డబుద్ధి
56. ధ్యేయము = లక్ష్యం
57. ద్వేషం = పగ
58. దొంతర = వరుస
59. ధేనువు = ఆవు
60. ధ్వంసం = నాశనం
61. నికేతనం = ఇల్లు
62. నిశితంగా = తీక్షణంగా, సూక్ష్మంగా
63. నిలయం = ఇల్లు
64. పతాకం = జెండా
65. పలువురు = అనేకులు
66. పునర్జన్మ = మరోజన్మ


67. ఫలించు = నెరవేరు
68. ఫాలం = నుదురు
69. బడలిక = అలసట
70. భాండం = పాత్ర
71. మత్సరం = అసూయ
72. మంజుల = అందమైన
73. ముస్తాబు = అలంకరణ
74. మెలగాలి = నడచుకోవాలి
75. మేళవించు = కలియు
76. యక్షతరువు = మర్రి చెట్టు
77. యద్దేవ = హేళన
78. రజోబలం = చీకటి
79. రూఢికెక్కు = ప్రసిద్ధికెక్కు
80. రోషం = కోపం
81. లెస్స = బాగు
82. లేతనగవు = చిరునవ్వు
83. వంచన = మోసం
84. విదులు = పండితులు
85. విమల = నిర్మలమైన
86. విశిష్టము = గొప్పనైనది
87. వెలయుట = పుట్టుట
88. వేదన = బాధ
89. వ్యయం = ఖర్చు
90. వాణిజ్యం = వ్యాపారం
91. శంకపడు = అనుమానపడు
92. షరతు = నిబంధన
93. షాణ్మాసం = ఆరునెలలు
94. సదనము = ఇల్లు
95. సంక్రమించు = అలుముకొను.
96. సమన్వితము = తగిఉండటం
97. సర్వదా = ఎల్లప్పుడు
98. సూక్తులు = మంచిమాటలు
99. సౌభ్రాత్రభావము = సోదరభావము
100. స్మరించుట = జపించుట
101. స్ఫూర్తి = ఉత్సాహం
102. హర్మ్యం = పెద్దమేడ
103. హర్షం = సంతోషం
104. హృద్యంగా = మనస్సునకింపైనది.

**ఆంగ్లం**

1. Bag = సంచి
2. Cloth = బట్ట, గుడ్డ
3. Decorate = అలంకరించు
4. Democracy = ప్రజాస్వామ్యం
5. Example = ఉదాహరణ
6. Expensive = ఖర్చు
7. Gift = కానుక
8. Government = ప్రభుత్వము
9. Green = ఆకుపచ్చ
10. Less = తక్కువ
11. Lot = చాలా
12. Paper = కాగితం
13. People = ప్రజలు
14. Plant = మొక్క
15. Pot = కుండ, కుండి
16. Satisfaction = తృప్తి
17. Unique = అనుపమాన, సాటిలేని,

**మరాఠీ**

1. अति = చాలా
2. अर्थ = అర్థం
3. आम्ह = మాకు
4. काम = పని
5. घरोघरी = ఇంటింటా
6. घाई = తొందర
7. चुली = పొయ్యి
8. झेंडा = జెండా
9. तिरंगी = మూడురంగుల
10. पाटी = పలక
11. प्राण = ప్రాణం
12. प्रिया = ప్రియము
13. शोध = కనుగొను



పుస్తకాలకు నిలయం
పెద్ద పండగ
హితం కోరే మాటలు
వన జీవి
Letter
వార్తల ప్రవాహం
खऱ्या उणिवा
Proverbs

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

तेलुगु सरळभारती इ. ९ वी

₹ 38.00

